# రైతుల వివరాలు నమోదు చేయాలి



2లో...

ఆధార్ కార్డు లింక్ త్వరగా పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త: రైతు వివరాలు పూర్తిస్థాయిలో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు.


# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

ఆదివారం 22, డిసెంబర్ 2024 16 పేజీలు


## రోడ్డుకు సమీపంలోని పాఠశాలకు

# రక్షణ ఏది..?



2 లో..

బొమ్మనపల్లిలో గడిచిన పది రోజుల్లో రెండు ఘటనలు

చిగురుమామిడి, ప్రభాతవార్త : అప్పటి వరకు ప్రభుత్వ పాఠశాలలో సంతోషంగా ఆడుకొని, చదువుకొని ఇంటికి వెళ్ళే బడి గంట కొట్టగానే హుషారుగా పాఠశాల గేటు దాటి రోడ్డు పక్క నుండి ఇంటికి వెలుతుండగా మృత్యువు వాహన రూపంలో ఓ చిన్నారిని తిరిగి రాని లోకాలకు తీసుకువెళ్ళిన ఘటన ప్రతి ఒక్కరిని కలిచి వేసింది. బొల్లి మహి (07) అనే బాలిక చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో రెండవ తరగతి చదువుతున్నది. రోజ వారి లాగే గురువారం కూడా పాఠశాలకు వెళ్ళింది. సాయంత్రం సమయంలో ఇంటి బెల్ కొట్టడంతో పాఠశాల దాటి ఇంటికి వచ్చే క్రమంలో వెనుక నుండి మిల్క్ వ్యాన్ డ్రైవర్ రాకేష్ అనే వ్యక్తి నిర్లక్ష్యంగా, అజాగ్రత్తగా వాహనం నడుపుకుంటూ ఢీకొట్టడంతో విద్యార్థి అక్కడికక్కడే రోడ్డు పైన ఎగిరి కింద పడటంతో తలకు తీవ్ర గాయాలు, రాక్తస్రావం జరిగింది. చికిత్స నిమిత్తం తరలిస్తున్న సమయంలోనే చనిపోయినట్లు విద్యార్థి తండ్రి బొల్లి మహేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిల్క్ వ్యాన్ డ్రైవర్‌పై కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి



కలెక్టర్ పమేలా సత్పతి

2 లో..

కరీంనగర్, ప్రభాతవార్త: ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేసే సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా వైద్యాధికారులు, పీహెచ్ సీ మెడికల్ ఆఫీసర్లతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు.



జిల్లాలోని పోలీస్ అధికారులతో నేర సమీక్షా సమావేశంలో ఎస్పీ అఖిల్ మహాజన్

2 లో..

## నేరాల నియంత్రణకు పెట్రోలింగ్ బీట్స్ నిర్వహించాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త : నేరాల నియంత్రణకు గ్రామాల్లో పట్టణంలో ముమ్మరంగా పెట్రోలింగ్ బిట్స్ నిర్వహించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అధికారులకు సూచించారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీసు అధికారులతో నేర సమీక్ష సమావేశం జిల్లా ఎస్పీ నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ జిల్లాలో నేరాలు జరుగుతున్న తీరు, ఎక్కువగా నేరాలు జరుగుతున్న ప్రాంతాలు గుర్తించి ఆయా ప్రాంతాల్లో ప్రతి రోజు సాయంత్రం సమయంలో బీట్స్ (గస్తీ) ఏర్పాటు చేసి ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో ఉండి ముందస్తు నేరా నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలనీ అన్నారు.

## శాంతి భద్రతల విషయంలో

# నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు

- రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్

- వార్షిక తనిఖీల్లో భాగంగా ఎసిపి కార్యాలయాన్ని తనిఖీ చేసిన సిపి



2 లో..

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త: శాంతి భద్రతల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని, నేరాల కట్టడి కోసం అధికారులు సమష్టిగా సమన్వయంతో మరింత శ్రమించడంతోపాటు నేరం జరిగిన వెంటనే అధికారులు వేగంగా స్పందించాలని, చట్టాలను అతిక్రమించే చర్యలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లో వదల వద్దని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ అన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

మొదటి పేజి తురువాయి..



ప్రజలకు అందుబాటులో ఉంటూ పీహెచ్ సీల్లో ప్రసవాల సంఖ్య పెంచి.. మాతా శిశు మరణాలను నివారించాలని ఆదేశించారు. నెలాఖరులోగా తమకు నిర్దేశించిన ప్రసవాల లక్ష్యం చేరుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్లు చేసిన ప్రసవాల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో డెలివరీ సమయంలో మెడికల్ ఆఫీసర్ ఉన్నది లేనిది రికార్డు నమోదు చేయాలన్నారు. పీహెచ్ సీ పరిధిలో ఆరోగ్య మహిళ కార్యక్రమం పై విస్తృత అవగాహన కల్పించాలన్నారు. 13 ఏళ్ల దాటిన వారందరికీ ఆరు నెలలకోసారి స్క్రీనింగ్ నిర్వహించి అన్ని వైద్య పరీక్షలు చేయాలన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు తప్పనిసరిగా చేయించాలన్నారు. పరీక్ష ఫలితాల వివరాలను నమోదు చేయాలన్నారు. బీపీ, షుగర్, రక్తహీనత, క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. క్యాన్సర్ ను మొదటి దశలో గుర్తిస్తే చికిత్స తో నయం చేయవచ్చన్నారు. శుక్రవారం సభకు మెడికల్ ఆఫీసర్లు విధిగా హాజరు కావాలన్నారు. తమ సెంటర్ పరిధిలో మందులు వృథా కాకుండా చూడాలన్నారు. ప్రతివారం సీడీపీఓ, సూపర్ వైజర్, ఆశా వర్కర్లతో సమావేశం ఏర్పాటు చేసి వివరాలు తెలుసుకోవాలన్నారు. అంకితభావంతో విధులు నిర్వర్తిస్తే మంచి పేరు దానంతట అదే వస్తుందన్నారు. మాతా శిశు మరణాలు జరగకుండా చర్యలు: ఆస్పత్రుల్లో



మాతా శిశు మరణాలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులను ఆదేశించారు. ఆశా వర్కర్లు, ఏఎన్ఎంల సాయంతో గర్భిణీలు ప్రతినెల పరీక్షలు చేయించుకునేలా చూడాలన్నారు. హై రిస్క్ కేసుల విషయంలో నిపుణులను సంప్రదించాలన్నారు. అనంతరం యండీఆర్, సీడీఆర్ కేసుల గురించి చర్చించారు. వారి కుటుంబ సభ్యులను అడిగి పలు వివరాలు తెలుసుకున్నారు. ఈ కేసులకు సంబంధించి ప్రత్యేక రిజిస్టర్ ఏర్పాటు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. జిల్లాలో సెప్టెంబర్ నుంచి ఇప్పటివరకు 29,712 మందికి ఆరోగ్య మహిళ కింద పరీక్షలు నిర్వహించినట్లు డీఎంహెచ్ వో వెంకటరమణ తెలిపారు. ఈ సమావేశంలో ఎంసీహెచ్ పీవో డాక్టర్ సనా, డిప్యూటీ డీఎంహెచ్ ఓ చందు, డీఐఓ సాజిదా, పీఓ డీటీ టీ ఉమశ్రీ, జిల్లాలోని మెడికల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకు పెట్రోలింగ్ బీట్స్ నిర్వహించాలి

మొదటి పేజి తురువాయి..

ఈసందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ జిల్లాలో నేరాలు జరుగుతున్న తీరు,ఎక్కువగా నేరాలు జరుగుతున్న ప్రాంతాలు గుర్తించి ఆయా ప్రాంతాల్లో ప్రతి రోజు సాయంత్రం సమయంలో బీట్స్ (గస్తీ) ఏర్పాటు చేసి ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో ఉండి ముందస్తు నేరా నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలనీ అన్నారు.అండర్ ఇన్వెస్టిగేషన్లో ఉన్న కేసులను త్వరగా డిస్పోజల్ చేయాలన్నారు. పోక్సో, ఎస్సీ, ఎస్టీ గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయాలని, ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండడంతో పాటు పూర్తి పారదర్శకంగా కేసును ఇన్వెస్టిగేషన్ చేయాలన్నారు. దొంగతనాలపై అధికారులు, సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించి నిఘాను పటిష్టం చేయాలని అన్నారు.దొంగతనం కేసులల్లో ప్రతి రోజు కేసుల చెదనలో భాగంగా అన్ని కోణాల్లో ప్లాన్ ఆఫ్ యాక్షన్ ,ఎస్ఓపి ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేసి కేసులు చేధించాలని అన్నారు. ప్రజలతో సత్సంబంధాలు ఏర్పరుచుకోని ఇన్ఫర్మేషన్ వ్యవస్థ పటిష్టం చేయాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల్ని భాగస్వామ్యం చేయాలని అధికారులకు సూచించారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ల పరిధిలో గంజాయి, పేకాట, పిడిఎస్ రైస్, గుడుంబా,ఇతర చట్ట వ్యతిరేకమైన నేరాలు, అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కేసులు నమోదు చేయాలని, ఇతర చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరించాలని అధికారులకు ఆదేశించారు.రోడ్డు



ప్రమాదాలు జరగకుండా పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రతి రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలని,ఓవర్ స్పీడ్,ట్రిపుల్ డ్రైవింగ్,మైనర్లు వాహనాలు నడుపుట లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించాలని అన్నారు. విధి నిర్వహణలో ఉత్తమా ప్రతిభ కనబర్చిన అధికారులకు,సిబ్బందిని అందినదించి ప్రశంశ ప్రోత్సాహకాలు అందించారు.ఈ సమావేశంలో ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ లు కృష్ణ, మొగిలి, శ్రీనివాస్, వీరప్రసాద్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, ఎస్.ఐ లు , ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# శాంతి భద్రతల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు

మొదటి పేజి తురువాయి..



వార్షిక తనిఖీల్లో భాగంగా శనివారం రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ గోదావరిఖని ఎసిపి కార్యాలయంను రామగుండం సిపి ఎం.శ్రీనివాస్ తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా ఎసిపి కార్యాలయానికి చేరుకున్న సిపికి ఎసిపి మొక్క అందజేసి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ కమిషనర్ ఎసిపి కార్యాలయానికి సంబంధించిన రికార్డులను పరిశీలించడంతోపాటు ఎసిపి ఆధ్వర్యంలో దర్యాప్తు జరిగిన కేసుల ప్రస్తుత స్థితిగతులపై, గ్రేవ్ కేసుల్లో నిందితుల అరెస్ట్, దర్యాప్తు జరుగుతున్న తీరును సిపి ఎసిపిని అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న ఎస్సీ, ఎస్టీ కేసులు, ఇతర గ్రేవ్ కేసుల వివరాలకు సంబంధించిన రికార్డులను సిపి పరిశీలించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ నేరాల నియంత్రణకు విసిబుల్ పోలీసింగ్, నిరంతర పెట్రోలింగ్‌తోపాటు, ఆకస్మిక వాహన తనిఖీలు నిర్వహించాలని, ముందస్తు నేర నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ తనిఖీలో పెద్దపల్లి డిసిపి చేతన, గోదావరిఖని ఎసిపి ఎం.రమేష్, గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి, గోదావరిఖని టూటౌన్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ రావు, మంథని సిఐ రాజు తదితరులున్నారు.



# రైతుల వివరాలు నమోదు చేయాలి



మొదటి పేజి తురువాయి..

జిల్లా అగ్రికల్చర్ హార్టికల్చర్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించచన జిల్లా కలెక్టర్ బి, సత్య ప్రసాద్‌శనివారం రోజున కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ జిల్లా అగ్రికల్చర్ ఏవోలు ,డి సి ఓ లు , హార్టికల్చర్, అధికారులతో సమీక్ష నిర్వహించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో క్లస్టర్ వారిగా ఆయిల్ ఫామ్ సాగు వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే వానకాలం సీజన్ క్రాప్ బుకింగ్ మండలాల వారిగా నమోదు వివరాలను తెలుసుకొని పూర్తిస్థాయిలో జిల్లాలో క్రాప్ బుకింగ్ నమోదు చేయాలని తెలిపారు. జిల్లాలో పెండింగ్లో ఉన్న ఈ కేవైసీ కానీ 2600 మంది రైతులకు కచ్చితంగా వారి వివరాలను నమోదు చేయాలని అన్నారు. అలాగే రైతుల యొక్క ఆధార్ కార్డు లింక్ కూడా పూర్తి చేయాలి అని తెలిపారు. జిల్లాలో ప్రభుత్వం నిర్దేశించిన టార్గెట్ ప్రకారం ఆయిల్ ఫామ్ సాగును క్లస్టర్ల వారిగా రైతులను మోటివేట్ చేస్తూ రైతులతో ఆయిల్ ఫామ్ సాగు విధానంపై అవగాహన కల్పిస్తూ క్లస్టర్ల వారిగా ఆయిల్ ఫామ్ సాగుని పెంపొందించాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో, అగ్రికల్చర్ ఏవోలు, డి సి ఓ లు, హార్టికల్చర్, అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డుకు సమీపంలో ఉన్న పాఠశాలకు రక్షణ ఏది?

మొదటి పేజి తురువాయి..

గ్రామంలో గత పది రోజుల కిందట కూడా దరిపెల్లి రవి అనే యువకుడు రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం మరిచిపోక ముందే మరో ఘటన జరగడం పట్ల గ్రామస్థులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. బొమ్మనపల్లిలో వరుసగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు కారణం ఏమై ఉంటుందని గ్రామస్థులు చర్చించుకుంటున్నారు. ముఖ్యంగా ప్రమాదకర క్రాసింగ్, స్పీడ్ బ్రేకర్లు లేకపోవడమే ఇందుకు కారణంగా తెలుస్తోందని అంటున్నారు.

**రోడ్డుకు సమీపంలో ఉన్న పాఠశాలకు రక్షణ ఏదో ?**

మండలంలో రోడ్డుకు అతి సమీపంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలకు రక్షణ లేకపోవడం, విద్యార్థులను పాఠశాల నుండి విడిచి పెట్టే సమయంలో రోడ్డుకు పక్క నుండే వారి వారి ఇండ్లకు చేరుకోవాల్సి ఉంటుంది. రోడ్డుకు అత్యంత సమీపంలో ఉన్న చిన్న ముల్కనూర్, సుందరగిరి, చిగురుమామిడి, కొండాపూర్ గ్రామాలతో బాటు, బొమ్మనపల్లి, రేకొండ, ఇందుర్తి, నవాబుపేట, రేకొండ, రామంచ వంటి గ్రామాలలో రోడ్డు నిత్యం రద్దీగా ఉండటం వలన రోడ్డు ప్రమాదాలు జరగడానికి ఎక్కువ ఆస్కారం ఉంటుంది. ఎక్కువ మూల్కనూర్ మోడల్ స్కూల్ నుండి వందలాది మంది విద్యార్థులు పాఠశాల విడిచిపెట్టిన సమయం నుండి ఇంటికి చేరే సమయం వరకు తల్లిదండ్రులు ఆందోళనతో ఎదిరి చూడాల్సి వస్తుందని ప్రభాతవార్తతో ఆరోపిస్తున్నారు. రోడ్డు మీద నుండే నడుచుకుంటూ బస్ స్టాప్ వరకు రావాల్సి ఉంటుంది. అసమయంలో వెనుక, ముందు నుండి వాహనాలు అజాగ్రత్తగా పడుపుకుంటూ ఢీ కొట్టే ప్రమాదం పొంచి ఉన్నదని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంలో విద్యాశాఖ ఆయ పాఠశాలలకు తగిన సేఫ్టీ ట్రాఫిక్ రూల్స్ గురించి విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ప్రత్యేకంగా తెలియపరచాలని విద్యాభిమానులు, విద్యావంతులు సూచన చేస్తున్నారు. రోడ్డుకు అత్యంత సమీపంలో ఉన్న ప్రతి ప్రభుత్వ పాఠశాల అధ్యాపక బృందం ఈ విషయంలో కొంత అప్రమత్తంగా ఉంటే ప్రమాదాల నివారణ కొంత వరకు సాధ్యం అవుతుందని అంటున్నారు.





# ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

పెగడపల్లి, ప్రభాతవార్త:

జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే లో ఎలాంటి అవాంతరాలకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు.శనివారం రోజున పెగడపెల్లి మండల కేంద్రంలో పలు వార్డు లలో ఇళ్లులేని నిరు పేదలు సమర్పించిన దరఖాస్తుల ఆధారంగా సర్వే సిబ్బంది చేస్తున్న ఇంటింటి సర్వేను తనిఖీ చేశారు. యాప్ ద్వారా సర్వే చేపట్టాలని సూచించారు. ఇందిరమ్మ పథకం కింద పూర్తిస్థాయి అర్హత గల నిరుపేద కుటుంబాలను గుర్తించి ఇండ్లు మంజూరు చేస్తాను అన్నారు. పెగడపల్లి మండల కేంద్రంలో సర్వే చేసిన సరళిని పరిశీలించారు. అనంతరం లబ్ధిదారులు యొక్క వివరాలను యాప్ ద్వారా పొందుపరుస్తున్న వివరాల నమోదు ప్రక్రియను స్వయంగా పరిశీలించి. కలెక్టర్ దగ్గర ఉండి వివరాలను నమోదు చేయించారు. కలెక్టర్ వెంట డిపిఓ రఘు వరుణ్ , తహసిల్దార్



రవీందర్, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, పెగడపల్లి పంచాయతీ కార్యదర్శి ప్రవీన్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### ఆసైన్డ్ భూములను కబ్జా చేసిన నాయకుని అరెస్ట్

**- సహకరించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటాం**

**- సిరిసిల్ల పట్టణ సిఐ కె కృష్ణ**

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త ః

ఆసైన్డ్ భూములను కబ్జా చేసిన వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సిరిసిల్ల పట్టణ సిఐ కె కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా సిరిసిల్లపట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ. మాట్లాడుతూ...సిరిసిల్ల పట్టణంలోని సర్దాపూర్ శివారులో గల ప్రభుత్వ అసైన్డ్ (పరంపోగు )భూములను అప్పటి రెవిన్యూ అధికారులు అయిన శ్యాంప్రసాద్ లాల్ (తహసిల్దార్), రాజిరెడ్డి(ఆర్ఐ) మరియు అప్పటి సీనియర్ అసిస్టెంట్స్, విఆర్ఓలు వొజ్జెల అగ్గి రాములు తో కుమ్మకై కుట్రపన్ని పిఓటి యాక్ట్‌లోని విధివిధానాలను అనుసరించకుండా ప్రభుత్వ అసైన్డ్ (పరంపోగు ) భూములను వొజ్జెల అగ్గి రాములు పేరున మరియు అతని కుటుంబ సభ్యుల పేరున రికార్డులలో ఎక్కించినారాని, దాంతో ప్రభుత్వం ద్వారా వచ్చే అన్నీ లబ్ధీలను వొజ్జెల అగ్గి రాములు పొందుతూ ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నాడని తెలిపారు. అగ్గి రాములుతో పాటు కుమ్మకైనా వారిపై సిరిసిల్ల తహసిల్దార్, పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, వొజ్జెల అగ్గి రాములు ను అరెస్టు చేసి రిమాండుకు పంపినట్లు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులై ఉండి ప్రభుత్వ అసైన్డ్ భూములను వొజ్జెల అగ్గి రాములు పేరున అక్రమంగా రెవెన్యూ రికార్డులలో ఎక్కించడానికి సహకరించిన అప్పటి సిరిసిల్ల తహశీల్దార్ లు, ఆర్ఐ, విఆర్ఓలు అందరి పై చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని సిరిసిల్ల పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ తెలిపారు.

## నేరెళ్ల గ్రామ శివారులో దారుణ హత్య

**-వారం రోజుల తర్వాత పోలీసులకు లొంగిపోయిన ఇరువురు నిందితులు**

ధర్మపురి ప్రభాతవార్త:

ఓ వ్యక్తిని హత్య చేయడానికి సఫారీ గా మాట్లాడిన వ్యక్తినే ఇరువురు వ్యక్తులు వారం రోజుల క్రితం హత్య చేసి శనివారం సదరు నిందితులు స్థానిక పోలీస్ స్టేషన్ లో లొంగిపోయారు. ధర్మపురి ఎస్ఐ ఉదయ్ కుమార్ తెలిపిన ప్రకారం వివరాల్లో ఉన్నాయి. ధర్మపురి మండలం నేరెళ్ల గ్రామానికి చెందిన మెరుగు లక్ష్మణ్ బొంబాయిలో ఉంటున్నాడు. తన మరుదలను తోకల గంగా ధర్ అనే వ్యక్తి ఇబ్బంది పెడుతున్నాడనే కాం ణంతో గంగాధర్ ను చంపాలని భావించి అందుకు సుఫారీ కోసం ప్రయత్నిస్తుండగా అక్కడే ఉన్న గోపాల్ అతని మాటలు విని సుఫారీ కోసం సహకరిస్తానని చెప్పూ, అందుకోసం ఉత్తర ప్రదేశ్ కు చెందిన రాహుల్ సూర్య ప్రకాష్ సింగ్ ను కలిస్తే గంగాధర్ ను హత్య చేస్తాడని బదులిచ్చాడు. గోపాల్ తన ఫోన్ ద్వారా రాహుల్ సూర్య ప్రకాష్ సింగ్ తో మాట్లాడి గంగాధర్ ను చంపడానికి రూ. 4 లక్షలకు సుఫారీ కుదుర్చుకున్నారు. కొద్దిరోజుల్లోనే లక్ష్మణ్ గంగాధర్ ను చంపాలనే కోరికను విరమిం చుకున్నాడు.దాంతో రాహుల్ సూర్య ప్రకాష్ సింగ్ సుఫారీ డబ్బుల కోసం గోపాల్ ను ఒత్తిడి చేసి హత్య చేయకపోయినా ఒప్పందం ప్రకారం ప్రకారం డబ్బులు ఇవ్వాలని, లేదంటే తన తండ్రిని చంపుతానని బెదిరించాడు. అలా బెదించడంతో, రాహుల్ సూర్య ప్రకాష్ సింగ్ ను చంపాలని భావించిన గోపాల్ బొంబాయి నుండి ఈ నెల 12 న రాహూల్ సూర్య ప్రకాష్ సింగ్ ను ధర్మపురి మండలం నేరెళ్ల గ్రామానికి తీసుకువచ్చి మరునాడు గండికోట శేఖర్ అనే మరో వ్యక్తి సహకారంతో గ్రామ శివారునకు తీసుకెళ్లి బండరాయితో బాది హత్య చేశారు. మృతదేహాన్ని కారులో మరింత దూరం తీసుకెళ్లి పెట్రోల్ పోసి దహనం చేశారు. కాగా శనివారం ఇరువురు నిందితులైన గోపాల్, శేఖర్ లు స్థానిక పోలీసులకు లొంగిపోయారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు నిర్వహిస్తున్నట్టు ఎస్సై ఉదయ కుమర్ తెలిపారు.

## బుగ్గారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు

బుగ్గారం 21 డిసెంబర్, ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం రోజున జగిత్యాల కు చెందిన జలగం ఉమేష్ కులం శీది మాదిగ బుగ్గారం పోలీస్ స్టేషన్లో ఇచ్చిన దరఖాస్తు పై బుగ్గారం గ్రామానికి చెందిన జక్కుల లింగయ్య లింగారెడ్డి పైన ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయనైనది. ఫిర్యాదు యొక్క యజమాని వల్లెపు మొగిలి కులం వడ్డెర కి చెందిన వ్యవసాయ భూమిలో నిందితుడు అక్రమంగా ప్రవేశించి, వాటర్ పైపులు జెసిబి తో తవ్వి డ్యామేజ్ చేసి ఆ వ్యవసాయ భూమిలోని పామాయిల్ చెట్లని కాల్చినాడని అడ్డు వెళ్లిన ఫిర్యాదుని కులం పేరుతో దూషించినాడని మరియు ఆస్తి నష్టం జరిగిందని ఫిర్యాది ఇచ్చిన ఫిర్యాదు మేరకు జక్కుల లింగారెడ్డి పై ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయడం జరిగింది.

## ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు

బుగ్గారం ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో చిన్నాపూర్ ప్రభుత్వ పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు భారత జాతీయ గణిత పితామహుడు కీర్తిశేషులు శ్రీ శ్రీనివాస రామానుజన్ గారి జన్మదిన సందర్భంగా ప్రతి సంవత్సరం డిసెంబర్ 22 గణిత దినోత్సవం జరుపుకోవడం జరుగుతుంది సందర్భంగా ఆదివారం కావడం వల్ల ఒకరోజు ముందుగానే ఈరోజు బుగ్గారం మండలం చిన్నాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఘనంగా గణిత దినోత్సవ వేడుకలను జరుపుకోవడం జరిగింది ఈ సందర్భంగా పాఠశాలలోని వివిధ తరగతుల విద్యార్థులు గణితానికి శాస్త్రానికి సంబంధించిన బోధనోపకరణలు తయారుచేసి ప్రదర్శించడం జరిగింది. ఇట్టి ప్రదర్శనను పాఠశాలలో చదువుచున్న విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు కూడా వచ్చి వీక్షించి తమ పిల్లల యొక్క ప్రతిభాపాటవాలను చూసి హర్షం వ్యక్తం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాఠశాలలోని పిల్లలంతా కూడా ట్రయాంగిల్స్ గురించి ఏటీఎం మిషన్ పనితీరు గురించి మరియు 3 షేప్స్ గురించి మొదలగు విషయాలకు సంబంధించి వివరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు త్రితేజ రొట్ట శ్రీనివాస్ కల్పన అమూల్య మరియు పిల్లల యొక్క తల్లిదండ్రులు సుధాకర్ రజిత మంజుల స్వప్న పోచన్న మల్లమ్మ లక్ష్మమ్మ తదితరులు పాల్గొనడం జరిగింది

## మానవ జీవనంలో గణితం పాత్ర ఎంతో కీలకం

పెద్దపల్లి, ప్రభాతవార్త.



మానవ జీవనంలో గణితం పాత్ర ఎంతో కీలకమైందని గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్, కరస్పాండెంట్ రజనీ దేవీలు అన్నారు. ప్రముఖ భారతీయ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజం జన్మదినాన్ని పురస్కరించుకొని జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్‌లో మ్యాథ్ స ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ప్రదర్శనలో పాఠశాలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు 200లకు పైగా గణిత నమూనాలను తయారు చేసి ప్రదర్శించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులు చేసిన పలు నమూనాలను ఆసక్తిగా పరిశీలించి, నమూనాల పని విధానాన్ని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కొన్ని ఆసక్తికర పజిల్స్, ఆటలు ఆడి పిల్లలను ఆనంద పరిచారు. ఈ ఎగ్జిబిషన్‌లో ట్రిగొనమెట్రీ పార్క్, జామెట్రీ పార్క్, కాసినో గేమ్, పైథాగరస్ సిద్ధాంతం నమూనా, పలు జ్యామితీయ, ఘాతాంకాల నమూనాలు అందరినీ ఆకర్షించాయి. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ శ్రీనివాస రామానుజనం మన భారతీయుతు కావడం మనందరికీ గర్వకరాణమని అన్నారు. ఈ గణిత ఎగ్జిబిక్షన్‌ను విజయవంతంగా నిర్వహించడంలో కృషి చేసిన గణిత ఉపాధ్యాయులు రజీయుద్దీన్, రాజ్‌కుమార్, నవ్య, సుష్మలతలను అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రామానుజనం నెంబర్ 1729 ఆకృతిలో కూర్చొని ఆకర్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ విజయ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముందస్తు క్రిసెంట్ పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవ వేడుకలు

కాల్వా శ్రీరాంపూర్ ప్రభాత వార్త:

గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ డిసెంబర్ 22 న పుట్టినరోజును పురస్కరించుకొని మండలంలోని ఇప్పలపల్లి గ్రామ పరిధిలో గల క్రి సెంట్ ఉన్నత పాఠశాలలో శక్రవారం గణిత ప్రదర్శనను ఘనంగా నిర్వహించారు. క్రిసెంట్ పాఠశాలల చైర్మన్ సయ్యద్ వజహ తుల్ల ఆయా సీఈఓ సయ్యద్ తహబిలాల్ హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామా శ్రీనివాస రామానుజన్ గణితంలో అద్భుతమైన విజయాలు సాధించారని జాతీయ అంతర్జాతీయ స్థాయిలలో ప్రఖ్యాతిని గడించారని, ఆయన గణిత విశ్లేషణ, సంఖ్యాశాస్త్రం, అనంత శ్రేణులు, అవిరామ భిన్నాలు లాంటి గణిత విభాగాల్లో విశేషమైన కృషి చేశారుఅయన పుట్టినరోజును జాతీయ గణిత దినోత్సవంగా జరుపుకుంటున్నామని వారు పేర్కొన్నారు. . ఈ సందర్భంగా విద్యార్థులు గణిత ప్రదర్శన నిర్వహించారు. గణితానికి సంబంధించిన ప్రాజెక్టులు విద్యార్థులు స్వయంగా తయారు చేసి తీసుకొని వచ్చిప్రదర్శించి అందరిని ఆశ్చర్యానికి గురి చేశారు. ఇంతటి విజయానికి కారకులైన గణిత ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నసీర్ వైస్ ప్రిన్సిపల్ జాఫర్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నా రు



## ఇంగ్లీష్ టీచర్ పోస్టు దరఖాస్తుల ఆహ్వానం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



యైటింక్లయిన్‌కాలనీలోని సింగరేణి కాలరీస్ ఉన్నత పాఠశాల సెక్టార్ 3లో తాత్కలిక పద్ధతిన ఇంగ్లీష్ బోధించేందుకు దరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతుందని పాఠశాల కరస్పాండెంట్, డిజిఎం పర్సనల్, ఏరియా అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్ తెలిపారు. 2024-25 విద్యా సంవత్స రానికి గాను ఇంగ్లీష్ బోధించుటకు బిఎ/ఎంఎ ఇంగ్లీష్, బిఇడి చేసిన అర్హతలు కలిగిన అభ్యర్థులు ఈ నెల 30లోగా దరఖాస్తులు హెడ్ మాస్టర్‌కు సమర్పించాలని తెలిపారు.

## అభివృద్ధిలో భాగమైనందుకు నగదు పరస్కారం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

సింగరేణి ఆర్జీ 2 ఐఇడి విభాగంలో పని చేస్తున్న రాంసాగర్ అనే జనరల్ మజ్దూర్ ఉద్యోగికి ఎస్ఓటూజిఎం ఎం.రాముడు ఆయన ఛాంబర్‌లో శనివారం అభినందించి, నగదు బహుమతి, ప్రశంసా పత్రం అందజేశారు. ఐఈడి విభాగంలో ఏరియాకు సంబంధించిన ఉత్పత్తి, ఉత్పాదకత వివరాలు ఎప్పటికప్పుడు సమయానుసారం అందిస్తూ ఆర్జీ 2 ఏరియా అభివృద్ధిలో భాగమైనందుకు వారు అభినందించారు. నిబద్ధతతో పని చేసే ఉద్యోగికి ఎప్పుడు గుర్తింపు ఉంటుందని అన్నారు. ఈ కార్య క్రమంలో డిజిఎం ఐఇ మురళీ కృష్ణ ఉన్నారు.



## రామ స్వర్ణ పాదుకల పల్లకి పాదయాత్ర

కోరుట్ల, ప్రభాత వార్త :



రామ స్వర్ణ పాదుకల పల్లకి పాదయాత్ర ఈనెల 17వ తేదీన భాగ్యనగరంలో ప్రారంభం కాగా ఈనెల 30వ తారీకు వరకు అయోధ్య చేరుకుంటుంది. ఈ పాదయాత్రలో భాగంగా శనివారం కోరుట్ల పట్టణ ఆదర్శనగర్ లో గల శ్రీఅష్టలక్ష్మి సహిత లక్ష్మీనారాయణ స్వామి దేవాలయానికి పాదుకలు విచ్చేశాయి. ఈ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఇట్టి పాదయాత్రలో పాల్గొని స్వామి వారి పాదుకలను మోస్తూ రామనామ జపం చేస్తూ పాదుకల పల్లకి యాత్ర ను ముందుకు కొనసాగించారు. ఇట్టి పాదయాత్రకు విచ్చేసిన భక్తులకు జువ్వాడి నర్సింగరావు బిక్ష అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ రామరాజ్య స్థాపన కోసం చేపట్టిన రామ స్వర్ణపాదుకల పల్లకి యాత్రలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. రాముడు ఒక్కరికే దేవుడు కాదని భారత దేశంలోని ప్రతి ఒక్కరికి ఆయన దేవుడని ఆయనను స్మరిస్తూ రామరాజ్య స్థాపన కోసం చేస్తున్న ఈ పాదయాత్ర దిగ్విజయంగా కొనసాగి ఇలాంటి ఆటంకాలు జరగకుండా ముందుకు సాగాలని ఆ శ్రీరాముని వేడుకుంటున్నాను అన్నారు. ఈకార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్టి లింగం, మెట్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆకుల లింగారెడ్డి కర్ణాకర్ రావు, నేరెళ్ల దేవేందర్, ముత్యాల గంగాధర్, కస్తూరి రమేష్,కట్కమ్ దివాకర్, నేతి శ్రీనివాస్,తునికి సాయి, లింగారెడ్డి, జంగ స్వామి, యూట్యూబ్ రాజు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ ధ్యాన దినోత్సవ వేడుకలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ ధ్యాన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ధ్యానం, మోటివేషన్, ఆర్ట్ ఆఫ్ లివింగ్ గురూజీ ఏ కిషోర్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో మానసికంగా ఒత్తిడి పెరగడం వల్ల ప్రపంచానికి ధ్యానం గొప్పతనం తెలియడం లేదన్నారు. ప్రపంచానికి ధ్యానం ఎలా చేయాలో నేర్పిన దేశం భారతదేశం కావడం వల్ల యూఎన్వోఏ డిసెంబర్ 21ని ఇంటర్నేషనల్ మెడిటేషన్ డే గా ప్రకటించారు అన్నారు. తెలంగాణ ఆహార ఉత్సవంలో భాగంగా పాఠశాలలో చదువుతున్న పిల్లల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించి, తల్లిదండ్రులకు పెరిగే పిల్లలకు ఇంటిలో తయారు చేసిన ఆహార పదార్థాలు అందించాలని మంచి ఆహారం, మంచి ఆరోగ్యం కలిగిస్తుందని తల్లిదండ్రులకు తెలిపారు. గణిత దినోత్సవ వేడుకల సందర్భంగా ముందస్తు గణిత దినోత్సవ వేడుకలను పాఠశాలలో శనివారం నిర్వహించారు. విద్యార్థులచే ఉపన్యాస పోటీలు, క్విజ్ పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణ మోహన్ రావు, ఉపాధ్యాయులు సంతోష్, సుమలత, హేమలత, లక్ష్మీనారాయణ, నాగరాజు, అరుణ,గంగా మోహన్, రాజేంద్ర, దివ్య, అక్బర్, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తిరుప్పావై సేవ

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలో గల అతి పురాతనమైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవాలయము లో ధనుర్మాస ఉత్సవాల్లో భాగం గా శనివారం తిరుప్పావై సేవా ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేక అర్చనలు చేపట్టి, శ్రీ గోదాదేవి పాశురం, కలశ పూజ కార్య క్రమాలను ఆలయ అర్చకులు నరసింహాచారి చేపట్టారు. ఈ కార్యక్రమం లో ని.వి శ్రీ. విక్రమ్, గ్రి.త్రివిక్రమ శి. నర్సయ్య, ఆండాళ్ గోష్టి బృందం సభ్యులు, భక్తులు, మహిళలు పాల్గొన్నారు

## 22వ వార్డులో బిజెపి బూత్ కమిటీ అధ్యక్షుల నియామకం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:



పట్టణంలోని 22 వార్డులో భారతీయ జనతా పార్టీ బూత్ అధ్యక్షు లను బిజెపి ఫ్లోర్ లీడర్ కౌన్సిలర్ మాడవేణి నరేష్, 22వ వార్డు కౌన్సిలర్ ఇన్చార్జి డాక్టర్ యాదగిరి బాబు ఆధ్వర్యంలో నియమించారు. 157 బూత్ అధ్యక్షులుగా గజ్జి రంజిత, 158 బూత్ అధ్యక్షురాలుగా మాడవేణి స్వప్న లక్ష్మి, 159 బూత్ అధ్యక్షులుగా గోనెల రాజశేఖర్ లను నియమిస్తూ నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు సుధ వేణి మహేష్, పోతుగంటి శ్రీనివాస్, చెట్లపెల్లి సాగర్, పట్టణ ప్రధాన కార్యదర్శి సోరుపాక శేఖర్, మాడవేణి సురేష్, బోట్ల శివ, పుప్పల రాజారెడ్డి, ముత్యాల లత, గాలి లత, గాలి విజయ, గడ్డం సంధ్య, గోనెల మానస తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటీజేన్స్ సమాజ మార్గదర్శకులు

-కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి

కోరుట్ల, ప్రభాత వార్త:



సీనియర్ సిటీజేన్స్ సమాజ మార్గదర్శకులని కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి అన్నారు. శనివారం కోరుట్ల డివిజన్ ఆర్డీవో ఛాంబర్లో తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ కోరుట్ల శాఖ అధ్యక్షుడు పబ్బా శివానందం ఆధ్వర్యంలో ముద్రించిన 2025 టేబుల్ క్యాలెండర్లను, జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ రచించిన వృద్ధుల సంరక్షణ చట్టం పుస్తకాలను ఆర్డీవో జీవాకర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటీజేన్స్ 2025 డైరీలను ఆర్డీవో జీవాకర్ రెడ్డి, కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేశ్ బాబు, కోరుట్ల డివిజన్ సీనియర్ సిటీజేన్స్ ప్రతినిధులు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ సీనియర్ సిటీజేన్స్ అయిన తల్లిదండ్రులను విస్మరిస్తే 3 నెలల జైలు శిక్ష తో పాటు జరిమానా విధించే వీలుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీవో కార్యా లయం ఏ.ఓ.రాజమని, జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్, ఉపాధ్యక్షులు పి.హన్మంత రెడ్డి, కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,కార్యదర్శి గంటేటి రాజ్ మోహన్,కోశాధికారి నల్ల లక్ష్మీ నారాయణ,సంయుక్త కార్యదర్శి టి.రాజయ్య,గంగారాజం, తదితరులు పాల్గొన్నారు.

## దళిత సభాపతిపై బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు దాడికి యత్నించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

మేడిపల్లి, ప్రభాతవార్త :

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తరువాత ఒక దళిత బిడ్డ రాష్ట్ర శాసనసభ స్పీకర్ అయిన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు దాడికి యత్నించడం తీవ్రంగా ఖండిస్తున్నామని దళిత సంఘాల నాయకులు అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అక్కడ ఢిల్లీ పార్లమెంటులో దళిత వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను కేంద్ర హోం మంత్రి అమిత్ షా అవమానించడం, ఇక్కడ అసెంబ్లీలో పాడి కౌశిక్ రెడ్డి దాడికి యత్నించడం హేయమైన చర్యలు అన్నారు. .ఒక దళిత బిడ్డ అయినా తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అనే వ్యక్తి అగ్రకుల, దూరంకారానికి ఒక దళిత స్పీకర్ పైన అవమాన పరుస్తూ అవహేళన చేస్తూ పేపర్లు, కాగితాలు తన మొఖం పైన విసిరేయడం, తన మీదికి దూసుకుపోయినటువంటి అగ్రకుల దురంకారానికి నిదర్శనమని మేడిపల్లి మండల్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడు చెట్పల్లి రాజేశ్వర్ అన్నారు.




## యూసఫ్ నగర్ మహా పడిపూజలో పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని యూసుఫ్ నగర్ గ్రామంలో గల శివాలయంలో శనివారం శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామ ప్రజల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొని అయ్యప్ప స్వామికి పూజలు నిర్వహించారు. ముందుగా సింగిల్ విండో చైర్మన్ కొమిరెడ్డి తిరుపతి స్వగృహంలో జరిగిన పడిపూజలో కృష్ణారావు పాల్గొన్నారు. యూసుఫ్ నగర్ గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు వెంకటరావుపేట గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కేంద్రమంత్రి అమిత్ షా క్షమాపణలు చెప్పాలి

కోరుట్ల, ప్రభాతవార్త:



కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా పార్లమెంట్ లో అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని క్షమాపణలు చెప్పాలని పలువురు అంబేద్కర్ సంఘ నాయకులు డిమాండ్ చేశారు . కోరుట్ల పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో దళిత సంఘాల సభ్యుల నాయకుల ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో చేపట్టారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌పై కేంద్రమంత్రి అమిత్ షా అనుచిత వాక్యాలు సిగ్గుచేటని, ఇలాంటి మాటలు మళ్ళీ పునరావృత్తం కావద్దని తాను మాట్లాడిన మాటలు వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు . లేనియెడల ఆందోళన మరింత ఉధృతంగా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోడిపల్లి సురేష్ ,పసుల కృష్ణ ప్రసాద్, దామకొండయ్య, ఉయ్యాల నర్సయ్య, మగ్గిడి వెంకట్, పోట్ట లక్ష్మణ్ ,పోట్ట దేవదాస్, పోట్ట ప్రేమ్ కుమార్ మోర్తాడ్ లక్ష్మీనారాయణ, మోర్తాడ్ రాజశేఖర్, శనిగారపు రాజేష్ ,మ్యకల మహేష్ ,ఎద్ల ప్రభాకర్, దామ రాకేష్ , కొండా బృగదీశ్వర్, మైస నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

కోరుట్ల, ప్రభాతవార్త:




మహిళలు వంటగదికే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో రాణించాలని జిల్లా మహిళా సాధికారిక కోఆర్డినేటర్ అశ్విని, సఖి సెంటర్ కోఆర్డినేటర్ లావణ్యలు అన్నారు. పట్టణంలోని పిఆర్బిఎం జూనియర్ కళాశాలలో జిల్లా మహిళా సాధికారిక, సతీష్ సెంటర్ ఆధ్వర్యంలో మహిళా సాధికారత పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు పురుషులకు సమానంగా పనిచేయాలని, మహిళలపై జరిగే దాడులను ఆపడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అనంతరం విద్యార్థినీలకు పలు క్రిమినల్ కేసులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ పోతని ప్రవీణ్ కుమార్, ఉపన్యాసకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో ఘనంగా ఫుడ్ ఫెస్టివల్

## - రక రకాల ఐటమ్స్‌తో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహణ

ప్రభాతవార్త బీర్పూర్:





జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లో అన్ని ప్రభుత్వ పాఠశాలలో మూడవ శనివారం రోజున విద్యాశాఖ ఆదేశాల ప్రకారం ప్రతి మూడవ శనివారం రోజున పేరెంట్ టీచర్స్ మీటింగ్ మీటింగ్ లో భాగంగా తల్లిదండ్రులతో చర్చా వేదిక నిర్వహించి ఫుడ్ ఫెస్టివల్ ఆహార దినోత్సవం నిర్వహించినట్టు ఎంపీపీ ఎస్ బీర్పూర్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులను నిర్వహిస్తున్న ఎల్.ఎఫ్.ఎల్ హెచ్ ఎం.జూపాక సుదర్శన్ తెలియజేశారు. తల్లిదండ్రులతో మీటింగ్లో భాగంగా విద్యార్థుల అభ్యాసన ప్రగతి, హాజరు శాతం పెరుగుదల, మధ్యాహ్న భోజనం మెనూ, కనీస అభ్యసన సామర్థ్యాలు గురించి చర్చించి అనంతరం ఫుడ్ ఫెస్టివల్ కు సంబంధించివిద్యార్థులు, మరియు ఉపాధ్యాయులు వివిధ రకాల ఆహార పదార్థాలను తీసుకువచ్చారనీ న్యూట్రిషన్ ఫుడ్ లో భాగంగా రాగి లడ్డూలు, నువ్వుల లడ్డులు,పల్లి పట్టీలు, వివిధ రకాల పండ్లు కివి, పైనాపిల్, అరటి, నారింజ, ఆపిల్ మరియు డ్రై ఫ్రూట్స్ ఖర్జూర, బాదం, పంప్కిన్ సీడ్స్, సన్ ఫ్లవర్ సీడ్స్, పిస్తా, కోడిగుడ్లు, జొన్న రొట్టెలు, చపాతీలు, కుడుములు, వివిధ రకాల కూరగాయలు, ఆకుకూరలు, క్యారెట్, మొదలగునవి మొత్తం 51 రకాల న్యూట్రిషన్ ఫుడ్ గురించి విద్యార్థులకు పరిచయం చేసి వివిధ రకాల పండ్లను, న్యూట్రిషన్ ఫుడ్ ను ఇవ్వడం జరిగిందనీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యంగా ఉండడానికి, రక్తహీనత తగ్గించడానికి ,జ్ఞాపక శక్తి పెరగడానికి,తప్పనిసరిగా న్యూట్రిషన్ ఫుడ్ ను తీసుకోవాలని, ఆరోగ్యపు అలవాట్లు పాటించాలని, కార్బోహైడ్రేట్స్, ప్రోటీన్స్, క్యాల్షియం ఉన్న ఆహారపదార్థాలను తీసుకోవాలని విద్యార్థులకు అవగాహన చేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సముద్రాల శ్రీలత ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్, ఉపాధ్యాయులు ఎం. రమాదేవి, బి. స్వరూప, బి. లలిత మరియు విద్యార్థులు వారి యొక్క తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మగ్ర శిక్ష ఉద్యోగులను ప్రభుత్వ శాఖలో విలీనం చేయాలి

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

సమగ్ర శిక్ష ఉద్యోగులను ప్రభుత్వం వెంటనే విద్యాశాఖల విలీనం చేయాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థులు సిపిఎస్ కృష్ణారావు, టీఎస్ సిపిఎస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర సలహాదారుడు తిరుమలరెడ్డి ఇన్నారెడ్డి డిమాండ్ చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా 12వ రోజు సమ్మెకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు వెట్టి చాకిరి చేసి విసిగిపోయి ఉద్యమం దాకా వచ్చిందన్నారు. ప్రతి ఒక్కరు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి ఉద్యమాన్ని ఉధృతం చేయాలని సూచించారు. సమగ్ర శిక్ష ఉద్యోగులది గొంతెమ్మ కోరికలు కావని వారి డిమాండ్ లో న్యాయం ఉందని అన్నారు. లక్ష్యాన్ని ముద్దాడే వరకు పోరాటం ఆపవద్దని సూచించారు. కాగా రోజుకో రీతిలో నిరసన తెలియజేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు 12వ రోజు శనివారం రహదారిపై విద్య బోధన కార్యక్రమం నిర్వహించి వినూత్న నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో టీఎస్ సీపీఎస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి వీరభత్తిని శ్రీనివాస్, ఉపాధ్యక్షులు పవన్ కుమార్, కోశాధికారి మహేష్ గౌడ్, సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.

## బీర్పూర్ జాతర కు టెండర్ల నిర్వహణ ప్రకటన

ప్రభాతవార్త బీర్పూర్:

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతరకు ఏర్పాట్లు జరుగుతున్నాయని జాతర ఫిబ్రవరి 7వ తేదీ నుండి 19వ తేదీ వరకు జాతర ఉత్సవాలు బ్రహ్మోత్సవాలు జరుగునని మరియు భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు చేయుటకు జనవరి 2 వ తేదీ గురువారం రోజున ఉదయం 10 గంటల నుండి వేలంపాట నిర్వహించబడునని ఆలయ ఈవో శ్రీనివాస్ ప్రకటన విడుదల చేశారు. ఆసక్తి కలవారు వేలంపాటలో పాల్గొన్న దంచుకున్న వారు సరైన సమయానికి చేరుకోగలరని మిగతా వివరాలకు కార్యాలయ అధికారులను పనివేళలో సంప్రదించగలరని తెలియజేశారు.

## ఐఎన్ టి యు సి జిల్లా ఫీల్డ్ అసిస్టెంట్ అధ్యక్షులుగా గడ్డం రమేష్

జగిత్యాల రూరల్, ప్రభాతవార్త:



మండలం తెలంగాణ ఫీల్డ్ అసిస్టెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో శనివారం రోజున జగిత్యాల జిల్లా వివిధ మండలాల అధ్యక్షులు గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్ల సమక్షంలో ఐ.ఎన్.టి. సి.యు అనుబంధ జగిత్యాల జిల్లా అధ్యక్షులుగా గడ్డం రమేష్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పొన్నం రాజా గౌడ్ జిల్లా కోశాధికారిగా కాసం సంతోష్ లను ఎన్నుకోవడం జరిగింది జిల్లా కార్యదర్శి గౌడికర్ శ్రీనివాస్ జిల్లా ఉపాధ్యక్షులు రామడుగు స్వరూప గోనపల్లి మహేష్ మద్దెల నర్సయ్య బొజ్జ ప్రకాష్ బాలరాజు మల్లేశం లక్ష్మణ్ తిరుపతి ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులుపాల్గొన్నారు

## గర్ల్స్ హైస్కూల్ శ్రీనివాస రామానుజన్ జయంతి

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



రామానుజన్ జయంతి సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ గర్ల్స్ హైస్కూల్ లో జయంతి కార్యక్రమాన్ని ఘనంగ నిర్వహిం చారు. విద్యార్థుల కు గణిత ప్రశ్నలతో కూడిన క్విజ్ కార్యక్రమం ఏర్పాటు చేశారు.. అనంతరం రామానుజన్ నెంబర్ 1729 ను విద్యార్థులు ప్రదర్శిం చారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఏ. రామానుజన్ ఉపాధ్యా యులు రజాక్. సత్యనారాయణ. బోనగిరి దేవయ్య. రాజేందర్. జయశ్రీ కమలాకర్ రెడ్డి. శ్రీనివాస్ రెడ్డి. ఉమేర.తదితరులు పాల్గొన్నారు..

## పాఠశాలకు వాటర్ ప్యూరిఫైయర్ అందజేత

రాయికల్ ప్రభాతవార్త :



ప్రాథమిక పాఠశాల వీరాపూర్ లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు కన్నవేణి మల్లారెడ్డి వారి కుమారుడు రిషిత్ రెడ్డి జన్మదిన సందర్భంగా తాను పనిచేస్తున్న వీరాపూర్ ప్రాథమిక పాఠశాలకు 10000/ విలువ గల ఆర్వో వాటర్ ప్యూరిఫైయర్ బహూకరించారు కార్యక్రమంలో రాయికల్ మండల విద్యాధికారి రాఘవులు గారు పాట్లవ హైస్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ భోగ రమేష్ గారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు గ్రామ మాజీ సర్పంచ్ చిన్న మల్లయ్య గారు మాజీ ఎంపీటీసీ కిషన్ రావు గారు స్వామి రెడ్డి లు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు అండగా టీఎన్జీవోల సంఘం టీఎన్జీవో సంఘం జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



టీఎన్జీవోల సంఘం ఎప్పుడు ఉద్యోగుల శ్రేయస్సు కోసం పని చేస్తున్నదని, వారి సమస్యల పరిష్కారం వారి ప్రయోజనాల మంజూరు కోసం పాటు పడుతుందని టీఎ న్జీవో సంఘం జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి అన్నారు. టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్ మరియు ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుసేని గారి ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా సర్వే మరియు ల్యాండ్ రికార్డ్స్ శాఖలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించి ఆ శాఖలోని ఉద్యోగులందరి సభ్యత్వ నమోదు చేయటం జరిగినది. ఈ కార్యక్రమంలో టిఎన్జీఓ జిల్లా కోశాధికారి సాహె ద్బాబు, సహాధ్యక్షులు మహమూద్, ఉపాధ్యక్షులు రవీందర్, జితేందర్ రెడ్డి, కుమార స్వామి, రాజేందర్, రాజేశం, హరిప్రసాద్, నవీన్, దుర్గా ప్రసాద్, మధుకర్, మమత, తంకీన్, మురళి, రాంబాబు, నాగరాజు, మనోజ్, ఉద్యోగులు పాల్గొన్నారు.

## జగిత్యాల వార్త

## మంచి ఆహారంతోనే ఆరోగ్యం

-మండల పంచాయతీ అధికారి సుష్మ

రాయికల్ ప్రభాతవార్త :



రాయికల్ మండలం లోని కుమ్మరి పల్లి ప్రాథమిక పాఠశాలలో శనివారం తల్లిదండ్రుల సమావేశంలో భాగంగా నిర్వహించిన తెలంగాణ ఆహారోత్సవం కార్యక్రమాన్ని మండల పంచాయతీ అధికారి సుష్మ గారు మరియు మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీవో సుష్మ గారు మాట్లాడుతూ పోషకాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని, పిల్లలకు మంచి ఆహారం అందించటం తల్లిదండ్రుల బాధ్యత అని అన్నారు. ఎంఈవో రాఘవులు గారు మాట్లాడుతూ పాఠశాలలో నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్ లో తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నందుకు వారిని అభినందించారు. అదేవిధంగా పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని గ్రామ ప్రజలను కోరారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు ప్రదర్శించిన పలు వంటకాలను పరిశీలించి ఉత్తమ వంటకాలు తయారు చేసిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ ఛైర్ పర్సన్ బొప్పారపు మానస, ప్రధానోపాధ్యాయులు కడకుంట్ల అభయ్ రాజ్, ఉపాధ్యాయులు బెజ్జంకి హరికృష్ణ, అంగన్వాడీ కార్యకర్తలు వనిత, పద్మ , మహిళా సంఘ సభ్యులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులను విస్మరిస్తే జైలుకే

జగిత్యాల ఆర్డీవో మధుసూదన్

జగిత్యాల టౌన్ ప్రభాతవార్త డిసెంబర్ 21 :

వయోవృద్ధులైన కన్న తల్లి,దండ్రుల పో షణ, సంరక్షణ బాధ్యత పిల్లలదేనని విస్మరిస్తే శిక్షార్హులేనని ,జైలు శిక్ష ,జరిమానా తదితర చట్టపరమైన చర్యలు తప్పవని జగిత్యాల డివిజన్ ఆర్డీవో,వయోవృద్ధుల ట్రిబ్యునల్ చైర్మన్ పి.మధుసూదన్ హెచ్చరించారు.శనివారం ఆర్డీవో ఛాంబర్లో వయోవృద్ధుల పోషణ,సంరక్షణ చట్టం సెక్షన్ 2(బీ),సెక్షన్ 4(1),సెక్షన్ 24 కింద నమోదు అయిన కేసుల్లో కొడుకులు,కోడళ్ళు,కూతుర్లు,మనుమలు ఆర్డీవో ట్రిబ్యునల్ కోర్టు ముందు విచారణకు హాజరయ్యారు.విచారణల్లో పెగడపల్లి మండలం దివికొండ గ్రామానికి చెందిన ఏనుగందుల వెంకటి,పెగడపల్లి మండలం మ్యాక వెంకయ్యపల్లి గ్రామానికి చెందిన మ్యాక సుగుణమ్మ,జగిత్యాల పట్టణంకు చెందిన బొల్లారపు నర్సమ్మ ల ఫిర్యాదులపై వారి కొడుకులను, కూతుర్లను,కోడళ్లను ఆర్డీవో విచారించారు. తమ కుమారులనుంచి పోషణ,వైద్య ఖర్చులు ఇప్పించాలనే కేసుల్లో ఆవృద్ధుల తరపున సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ తన వాదనలు ఆర్డీవో కు వినిపించారు. కొడుకులు,కోడళ్ళకు, ఆర్డీవో కౌన్సెలింగ్ చేశారు.అనంతరం ఆర్డీవో ఫిర్యాదుదారుల, కొడుకుల, కోడళ్ల,కూతుర్ల, వాంగ్మూలం లను విని సాక్ష్యాధారాలను పరిశీలిం చారు. అనంతరం సంరక్షణ చట్టం 2007 సెక్షన్ 24 ప్రకారం వృద్ధులైన తల్లిదండ్రులను పోషించక నిరాధరిస్తు వేధింపులకు గురిచేస్తున్న వారికి, నోటీసులు ఇచ్చినా హాజరు కాని వారికి ,తీర్పులు పాటించని వారికి 6 నెలల వరకు జైలు శిక్ష తో పాటు జరిమాన విధించే వీలుందని కొడుకుల ను,కోడళ్లను ,కూతుర్లను హెచ్చరిస్తూ తల్లిదండ్రుల పోషణకు,సంరక్షణకు ఆర్డీవో ఆదేశించారు. ఈ విచారణ లో ఆర్డీవో కార్యాలయ ఏవో.తఫజుల్ హుస్సేన్,సీనియర్ సిటీజేన్స్ జిల్లా కమిటీ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,కౌన్సెలింగ్ ప్రతినిధులు గౌరిశెట్టివిశ్వనాథం, వెల్ముల ప్రకాష్ రావు, సీనియర్ సహాయకురాలు పద్మజ, ఎఫ్.ఆర్.ఓ.కొండయ్య తదితరులున్నారు.



# ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు



**మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న క్రిస్మస్ వేడుకల్లో భాగంగా శనివారం కోరుట్ల నియోజకవర్గం అన్ని మండలాల నుండి క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో క్రిస్మస్ పండుగ మెట్పల్లి పట్టణ విధిత్ గార్డెన్లో ఘనంగా నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమం మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గం ఇన్చార్జి జువ్వాడి నర్సింగారావు రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు మరియు ముఖ్య ప్రసంగితులు ఇంటర్నేషనల్ స్పీకర్ ప్రభుదాస్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ముందుగా జువ్వాడి నర్సింగారావు పాస్టర్లు కలిసి క్రిస్మస్ కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిపారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన వీరిని ఘనంగా సత్కారం చేశారు. అనంతరం పలువురు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అన్ని మతాలకు అతీతంగా కలిసిమెలిసి ఉంటామని ఇదే విధంగా హిందూ పండుగలకు క్రిస్టియన్లు ముస్లింలు శుభాకాంక్షలు తెలపడం ముస్లిం పండగలకు హిందువులు క్రిస్టియన్స్ శుభా కాంక్షలు తెలపడం అదేవిధంగా క్రిస్మస్ కు హిందువులు ముస్లింలు వారికి శుభాకాంక్షలు తెలపడం సంతోషకరమని అన్నారు. కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగారావు మాట్లాడుతూ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం అన్ని పండుగలకు ఘనంగా నిర్వహి స్తుందని అలాగే మతాలు వేరైనా మనుషులంతా ఒకటేనని అన్నారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ వెల్పర్ అసోసియేషన్ అధ్యక్షులు సామెల్ నాయక్, జనరల్ సెక్రెటరీ బుద్ధరి సతీష్, ఏలియా నాగేశ్వరరావు, గిద్వాన్, ఏలియా మ్నేగు, బెతు గౌతం జెట్టిలింగం ఆకుల లింగారెడ్డి పలువురు పాస్టర్లు భక్తులు పాల్గొన్నారు

## మల్లాపూర్‌లో జాతీయ గణిత దినోత్సవ వేడుకలు

**మల్లాపూర్, ప్రభాతవార్త:**



మల్లాపూర్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామా నుజన్ జయంతి సందర్భంగ శనివారం గణిత దినోత్సవ ఉత్సవాలు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు గణిత క్విజ్ మరియు గణిత రంగోలి పోటీలను నిర్వహించడం జరిగింది. బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీ ఏ చంద్రమోహన్ రెడ్డి గారు మాట్లాడుతూ విద్యార్థులు గణితం పట్ల ఆసక్తి పెంచుకోవాలని అదేవిధంగా బాగా చదివి జీవితంలో ఎదగాలని విద్యార్థులకు ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు సురేష్ గారు సౌజన్య మేడం గారు మరియు భాస్కర్ శర్మ, నరసయ్య, శివరాములు ,సలీం, రమేష్, సాజిద్ ,శ్రీనివాస్ ,దివ్య, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## గీత విద్యా నికేతన్ స్కూల్లో జాతీయ గణిత దినోత్సవం

**వేములవాడ ప్రభత వార్త:** వేములవాడ పట్టణంలోని గీతా విద్యానికేతన్ పాఠశాలలో శనివారం ప్రఖ్యాత గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్, పుట్టినరోజు సందర్భంగా జాతీయ గణిత దినోత్సవం నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ దేవి ప్రసాద్ మాట్లాడుతూ గణిత శాస్త్రంలో రామానుజన్ ఎంతో గొప్ప ప్రావీణ్యత సంపాదించాడని అతడి ఆశయ సాధనకు విద్యార్థులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ గీత తోపాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు మరియు తల్లిదండ్రులు ఈ కార్యక్రమం నిర్వహించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

## జగిత్యాల మహిళ సాధికారత ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

**జగిత్యాల రూరల్ ప్రభాతవార్త**



జగిత్యాల మండలం రూరల్ గ్రామం లక్ష్మీ పూర్ లో మహిళ సాధికారత ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో పథకంలో భాగంగా స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ మీటింగ్ శనివారం రోజున నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా పేరెంట్స్ కి పిల్లలకు అవగాహన సదస్సు మహిళా సాధికారత భేటీ బచావో బేటి పడావో పథకం గురించి ఆడపిల్ల చదువు యొక్క ప్రాముఖ్యత తోపాటు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ ల పే అవగా హన కల్పించారు పిల్లలపై మొబైల్ సోషల్ మీడియా దుష్ప్రభావం బాల్యవివాహాల నిషేధ చట్టం మహిళ రక్షణ చట్టాల గురించి వివరించారు అత్యవసర సమయంలో ఉపయోగపడే పోలీసు విభాగం 100 ఎమర్జెన్సీ రెస్పాండ్ సపోర్ట్ సిస్టం 112 నేషనల్ వుమెన్ హెల్ప్ లైన్ నెంబర్ 181 సీనియర్ సిటిజన్ హెల్ప్ లైన్ నెంబర్ 14567 చిల్డ్రన్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 సైబర్ క్రైమ్ నెంబర్ 1930 టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ నెంబర్ ల గురించి వివరించారు సమాజంలో జరుగుతున్న నేరాలు మోసాల పై విద్యార్థులకు పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో మహిళ సాధికారత కేంద్రం టీం స్వప్న గౌతమి హేమ హెడ్ మాస్టర్ శ్రీమతి సరోజన ఉపాధ్యాయ బృందం పేరెంట్స్ పాల్గొన్నారు

## ఘనంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ

**గోదావరిఖని, ప్రభాతవార్త.**



సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, సీనియర్ జర్నలిస్ట్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు, జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్, కాంపల్లి సతీష్, జిల్లా కో కన్వీనర్ ఆకునూరి బాలాంకూస్ తదితరులు విగ్రహావిష్కరణలో పాల్గొని విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు.

## మ్యాథమెటిక్స్ డే తో పాటు ఫుడ్ ఫెస్టివల్

**ప్రభాతవార్త బీర్పూర్:**



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని పలు పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమంలో భాగంగా నర్సింహుల పల్లె పాఠశాలలో మ్యాథమెటిక్స్ నేను పురస్కరించుకొని విద్యార్థులకు గణితం పై పోటీ పరీక్షలు నిర్వహించి సులువుగా గణితం నేర్చుకునేందుకు కావలసిన టెక్నిక్లను మరియు వివిధ ఈజీ ఫార్ములాలను విద్యార్థులకు తెలియజేసి అందులో భాగంగా రకరకాల ఆహార పదార్థాలతో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని కూడా నిర్వహించినట్టు ప్రధానోపాధ్యాయులు మండల విద్యాధికారి నాగభూషణం తెలియజేశారు. మంచి పౌష్టిక ఆహారం పిల్లల ఎదుగుదలకు తోడ్పడుతుందని అన్ని రకాల న్యూట్రిషన్స్ ప్రోటీన్లు ఉన్న ఆహారం పిల్లలకు ఆహారంగా ఇవ్వాలని ఏ ఏ పండ్ల లో అధిక విటమిన్స్ ప్రోటీన్స్ లభిస్తాయో వాటి గురించి వివరించి రకరకాల ప్రోటీన్స్ ఆహారాలను విద్యార్థులకు అందజేసినట్టు తెలియజేశారు. ఇప్పుడు ఫెస్టివల్ తో పాటు విద్యార్థుల తల్లిదండ్రులకు మీటింగ్ కూడా నిర్వహించినట్టు తెలియజేశారు. పేరెంట్స్ మీటింగ్ లో భాగంగా విద్యార్థుల క్రమశిక్షణ పద్ధతులు ఎదుగుదలకు కావలసిన విధివిధానాలు మధ్యాహ్న భోజనం ఇంకా విద్యార్థులలో అత్యధిక ఉత్తీర్ణత శాతం సాధించడానికి ఇలాంటి విధివిధానాలు అవలంబించాలి అని విద్యార్థులు తల్లిదండ్రులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగభూషణం, ఉపాధ్యాయులు , భీమరాజ్, నరేష్, చుక్కయ్య, రాజేందర్, ఉపాధ్యాయురాలు వెంకటలక్ష్మి, మోహిని,శ్రీలత, నాగరాణి మరియు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించిన కమిషనర్

**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:**



రాబోయే క్రిస్మస్ పండగను పురస్కరించుకొని శనివారం పట్టణంలోని అన్ని చర్చిలలో పారిశుద్ధ్య పనులను మున్సిపల్ కమిషనర్ మోహన్ పర్యవేక్షించారు. అనంతరం అయన మాట్లాడుతూ.. క్రిస్మస్ పండుగ సందర్భంగా మెట్పల్లి లోని అన్ని చర్చిలలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, బ్లీచింగ్ పౌడర్ చల్లాలని మున్సిపల్ సిబ్బందికి ఆదేశించామన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, నిజాం, నరసయ్య ,అశోక్, నరేష్, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## మ్యాథమేటిక్స్ డే నిర్వహణ

**మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త :**



పట్టణంలోని నిఖిల్ భరత్ కాన్వెంట్ హై స్కూల్ లో శనివారం నేషనల్ మ్యాథమెటిక్స్ డే సందర్భంగా మ్యాథమెటిక్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించి వివిధ రకాల మ్యాథమెటిక్స్ సంబంధించిన పరికరాలను ఎలా పనిచేస్తాయో విద్యార్థులు పలువురికి సూచించారు.ఈ సందర్భంగా వివిధ రకాల మ్యాథమెటిక్స్ వల్ల నైపుణ్యతను ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు పాల్గొన్నారు అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ మ్యాథమెటిక్స్ లో మేధావిగా శ్రీనివాస రామానుజన్ పేరుగాంచారని వారి ప్రతిభను ప్రతి విద్యార్థి ప్రతిభా ప్రావీణ్యతలు సంపాదించాలని అన్నారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రానవేణి సుజాత సత్యనారాయణ ,వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర రావు, కరస్పాండెంట్ వి బి మహర్షి, కౌన్సిలర్ అంగడి పురుషోత్తం, జియా , ధ్యావన పెల్లి రాజారాం, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర లీగల్ సర్వీసెస్ దృష్టికి గురుకుల సమస్యలు

### మెటుపల్లి సివిల్ కోర్టు జడ్జి నాగేశ్వరరావు

**మెట్‌పల్లి, ప్రభాతవార్త:**



గురుకుల విద్యార్థుల, పాటశాల సమస్యలను జిల్లా లీగల్ సెల్ ఆధ్వర్యంలో, రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ దృష్టికి తీసుకెళ్తామని మెటుపల్లి సీనియర్ సివిల్ కోర్టు జడ్జి,మండల లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ నాగేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని పెద్దాపూర్ గురుకుల పాఠశాలను శనివారం ఆయన సందర్శించారు. అనంతరం పాటశాల పరిసరాలను పరిశీలించి,పాటశాలలో సౌకర్యాల గూర్చి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మెట్పల్లి న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి, ఉపాధ్యక్షుడు రాంబాబు, సెక్రెటరీ వేణు, ఏజీపీ హాఫీజ్, న్యాయవాదులు వెంకటనర్సయ్య, వడ్డేపల్లి శ్రీనివాస్ ,రాంభూపాల్, ప్రవీణ్, మహేష్, శేషు, సత్యం, గోపి తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 18న వేములవాడలో జరిగిన మర్డర్ కేసు.. నిందుతుని అరెస్ట్

వేములవాడ ప్రభాత వార్త:



చంపడానికి వాడిన కత్తి, బైక్, పాస్ పోర్ట్ మరియు సెల్ ఫోన్ సీజ్.వివరాలు వెల్లడించిన వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి. వేములవాడ పట్టణంలో ఈనెల 18న జరిగిన హత్య కేసులో నిందితుడిని శనివారం పట్టుకొని రిమాండ్ కు తరలించినట్లు వేములవాడ ఏ ఎస్ పి శేషాద్రిని రెడ్డి తెలిపారు. వేములవాడ రూరల్ సీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ వేములవాడ లోని సాయి నగర్ కు చెందిన నూనె మనోహర్ ఉపాధి నిమిత్తం బయటి దేశాలకు వెళ్లాడు కాగా మనోహర్ భార్య తో అదే సాయి నగర్ కు చెందిన ట్లీ. రషీద్ అక్రమ సంబందం పెట్టుకున్నాడని తెలిపారు. విషయం తెలిసిన మనోహర్ 45 రోజుల క్రితం ఇండియా కు వచ్చి తన భార్య తో అక్రమ సంబందం పెట్టుకున్న రషీద్ ని చంపితేనే తన భార్య తనతో ఉంటుందని బావించి, గత కొద్దిరోజులుగా రషీద్ యొక్క కదలికలను గమనిస్తున్నాడని తెలిపారు, ఈనెల 18న రషీద్ ను ఏలాగైన చంపాలనుకొని పథకం ప్రకారం కోరుట్ల బస్టాండ్ సమీపంలో కొబ్బరి బొండాలు అమ్మే కత్తి తో రషీద్ పై విచక్షణ రహితంగా దాడి చేసి చంపాడని వివరించారుఈ కేసు ను ఛాలెంజింగ్ గా తీసుకొన్న సీఐలు లు వీర ప్రసాద్, శ్రీనివాస్ మరియు ఎస్సై లు రమేశ్, మారుతి లు బృందాలుగా వీడిపోయి శనివారం మద్యాహ్నం మల్లారం రోడ్డు లో మనోహర్ ను పట్టుకున్నట్లు తెలిపారు . నిందితుడి వద్ద నుండి నేరం చేయడానికి ఉపయోగించిన కత్తి, ఫోన్, పాస్ పోర్ట్ మరియు ఒక బండి ని స్వాధీనం చేసుకున్నామని నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించడం జరిగిందని ఏఎస్పీ తెలి పారు.నిందితుడిని పట్టుకున్న సీఐ లు వీర ప్రసాద్, శ్రీనివాస్ మరియు ఎస్సై లు రమేశ్, మారుతి లను మరియు సిబ్బందిని ఏఎస్పి అభినందించారు.




## ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు

సిరిసిల్ల టౌన్ ప్రభాత వార్త:





ప్రభుత్వ అంబేద్కర్ పాఠశాలలో ఘనత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం వేడుకలను పాఠశాలలో నిర్వహించారు. విద్యార్థులు తయారుచేసిన గణిత ప్రాజెక్టులను ఎంఈఓ రఘుపతి సందర్శించారు.జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల సిరి సిల్లలో ముందస్తుగా గణిత దినో త్సవ వేడుకలును ఘనంగా నిర్వహించారు. రామానుజన్ జయంతి సందర్భంగా రామానుజన్ నెంబర్1729 మరియు వృత్తము, త్రిభుజము, చతురస్త్రము, దీర్ఘ చతురస్రం ఆకృతిలో కూర్చుని వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శారదా గణిత ఉపాధ్యాయులు రాధా రాణి, స్వప్న, రజిని, శ్రీనివాస్, మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది. వార్డు కౌన్సిలర్ శ్రీమతి ఆకునూరి విజయనిర్మల బాలరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాలు పొలాస మల్లేశం,గణిత ఉపాధ్యాయురాలు బిఅంజుల,పర్కాల రవీందర్,రమాదేవి, గంగ భవాని,జ్యోతి, ఐలయ్యా, భానుచందర్,సత్యనారాయణ పాల్గొన్నారు.

## డీఎం అండ్ హెచ్ఓగా రజిత బాధ్యతల స్వీకరణ

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గా డాక్టర్ రజితను నియమించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రజిత శనివారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆమె జిల్లా సమీకృత కార్యాలయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝూను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



సిరిసిల్ల పట్టణం లోని 36 వ వార్డు వెంకంపేట్ కు చెందిన బి.శ్రావణి , శి.రాజలింగం కు సీఎంఆర్ఎఫ్ చెక్కులను కౌన్సిలర్ కల్లూరి రాజు బాధితులకు అందజేశారు ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రులలో చికిత్స పొందిన పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరం లాంటిదని, పేద ప్రజల సంక్షేమమే ప్రధాన ఆశయంగా ముఖ్యమంత్రి సహాయనిధి ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. గడ్డం వెంకటేష్, మల్లయ్య స్వామి, మల్లయ్య, కళ్లెపెల్లి రమేష్, కొక్కుల నర్సయ్య, సిరిగిరి శేఖర్, అశోక్, కొండి రాజు పాల్గొన్నారు.

## ఘనంగా ముందస్తు గణిత దినోత్సవ వేడుకలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గణిత దినోత్సవ ముందస్తు వేడుకలు శనివారం గంభీరావుపేట మండలం దమ్మన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు చింతపల్లి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ముందుగా రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులచే గణితం ప్రతిజ్ఞ చేయించారు. గణిత దినోత్సవం పురస్కరించుకొని గణిత ప్రతిభాపాటవ పోటీలను నిర్వహించారు. పోటీలలో మొదటి బహుమతి చిప్పల విశాల్ పదవ తరగతి టీం గెలుపొందగా, ద్వితీయ బహుమతి పొన్నాల వినీల దొబ్బ మనోహర్ కుమార్ టీములు గెలుపొందారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ గణితంలో రానిస్తే జీవితంలో రాణించినట్లే నని తెలిపారు. గణితంలో ఎవరైతే చురుకుగా ఉంటారు వారు జీవితంలో అత్యున్నత శిఖరాలు అధిరోహించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. గణితం అంటే విద్యార్థులు భయపడాల్సిన అవసరం లేదన్నారు. కార్యక్రమంలో గణిత శాస్త్ర ఉపాధ్యాయులు రాజు, సీనియర్ ఉపాధ్యాయులు బోయన్న గారి నారాయణ, తాడురీ సంపత్ కుమార్, మారేపల్లి రాజు, గుడి కాడి కొమరయ్య, శనిగరం నారాయణ, జడల విజయశ్రీ లతోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలి

వేములవాడ రూరల్:



సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల డిమాండ్ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వేములవాడ నంది కమాన్ నుండి రాజన్న ఆలయం వరకు సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల ర్యాలీ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి తమ సమస్యలను పరిష్కరించి తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఆయా విభాగాల్లో పని చేస్తున్న సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు డిమాండ్ చేశారు. ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఎస్.ఎస్. ఏ ఉద్యోగులు చేపట్టిన సమ్మె 12వ రోజుకు చేరిన క్రమంలో శనివారం వేములవాడ సిరిసిల్ల రహదారిలోని నంది కమాన్ నుండి రాజన్న ఆలయం వరకు ఉద్యోగులు ర్యాలీ నిర్వహించారు. మార్గ మధ్యలో తిప్పాపూర్ బస్టాండ్ ఎదురుగా ఉన్న తెలంగాణ తల్లి విగ్రహంతో పాటు అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులు మాట్లాడుతూ గత 12రోజులుగా తాము విధులు బహిష్కరించి సమ్మె చేస్తున్నప్పటికి ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన రావడం లేదని, కనీసం రాజన్న దేవుడి దయతోనైనా ప్రభుత్వంలో చలనం వచ్చి తమ సమస్యలను పరిష్కరించాలని కోరేందుకు రాజన్న సన్నిధికి వచ్చినట్లు తెలిపారు. గత వారం రోజుల క్రితం మంత్రి పొన్నం ప్రభాకర్ ఇటుగా వెళ్తూ తమ శిబిరాన్ని పరిశీలించి, తమతో ఫోన్ లో మాట్లాడారని, రెండు రోజుల్లో తమ సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారని కానీ వారు చెప్పినట్లు ప్రభుత్వం నుండి ఇంతవరకు తమకు ఎలాంటి హామీ రాలేదన్నారు. ఈ విషయాన్ని రేపు వేములవాడ పర్యటనకు వస్తున్న మంత్రి పొన్నం తమకు గుడ్ న్యూస్ అందిస్తారనే ఆశాభావంతో ఉన్నట్లు వారు తెలిపారు.

## శుభోదయ పాఠశాలలో నేషనల్ మ్యాథమెటిక్స్ డే

తంగళ్ళపల్లి,డిసెంబర్ 21,ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండల కేంద్రం లోని శ్రీ సరస్వతీ శుభోదయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో నేషనల్ మ్యాథమెటిక్స్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ బర్త్ డే సందర్భంగా నేషనల్ మ్యాథమెటిక్స్ డే నిర్వహించడం జరిగిందన్నారు. రేఖాగణితంలో తేల్స్ సిద్ధాంతం పై థాగర సిద్ధాంతము త్రికోణమితికి సంబంధించిన సూత్రాలు విద్యార్థులకు వివరించడం జరిగిందన్నారు. గణితంలో ఉండే మెలుకువలు విద్యార్థులకు చెప్పడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ యాదవ్,ప్రిన్సిపాల్ మాధవి లతారెడ్డి,ప్రీ ప్రైమరీ ఇన్చార్జి పద్మశ్రీ, ఉపాధ్యాయులు సందీప్,గి,సౌజన్య,వాణి,రమ్య, వనిత విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి ని కలిసిన రజక సంఘం నేతలు

తంగళ్ళపల్లి,డిసెంబర్ 21,ప్రభాతవార్త:



తెలంగాణ అసెంబ్లీలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య ఆధ్వర్యంలో రజక సంఘం నేతలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. ఈ మేరకు రజక ఆత్మగౌరవ భవన మును హైదరాబాదులోని ఉప్పల్ భాగాయత్ లో 3 ఎకరాలలో నిర్మించాలని రజక సంఘం నేతలు ముఖ్యమంత్రిని కలిసి వినతిపత్రం ద్వారా విన్నవించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వెంటనే స్పందిస్తూ సీఎస్ కు ఆదేశాలు జారీచేసి రజక భవన్ శంకుస్థాపన చేస్తానని ఎమ్మెల్సీ సారయ్య,కొన్నె సంపత్,దుబ్బాక రమేష్ లతో మాట్లాడినట్లు తెలిపారు.ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య,రజక సంఘాల సమన్వయ కమిటీ స్టేట్ కన్వీనర్ కొన్నె సంపత్,రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దుబ్బాక రమేష్ తదితరులు ఉన్నారు.

## మత్తు పదార్థాలు, మొబైల్ వాడకంపై అవగాహన

భీమారం, ప్రభాతవార్త:




అలయన్స్ క్లబ్ మన్నెగూడెం ఆధ్వర్యంలోజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మన్నెగూడెంలో సఖి సెంటర్ జగిత్యాల జిల్లా అడ్మినిస్ట్రేటర్ కె లావణ్య, మహిళ సాధికారికత జిల్లా కోఆర్డినేటర్ అశ్వినిలు మత్తు పదార్థాలు, మొబైల్ వాడకం గురించి, చెడు వ్యాసనాల గురించి, మహిళ సాధికరికతపై అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి ప్రపంచంలో సోషల్ మీడియాలో ప్రతి ఒక్కరు భాగస్వాములు అయ్యారని, మంచికే వాడుకోవాలని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. సోషల్ మీడియా ద్వారా చాలామంది మోసపోయి ప్రాణాలు కోల్పోయారని, సోషల్ మీడియా వాడుతున్న యువతి యువకులపై తల్లిదండ్రులు కన్నేసి ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ అడ్వైజర్ కట్కం రాజేంద్రప్రసాద్, జగిత్యాల జిల్లా గవర్నర్ కటుకం సురేందర్, ఉప గవర్నర్ కైలస నాగేశ్వరరావు, జగిత్యాల జిల్లా రిజినన్ చైర్మన్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి, జోనల్ చైర్మన్ కొక్కుల శంకర్, మన్నెగూడెం అలయన్స్ క్లబ్ అధ్యక్షులు వడ్లకొండ లక్ష్మీపతి, కార్యదర్శి హన్మాండ్ల శ్రీనివాస్, ట్రెజరర్ కోయల్ కార్ అంకూష్, అలయన్స్ క్లబ్ సభ్యులు, ప్రధానోపాధ్యాయులు మధు సూదన్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు పిల్లలకు పౌష్టికరమైన ఆహారం అందించాలి

## ఎంఈఓ మధుసూదనాచారి

**మానకొండూర్, ప్రభాతవార్త:** తల్లిదండ్రులు తమ పిల్లలకు ప్రతిరోజు పౌష్టికరమైన ఆహారం అందించినప్పుడే పిల్లల్లో శారీరక మానసిక వికాసం బాగా అభివృద్ధి చెందుతుందని మానకొండూర్ మండల విద్యాధికారి మధు సూదనాచారి తెలిపారు. శనివారం మండలంలోని వివిధ గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలో ని పిల్లల తల్లిదండ్రులతో ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఆహార దినోత్సవ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు రుచికరమైన, సూచికరమైన వివిధ రకాల వంటకాలను తయారు చేసుకొని పాఠశాలకు వచ్చారు. మండల పరిధిలోని లింగాపూర్ గ్రామ మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల లో నిర్వహించిన కార్యక్రమానికి మండల విద్యాధికారి మధుసూదనా చారి ముఖ్య అతిగా పాల్గొన్ని ఫుడ్ ఫెస్టివల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, తల్లిదండ్రులు తీసుకొచ్చిన ఆహార పదార్థాలను వివిధ రకాల వంటకాలను ఎంఈఓ పరిశీ లించారు. అనంతరం పాఠశాలలో ముందస్తుగా శ్రీనివాస రామానుజన్



జయంతి సందర్భంగా జాతీయ గణిత దినోత్సవాన్ని పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు గణిత సంబంధమైన వివిధ రకాల నమూనాలను తయారు చేసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస అయ్యంగార్, మహిపాల్ రెడ్డి, జోసెఫ్, రాము, సుభాషిని, పద్మ, మాధవి, శ్రీనివాస్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల అద్భుత ప్రసంగం



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** నగరంలోని పారమిత హెరిటేజ్ పాఠశాల టెడ్ ఎడ్ క్లబ్ ప్రారం భోత్సవం శనివారం కళాభారతి ఆడిటోరియంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కలెక్టర్ పమేలా సత్పతి ముఖ్య అతిధిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల నుండి ఇద్దరు విద్యార్థులు, పార మిత పాఠశాల నుండి నలుగురు విద్యార్థులు వారి యొక్క టెడ్ టాక్స్ ని అద్భుతంగా ప్రదర్శిం చారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు శ్రీహిత(కె.జి.బి.వి. చొప్ప దండి), లక్ష్మీ( జడ్.పి.హెచ్.ఎస్. ఆసిఫ్ నగర్) లు టెడ్ టాక్ లో అద్భు తంగా ప్రసంగించి రాష్ట్ర విద్యావ్యవస్థ లో సరికొత్త చరిత్రకు నాంది పలికా రు. జిల్లా పాలనాధికారి ఆదేశాలననుసరించి ఈ ఇద్దరు విద్యార్థులు పారమిత హెరిటేజ్ పాఠశాలలో గత రెండు నెలలుగా టెడ్ క్యురేటర్ హన్మం తరావు ఆధ్వర్యంలో శిక్షణ పొందారు. వారికి రోజువారీ పాఠ్యాంశాలు, వసతిని కూడా పారమిత విద్యాసంస్థలే ఉచితంగా అందించాయి. ప్రభుత్వ, పాలనా ధికారి అద్భుత ఆలోచన మేరకు జల్లా విద్యాశాఖ, పారమిత విద్యాసం స్థలకు మద్య జరిగిన ఒప్పందం లో భాగంగా ప్రభుత్వ పాఠశాల లో, పారమిత పాఠశాల నిర్వహించిన టెడ్ టాక్ ఎంపిక పోటీలలో పాఠ శాల స్థాయిలో సుమారు 350 మంది విద్యార్థులు పాల్గొనగా మండల స్థాయికి 69 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ 69 మందికి పారమి త విద్యా సంస్థల ఆధ్వర్యంలో మండలస్థాయి పోటీలు నిర్వహించంగా అందులో 40 మంది విద్యార్థులు జిల్లాస్థాయికి ఎంపికయ్యారు. జిల్లాస్థా యికి ఎంపిక యిన 40 మంది విద్యార్థులకు పారమిత విద్యాసంస్థల ఆధ్వ ర్యంలో రెండు రోజుల పాటు ఉచిత వసతితో కూడిన శిక్షణను అందించా రు. ఆపై నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో 40 మంది విద్యార్థులకు పాల్గొనగా, 20 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఎంపికైన ఈ 20 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఈ సంవత్సరము పారమిత టెడ్ క్లబ్ వారిచే శిక్షణ ఇస్తారు. విద్యార్థులు ఎంచుకున్న విషయాల్లో సమగ్ర అధ్యయనం చేయడం, పుస్తక పఠనం, పరిశోధనలు చేయడం, బహుకరణలో మెళకువలు నేర్చుకోవడానికి పారమిత ఎడ్ ,టెడ్ క్లబ్స్ ప్రత్యేక శిక్షణ ఇస్తాయి. ఎంపికైన విద్యార్థులకు శిక్షణతో పాటు పుస్తకాలు, అంతర్జాల సౌకర్యం, ఉచిత భోజన, వసతి గృహ సదుపాయాలు కల్పిస్తారు. పమేలా సత్పతి మాట్లాడుతూ ముమ్ముందు ప్రభుత్వ పాఠశా లల విద్యార్థులు కూడా అంతర్జాతీయ వేదికపై రాణించడానికి ఈ భాగస్వా మ్యం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థు లు ప్రపంచ వేదికపై మాట్లాడేలా శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్న పారమిత విద్యాసంస్థలను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జనార్ధన్ రావు, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, ప్రభాకర్ రావు మండల విద్యాధికారి గంగాధర, వివిధ మండలాల విద్యాధికారులు, పారమిత విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఇ.ప్రసాద రావు, టెడ్ క్యురేటర్ కె. హన్మంతరావు, పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వినోదరావు,రాకేశ్ ప్రసాద్, ప్రాచీ, వి.యు.ఎం. ప్రసాద్, టి.యస్.వి.రమణ, ప్రధానోపాధ్యాయుడు గోపీకృష్ణ, వివిధ ప్రభుత్వ పాఠశాలల,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# కోరా జాన్సన్‌లో గణిత దినోత్సవ వేడుకలు



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** డిసెంబర్ 22న గణిత దినోత్సవం సందర్భంగా నగరంలో కోరా జాన్సన్ పాఠశాలలో గణిత దిగ్గజం శ్రీనివాస రామాను జన్ జయంతిని పురస్కరించుకొని ముందస్తు వేడుకలు శనివారం నిర్వహిం చారు. విద్యార్థులు గణ్నితకి సంబంధించిన ఎగ్జిబిట్స్‌ని ప్రదర్శించారు. పాఠశాల చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్ రాంరెడ్డి, సింహాచలం హరిక్రిష్ట, వంగళ సంతోష్‌రెడ్డిలు జ్యోతి ప్రజల్వనతో కార్యక్రమాన్ని ప్రారంబించారు. విద్యార్థులు రక రకాల మాథ్స్ సాల్వింగ్ ప్రాబ్లమ్స్‌ని వివిధ రూపాలలో ప్రదర్శించి చూపరులను ఆకటుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్లు మాట్లాడుతూ ఇలాంటి ప్రదర్శనలని పిల్లల్లో మేధాశక్తిని పెంపొందిస్తాయన్నారు. మాథ్స్ పట్ల మక్కువను కలుగ చేస్తుందని తక్కువ సమయంలో ఎక్కువ ఎగ్జిబిట్స్ నీ చేసిన విద్యార్థులను ప్రోత్సాహం అందించిన తల్లిదండ్రులను అభినందిం చారు. గణిత బోధకులకిషాలువాలు, మెమొంటో, బహుమతులతో సత్కరించారు.

# జాతీయ గణిత దినోత్సవ వేడుకలు



**రామడుగు,ప్రభాత వార్త :** రామడుగు మండలం గుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా శనివారం రోజున జాతీయ గణిత దినోత్సవమును నిర్వహించిన్నట్లు పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు దయాకర్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు మ్యాథమెటిక్స్ మోడల్స్ ను ప్రదర్శించడం జరిగింది. పాఠశాల లో వ్యాసరచన పోటీలు, క్విజ్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. పేరెంట్స్ టీచర్స్ సమావేశంలో విద్యార్థులు రూపొందించిన 40గ ణిత నామునాలను ను తయారు చేసి ప్రదర్శించారు. ఉపాధ్యా యులు విద్యార్థుల యొక్క ప్రగతి, సామర్థం లను వారి తల్లిదండ్రులకు వివరించారు. గణిత ఉపాధ్యాయురాలు కె. మం జుల విద్యార్థులకు గణితం కు సంబందించిన గణిత మేళా, క్విజ్, వ్యాస రచన, వక్తృత్వం, ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు విద్యార్థి దశ న్నుచి గణితం పై పట్టు సాధిస్తే జీవితంలో ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చని తెలిపారు. అన్ని పాఠ్యంశాలకంటే గణితం చాలా ఈజీ అని దీనిపై విద్యార్థులు ప్రత్యేక శ్రద్దను కనబరిస్తే ఈ సబ్జెక్టును మించిన సబ్జెక్ట్ లేదని అన్నారు. పోటిల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యా యులు దయాకర్, ఉపాధ్యాయు లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్, గంజాయికి బానిసైతే జీవితమే చిత్తు

**మానకొండూర్, ప్రభాతవార్త:** డ్రగ్స్, గంజాయి, ధూమపానం వంటి వ్యసనాలకు బానిసైతే జీవితమే చిత్తు అవుతుందని తిమ్మాపూర్ ఎక్సైజ్ ఎస్సైలు భారతి, శ్రీకాంత్ తెలిపారు. శనివారం మండల పరిధిలో ని వెల్ది ప్రభుత్వ హైస్కూల్లో ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల వాడకం వల్ల జరిగే అనర్థాల పై ఎక్సైజ్ ఎస్సైలు విద్యార్థులకు అవగాహన కల్పిం చారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ ఎస్సైలు భారతి, శ్రీకాంత్ మాట్లాడుతూ.. విద్యార్థులు మాదకద్రవ్యాల పట్ల జాగ్రత్త పడాలని, సిగరెట్, పాన్, గంజాయి, మద్యం లాంటి వాటిని ఎవరూ ముట్టకూడదని, ఎవరైనా వాటిని తీసుకురమ్మని, రవాణా చేయమని బలవంతం చేసినా, పాఠశాల కాన్సియస్నెస్ క్లబ్ లోని ప్రధానోపాధ్యాయులకు, సభ్యులకు, 100 కి డయల్ గాని చేసి సమాచారం అందించాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాపెల్లి శ్రీనివాస్, ఉపాధ్యాయులు అంజయ్య, సురేఖ, మజహర్, వీణ, శ్రీనివాస్, శంకరమ్మ, వనిత, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా బాధితులను ఆదుకుంటున్నామని, ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నవారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఎంతో ఊరట లభిస్తుందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం కరీంనగర్ సుడా కార్యాలయంలో లబ్దిదారులకు నరేందర్ రెడ్డి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా వంతు కర్తవ్యంగా అర్హులైన వారికి లబ్ది చేకూరే విధంగా కృషి చేస్తున్నామని చెప్పారు.. ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరిని ఏదో విధంగా ఆదుకుంటున్నామని తెలిపారు. చెక్కులు అందుకున్న వారిలో ఎం. మల్లమ్మ, కోయెడ దేవయ్య, కె. పోచయ్య, జాగిరి తిరుపతి, బక్క శాంతమ్మ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో గుండాటి శ్రీనివాస్ రెడ్డి, కొట్టె ప్రభాకర్, అస్తపురం తిరుమల, మామిడి సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్పీడ్ బ్రేకర్లు నిర్మించాలని తహశీల్దార్ కు వినతి

## బీ ఆర్ ఎస్ పార్టీ ఆశావాహ ఎమ్మెల్సీ అభ్యర్థి పిడిశెట్టి రాజు



**చిగురుమామిడి, ప్రభాతవార్త :** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని బొమ్మనపల్లి గ్రామంలో గత రెండు నెలల్లో రైతులు, యువకులు రోడ్డు ప్రమాదాలకి గురై ఆర్థికంగా, ఆరోగ్య పరంగా నష్ట పోవడం, మరణించడం కూడా జరుగుతుందని, అందులో భాగంగా డిసెంబర్ పదవ తేదిన దరిపల్లి రవికుమార్ అనే యువ రైతును టాటా ఏసీ వాహనం మితిమిరిన వేగంతో వచ్చి ఢీ కొట్టగా మృతి చెందిన విషయం తెలిసిందే అన్నారు. ఈ నెల 19వ, తేదిన బొల్లి మహి అనే విద్యార్థిని ని మిల్క్ వ్యాన్ వెనుక నుండి వచ్చి ఢీ కొట్టగా తీవ్ర గాయలతో హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మరణించినది. ఈ సందర్భంగా శుక్రవారం రోజున మృతుల కుటుంబ సభ్యులను భారత రాష్ట్ర సమితి పార్టీ ఆశా వాహ ఎమ్మెల్సీ అభ్యర్థి పిడిశెట్టి రాజు పరామర్శించి, అనంతరం బొమ్మనపల్లి గ్రామంలో అన్ని రూట్లలో వెళ్లే వివిధ మార్గాలలో రోడ్లపై స్పీడ్ వేగాన్ని నియంత్రించుటకై స్పీడ్ బ్రేకర్లు నిర్మించాలని తహశీల్దార్ కు వినతిపత్రం సమర్పించారు. దీనిపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి ఆర్ అండ్ బీ అధికారుల దృష్టికి తీసుకెళ్లితానని తహశీల్దార్ హామీ ఇవ్వడం జరిగిందని రాజు పేర్కొన్నారు.

# పాఠశాల అభివృద్ధి పనులకు భూమి పూజ



**చిగురుమామిడి, ప్రభాతవార్త:** మండలంలోని కొండాపూర్ గ్రామంలో కాశవాడ పాఠశాల ప్రహరీ గోడ, మూత్రశాలల నిర్మాణానికి శుక్రవారం రోజున భూమి పూజ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి హాజరై, పూజా కార్యక్రమాన్ని పూర్తి చేశారు. ఎన్ ఆర్ ఈజీఏస్ నిధుల కింద రూ, 15 లక్షల వ్యయంతో ప్రహరీ గోడ, మహిళల, పురుషుల మూత్రశాలలు నిర్మించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అనంతరం కంది తిరుపతిరెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటిసారిగా తమ గ్రామానికి వచ్చిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కొండాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు వడియాల సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ వంగర మల్లేశం ఆధ్వర్యంలో తిరుపతిరెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ స్పెషల్ ఆఫీసర్ నిరంజన్ రెడ్డి, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఐరెడ్డి సత్యనారాయణ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఠాగూర్ నరేందర్ సింగ్, నవాబుపేట, సుందరగిరి గ్రామ శాఖ అధ్యక్షులు ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి, ఎనగందుల లక్ష్మణ్, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి షాబుద్దీన్, పంచాయతీ కార్యదర్శి సంపత్, ప్రధానోపాధ్యాయులు బి తిరుపతి, ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ సాంబరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్‌లో గణితోత్సవ్ రామానుజన్‌కు ఘన నివాళి

**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:** శ్రీనివాస రామనుజన్ సేవలు చారిత్రాత్మ కమైనవని, భారత దేశం గర్వించదగ్గ గొప్ప గణిత శాస్త్రజ్ఞలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నరేందర్ రెడ్డి అన్నారు... అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి, ఎస్ఆర్ఆర్ ప్రిన్సిపాల్ కల్వకుంట రామకృష్ణ,ఇతర అతిథు లతో కలిసి శనివారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో అల్ఫోర్స్ గణితోత్సవ్ కార్యక్ర మానికి నిర్వహించారు. శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులందరు శ్రీనివాస రామాను జన్ మార్గదర్శకాలను పాటించి వారి ఆశయ సాధనకై కృషి చేయాలని కోరారు. విద్యార్థులకు తరగతి విషయాలతో పాటు సాంస్క ృతిక అంశాల పట్ల సమగ్రమైన అవగాహన కల్పించా లాన్నరు.అందులో పాల్గొనేలా ప్రోత్సా హాన్ని అందించి సమాజంలో ముందంజలో నిలిపేందుకు కృషి చేయాలని చెప్పారు. ప్రత్యేకంగా ఒత్తిడి నుండి ఉపశమనం పొందడానికై ,సృజనాత్మ కతను పెంపొందించుకోవడానికై వివిధ కళలలో పాల్గొనడం అనివార్యం అని తెలిపారు.సాంస్క



ృతిక అంశాల పట్ల అవగాహన ఉండడం ద్వారా వివిధ పోటీ పరీక్షలలో సైతం విజయాన్ని పొం దడాని మార్గాన్ని సుగుమం చేస్తుందని గుర్తు చేశారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు అత్యుత్తమ గణిత భోదనను అందించడం చాలా హర్షదాయకమని, వారి విధివిధానాలు చాలా గొప్పవని అతిథులు ప్రశంసించారు.అనంతరం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశ గణిత శాస్త్రంలో చిన్నత నం నుండే నూతన ఆవిష్కరణలకు నాంది పలిక ి నటువంటి మహనీయుడు శ్రీనివాస రామానుజన్ గుర్తుచేస్తూ నేటికి వారు ప్రవేశ పెట్టినటువంటి సూత్రాలు,పలు అంశాలు పలు దేశాలలో నేటికి అమలులో ఉండడం వారి కృషికి నిదర్శనం అని చెప్పారు. తల్లిదండ్రులు సైతం వారి పిల్లలకు



ఒత్తిడి నుండి ఉపశమనం కల్పించడానికై రోజువారి ప్రక్రియలో భాగంగా కనీస సమయాన్ని సాంస్క ృతిక కార్యక్రమాలకు కేటాయించాలని తద్వారా వారు ముందంజలో నిలిచేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. రామానుజన్ ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని కొత్త విషయాలను కనుక్కోవాలన్నారు. డిసెంబర్ 15 న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించినటు వంటి అల్ఫోర్స్ మాథ్స్ ఒలంపియాడ్ టెస్ట్ కరీంనగర్ జోన్ విజేతలకు బహుమతులు ప్రధానం చేయడం జరిగిందనీ చెప్పారు. ఈ కార్యక్రమంలో దృమిన్ పాండ్య, ప్రముఖ విద్యావేత్త, వివిధ పాఠశాలల యాజమాన్యాలు, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి పోటీల్లో అల్ఫోర్స్ విద్యార్థి ప్రతిభ



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** హ్యాండ్ బాల్‌కు ప్రపంచ వ్యాప్తం గా గుర్తింపు పొందిందనీ., ఒలింపి క్స్‌లో ప్రత్యేకత కలిగినటువంటి క్రీడా అని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేం దర్ రెడ్డి అన్నారు. శనివారం కరీం నగర్ అల్ఫోర్స్ ఐఐటి అకాడమీ ప్రాం గణంలో జాతీయస్థాయి పోటీల కు తెలంగాణ రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహించినందుకు, విద్యార్థి ప్రతిభ చాటినందుకు ఏర్పాటు చేసినటువంటి అభినందన సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.విద్యార్థులకు విద్యతో పాటు క్రీడ పట్ల ఆసక్తి కనబరిచే విధంగా నిపుణులైన వ్యాయామ అధ్యాపకులచే శిక్షణ ఇప్పిస్తూ వారికి ఇష్టమైన రంగంలో నైపుణ్యం సాధించే విధంగా ప్రోత్సా హం అందించడమే కాకుండా వివిధ స్థాయిలలో నిర్వహింపబడేటటువంటి పోటీలకు సైతం ఎంపిక చేసి అన్ని వనరులను కల్పిస్తున్నామని చెప్పారు. పీ.పార్థు రెడ్డి పంజాబ్ లోని లుధియానాలో నిర్వహించినటువంటి జాతీ యస్థాయి హ్యాండ్ బాల్ పోటీలలో తెలంగాణ జట్టుకు ప్రాతినిధ్యం వహించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు వారు ప్రశంసించా రు.అసమాన ప్రతిభను కనబరిచిన విద్యార్థికి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించి క్రీడా స్ఫూర్తిగా కొనసాగించాలని ఆకాంక్షించారు.

## భగవతి,ఆర్విన్ ట్రీలో ముందస్తు గణిత దినోత్సవం

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** కరీం నగర్ భగవతి , ఆర్విన్ ట్రీ పాఠశా లలలో గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ పుట్టిన రోజును పురస్క రించుకుని గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.పాఠశాలల చైర్మన్ రమణ రావు,కరెస్పాండంట్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో శ్రీనివాస రామానుజన్ చిత్రపటాన్ని పూలమాలలతో అలంకరించి,దీప ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ఆరంభించారు. విద్యార్థులు గణిత విద్వాంసుడు రామానుజన్ ఘనతను చాటుతూ గీతాలాపనతో ఆకట్టుకున్నారు. గణితంలోని సమస్య లను ఎంతో సులువుగా పరిష్కరించే విధానాలను పలువురు విద్యార్థులు చక్కగా వివరించారు. గణితం అంటే భయం లేదని నృత్య గీతాలతో చిన్నారులు చాలా చక్కగా అభినయించారు. రామానుజన్ నంబర్ 2520, 1729 వారి యొక్క జీవి తం,గణితం యొక్క గొప్పతనాన్ని విద్యార్థులు , ఉపాధ్యాయులు చాలా చక్కగా వివరించారు. పాఠశాలల చైర్మన్ రమణ రావు మాట్లాడుతూ గణితం అంటే నిత్య జీవితంలో అడుగడుగునా ఎదురయ్యే ప్రతీ అనుభవం లో ఉంటుందన్నారు. గణితం లేకుండా ఏదీ ఉండదని, దానిని అనుసరించే విధానంలో గణితం యొక్క విజయం దాగి ఉంటుందని తెలియజేశారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు గణిత ఉపాధ్యాయులకు ఆయన అభినందనలు తెలియచేశారు.



## సెయింట్ జోసెఫ్ స్కూల్లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు



**చిగురుమామిడి, ప్రభాతవార్త :** హుస్నాబాద్ పట్టణం లోని స్థానిక సెయింట్ జోసెఫ్ పాఠశాల లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు శనివారం రోజున అత్యంత గణంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి ఆకుల రజిత వెంకన్న , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ క్నేడ లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య , మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీమతి ఐలేని అనిత శ్రీనివాస్, 1వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి నళినీ దేవి రవి, 7వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి చిత్తారి పద్మ రవి, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ యేసు జన్మదిన సందర్భంగా మన మందరం శాంతితో ఉండాలని, అందరితో ఐక్యంగా వుండాలని అన్నారు. గత 25 సంవత్సరాల నుండి సెయింట్ జోసెఫ్స్ హైస్కూల్లో మతాలకు అతీతంగ హుస్నాబాద్ చుట్టుపక్కల గ్రామీణ పిల్లలకు ప్రత్యేకంగా విద్యా సేవలందిస్తు, చాలా మంది పిల్లలు చదువుకొని జీవితంలో బాగా స్థిరపడ్డారు అని అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సాంస్క ృతిక కార్యక్రమాల్లో పాల్గొని ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించారు. విద్యార్థులు యేసు జన్మ వృత్తాంతాన్ని, జీవిత చరిత్ర ను ప్రదర్శించారు. అనంతరం క్రిస్మస్ ముందస్తు వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి అందరికీ పంచారు. స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఇ విజయ్ కుమార్ రెడ్డి మట్లాడుతూ ప్రతి ఒక్కరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న అతిథులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ వేడుకల్లో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ముల్కనూర్ మోడల్ స్కూల్లో గణిత దినోత్సవ వేడుకలు



**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి మండలం ముల్క నూర్ మోడల్ స్కూల్లో శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భం గా శనివారం రోజున జాతీయ గణిత దినోత్సవమును నిర్వహించిన్నట్లు ప్రిన్సిపాల్ హర్జిత్ కౌర్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు మ్యాథమెటిక్స్ మోడల్స్ ను ప్రదర్శించడం జరిగింది. పాఠశాలలో వ్యాసరచన పోటీలు, క్విజ్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. పేరెంట్స్ టీచర్స్ మీట్ ఈ రోజు ఉండడం వలన విద్యార్థులు రూపొందించిన మోడల్స్ ను తల్లిదండ్రులకు వివరించడం జరిగింది. ఉపాధ్యాయులు విద్యార్థుల యొక్క ప్రగతిని యూనిట్ టెస్ట్ త్రీ, ఫార్మేటివ్ అసెస్మెంట్ 3 యొక్క ఫలితాలను వివరించడం జరిగింది. విద్యార్థిను లందరికీ సెల్ఫ్ డిఫెన్స్ చేసుకునే విధంగా కరాటే క్లాసులను ప్రారంభించడం జరిగినది. ఇంటర్నేషనల్ యోగ డే ను పురస్కరించుకొని యోగా కార్యక్రమా లను కూడా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ హర్జిత్ కౌర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## డాక్టర్ ప్రదీప్‌కుమార్‌కు ఫ్రైడ్ ఆఫ్ ది నేషన్ అవార్డు

### గవర్నర్ చేతుల మీదుగా అవార్డు



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** ఆసియా టు డే ఇండియా సంస్థ వైద్యరం గంలో ఉత్తమ అత్యాధు నిక వైద్య సేవలు అందిస్తున్న హాస్పిటల్‌కు ప్రతి సంవత్సరం అందజేసే ఫ్రైడ్ ఆఫ్ ది నేషన్ అవార్డును కరీంనగర్‌లోని శ్రీసా యి లైఫ్‌లైన్ మల్టీస్పెషాలిటి హాస్పిటల్‌కు 2024 సంవత్సరానికిగాను లభిం చింది. ఈ అవార్డుల ప్రధానోత్సవం శనివారం హైదరాబాద్‌లో ఆ సంస్థ నిర్వహించగా శ్రీసాయి లైఫ్‌లైన్ మల్టీస్పెషాలిటి హాస్పిటల్ చైర్మెన్, లాపరోస్కోపిక్ సర్జన్ డాక్టర్ ప్రదీప్‌కుమార్ చిట్టుమల్ల, మాజీ మంత్రి, బీజేపీ నాయకులు ఈటల రాజేందర్, మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు సమక్షంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్‌వర్మ చేతుల మీదుగా అందుకు న్నారు. వైద్యరంగంలో ఆధునిక చికిత్సలని ముఖ్యంగా మినిమల్ ఇన్వాసీవ్ సర్జరీ (లాపరోస్కోపిక్, లేజర్ సర్జరీ) ని మారుమూల ప్రాంతంలోని పేద ప్రజలకు ప్రదీప్‌కుమార్ అందిచడం అభినందనీయమని ఈ సందర్భంగా గవర్నర్ ఆయనను అభినందించారు ఈ కార్యక్రమంలో హాస్పిటల్ ముఖ్య కార్యానిర్వాహణాధికారి డాక్టర్. కంచన్ తదితరులు పాల్గొన్నారు.

## అచీవర్స్‌లో విద్యా వైజ్ఞానిక ప్రదర్శ



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** కరీంనగర్ కోతిరాంపూర్ లోని అచీవర్స్ యాక్టివ్ పాఠశాలలో ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామాను జన్ జయంతిని పురస్కరించుకొని గణిత వారోత్సవాలు నిర్వహించారు. అందులో భాగంగా శనివారం జరిగిన ముగింపు కార్యక్రమంలో విద్యా వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ సి.హెచ్. వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ సి.హెచ్. పల్లవి జ్యోతి ప్రజ్వ లన చేసి కార్యక్రమాన్ని ప్రారం భించారు. అనంతరం విద్యా వైజ్ఞానిక ప్రద ర్శనను తిలకించారు. విద్యార్థు ల ఆవిష్కరణలు చాలా ఆలోచనాత్మకంగా ఉన్నాయని వారు కొనియాడారు. విద్యార్థులు గణిత శాస్త్రంలోని చిక్కులను విడదీసే మెలకువలను, కోణాల రకాలను, ప్రధాన సంఖ్యలు వాటి ఉపయోగా లు, చంద్రయాన్,మిషన మంగళయాన్,సముద్రయాన్ జీవవైవి ధ్యం, పర్యావ రణ పరిరక్షణలను ప్రయోగాత్మకంగా వివరించారు. విద్యార్థులు రామాను జన్ సంఖ్య 1729 ని ప్రదర్శించారు. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం విద్యార్థులలో దాగిఉన్న సృజనాత్మకను వెలికితీసేందుకు ఆవి ష్కార్ నిర్వహిస్తున్నామని తెలియజేశారు. అనంతరం పాఠశాల ప్రిన్సి పాల్ పల్లవి మాట్లాడుతూ నిత్య జీవితంలో సైన్స్ ఒక బాగమని తెలియ జేశా రు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బ్లూబెల్స్‌లో గణిత దినోత్సవ వేడుకలు




**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** కరీంన గర్ హనుమాన్ నగర్ బ్లూబెల్స్ పాఠశాలలో గణిత మేధావి అయిన శ్రీనివాస రామా నుజన్ జయంతిని పురస్కరిం చుకొని శనివారం గణిత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ జంగా సునీత మనోహర్ రెడ్డి కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు..విద్యార్థులందరూ రకరకాల గణితశాస్త్ర నమూనాలను తయారు చేశారు. దాదాపు 300 కు పైగా నమూనాలు విద్యార్థులు ప్రదర్శించారు.వాటి గురించి అందరికీ వివరించారు. ఇటువంటి నమూనాలు విద్యార్థుల స్వతహాగా తయారు చేయడం ద్వారా విద్యార్థులకు గణితం పట్ల భయం పోయి ఆసక్తి పెరుగుతుందన్నారు..గణిత సూత్రాలు, సిద్ధాంతాలు వారికి ఎక్కువ కాలం గుర్తుంటాయని పాఠశాల ప్రిన్సిపల్ వివరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కేటీఆర్ పై పెట్టిన అక్రమ కేసులను వెంటనే తొలగించాలి

**ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్**

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:*

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై పెట్టిన అక్రమ కేసులను వెంటనే తొలగించాలని, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హుజురాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి నివాసంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై గొంతెత్తిన కేటీఆర్ పై కక్షగట్టి కేసులు పెట్టడాన్ని ఖండిస్తున్నామని ఆయన తెలిపారు. ప్రజా సమస్యలపై కొట్లాడే వారిపై కుట్ర పూర్వకంగా కేసులు పెట్టడం ప్రభుత్వానికి సమంజసం కాదన్నారు. మాజీ సీఎం కేసీఆర్ రైతులను రాజులను చేశాడని, ఇప్పటి ప్రభుత్వం అందుకు భిన్నంగా ప్రవర్తిస్తుందన్నారు. లగచర్ల రైతులకు సంకెళ్లు వేయడం సోచనీయమన్నారు. లగచర్ల రైతులు భూములు ఇవ్వమని చెప్పినందుకే కక్షపూరితంగా కేసులు పెట్టి 35 రోజులపాటు జైల్లో పెట్టి ప్రభుత్వం వేదిస్తుందన్నారు. గురుకులాల్లో విషపూరిత ఆహారం వల్ల నిత్యం ఎక్కడో ఒకచోట విద్యార్థులు బలవుతున్నా, ప్రభుత్వం పట్టనట్టుగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఎన్నికల సమయంలో ప్రజలకు ఆరు గ్యారెంటీలు,



420 హామీలు ఇచ్చి ఏడాది పూర్తయిన నెరవేర్చకుండా సంబరాలు ఎందుకు నిర్వహిస్తున్నారని ప్రభుత్వాన్ని ఆయన ప్రశ్నించారు. ప్రజాపాలన సంబరాల పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని అన్నారు. కేటీఆర్ ను అక్రమంగా అరెస్టు చేస్తే రాష్ట్రంలో కాంగ్రెస్ నేతలను ఒక్కరిని కూడా తిరగనియ్యమని శ్రీనివాస్ హెచ్చరించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక శ్రీనివాస్, కౌన్సిలర్లు మారపెల్లి సుశీల, కేసిరెడ్డి లావణ్య, ముక్క రమేష్, మక్కపల్లి కుమార్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంగెం ఐలయ్య, బిఆర్ఎస్ నాయకులు చింత శ్రీనివాస్, తొగరు శివ, సంపంగి రాజేందర్, కుమార్ యాదవ్, రమేష్ యాదవ్, దిల్ శ్రీనివాస్, మోరే మధు, రేణుక తదితరులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త



## ఎంఐఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శికి ఘన సన్మానం

*జమ్మికుంట/హుజురాబాద్,*

ప్రభాతవార్త: కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణంలో ఎంఐఎఫ్ జిల్లా ప్రధాన కార్యదరి ్శగా బాధ్యతలు చేపట్టిన వేల్పుల రత్నం రిటైర్డ్ పిజిహెచ్ఎం ఎంఐఎఫ్ సభ్యులు,



ప్రజా సంఘాల సమక్షంలో దాట్ల ప్రభాకర్ శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా రత్నం మాట్లాడుతూ తనకు ఇంత గొప్ప ఆవకాశం కల్పించినందుకు ఆనందంగా ఉందని, తనకు చేయవల్సిన పనిని గుర్తించి, తన బాధ్యతను మరింత పెంచినందుకు గాను ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఎస్సి సెల్ కన్వీనర్ ఇమ్మడి దయాకర్, మాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రామ్ సారయ్య, కట్కూర్ రాజేందర్, రామ్ రాజేశ్వర్, వేల్పుల ప్రభాకర్, సంధ్యల వెంకన్న, తొగరు స్వామి, ఇమ్మడి వేణు, సిరికొండ సమ్మయ్య, కిషన్‌రెడ్డిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి జన్మదిన వేడుకలు

*కమలాపూర్, ప్రభాత వార్త:*



హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమలాపూర్ బస్టాండ్ జంక్షన్ వద్ద బిఆర్ఎస్ కార్యకర్తలు కేక్ కట్ చేసి కౌశిక్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. వేడుకల్లో భాగంగా స్థానిక ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కౌశిక్ రెడ్డి భవిష్యత్‌లో మరింత ఉన్నత శిఖరాలను సాధించాలని ఆకాంక్షిస్తూ కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ మండలానికి చెందిన బిఆర్ఎస్ యువ నాయకులు ఎండి. దుర్వేష్, మాజీ ఎంపిటిసి వెంకటేశ్వర్లు, పుల్ల శ్రీనివాస్, బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొని తమ నాయకుడి ప్రత్యేక దినోత్సవాన్ని పురస్కరించుకుని వేడుకలు నిర్వహించారు.

## మానవ వికాస వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ నూతన కార్యవర్గం ఎన్నిక

*జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:*

మానవ వికాస వేదిక 20 వసంతాల వేడుకలు హైదరాబాద్ లోని బాటసింగారం, రామోజీ ఫిలిం సిటీ దగ్గర ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి వివిధ రాష్ట్రాల నుండి మేధావులు, వక్తలు హాజరై వారి అమూల్యమైన సందేశాలు అందజేశారు. మానవ వికాస వేదిక 20 సంవత్సరాలుగా చేసినటువంటి కార్యక్రమాలను తెలియజేశారు. మానవ వికాస వేదిక కేంద్ర కమిటీ, రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీల నాయకులు, సభ్యులు మిత్ర సంఘాల నాయకులు, కార్యకర్తలు అనేక మంది వచ్చి 20 వసంతాల వేడుకలను విజయవంతం చేయడం జరిగింది. వేడుకల అనంతరం రాష్ట్ర కమిటీలు, కేంద్ర కమిటీలు, జిల్లా కమిటీలను, మానవ వికాస వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు కేంద్ర కమిటీ అధ్యక్షులు బి. సాంబశివ రావు ఆధ్వర్యంలో ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర నూతన కార్యవర్గ గౌరవ అధ్యక్షుడుగా ఎంఎన్ గుప్తా, అధ్యక్షుడుగా తుమ్మ భాస్కర్, ఉపాధ్యక్షుడుగా కందుల పోచయ్య, ప్రధాన కార్యదర్శిగా రొంటాల బుచ్చయ్య, సహాయ కార్యదర్శిగా పివి దుర్గ ప్రసాద్, కోశాధికారిగా కావలి భీమయ్య, కార్య వర్గ సభ్యులుగా దాసరి రామసా ్వమి, తిపిరిశెట్టి నాగేశ్వర రావులను తె లంగాణ రాష్ట్ర నూతన కమిటీగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. రొంటాల బుచ్చయ్య ఇప్పటికి మూ డుసార్లు రాష్ట్ర ప్రధాన కార్య దర్శిగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది



## మరణించిన చేనేత కుటుంబానికి ఆర్థిక సహాయం

*కమలాపూర్, ప్రభాత వార్త:*

కమలాపూర్ మండలానికి చెందిన చేనేత కార్మికుడు చేనుమల్లి మొ ండయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. వారి కుటుంబాన్ని హు జురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు రూ. 5వేలు, స్వర్గం రవి రూ. 5వేలు మొత్తం రూ.10వేలను అందించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం జాన్సీ రవీందర్ కాంగ్రెస్ నాయకుల ద్వారా కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ సముద్రాల కృష్ణ, మాజీ సర్పంచ్ మాట్ల రవి, విష్ణుదాసు వంశీధర్ రావు, పొడేటి బిక్షపతి, అంకార్ అశోక్, మెండు రమేష్, ఆడెపు శ్రీకాంత్, గూడెపు మొగిలయ్య, చందాసాని లక్ష్మి నారాయణ, ఆకునూరి సాంబయ్య, చిరంజీవి, బాలాజీ, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.



## ఘనంగా మోడల్ స్కూల్ లో గణిత దినోత్సవ వేడుకలు

*వీణవంక, ప్రభాత వార్త:*



వీణవంక మండలం ఘన్ముకుల గ్రామంలోని మోడల్ స్కూల్ లో శనివారం గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగావిద్యార్థినీలకు రంగోలి పోటీలు, విద్యార్థులకు గణితం పై క్విజ్ పోటీలు నిర్వహి ంచారు. పోటీల్లో గెలుపొందినటువంటి విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మోయిజ్ బేగ్, గణిత ఉపాధ్యాయులు కిషన్ దాస్, హలీమాబీ, సందీప్ తో పాటు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## నేడు కందుగులలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

హుజురాబాద్ మండలం కందుగుల గ్రామంలో ఈనెల 22వ తేదీ ఆదివారం జయన్న ఫౌండేషన్ శంకర కంటి ఆసుపత్రిల ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ చైర్మన్ గుడిపాటి జైపాల్ రెడ్డి తెలిపారు. హుజురాబాద్ మండలం తో పాటు పరిసర ప్రాంతాల్లోని గ్రామాల ప్రజలు ఈ ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అవసరమైన వారికి ఉచితంగా నేత్ర శస్త్ర చికిత్సలు కూడా చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## నేడు ఎమ్మెల్సీ బల్మూరి రాక

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

ఆదివారం (నేడు) హుజురాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూరి వెంకట్ రానున్నారని జయన్న ఫౌండేషన్ వ్యవస్థాపకులు గుడిపాటి జయపాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు గుడిపాటి సరిత లు తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని బంధువుల గ్రామంలో జరిగే ఉచిత నేత్ర వైద్య శిబిరంలో ఆయన పాల్గొంటారని, ఇతర కార్యక్రమాల్లో సైతం పాల్గొంటారని వారు తెలిపారు.

## ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

గణిత శాస్త్ర పితామహుడు శ్రీ శ్రీనివాస రామానుజన్ 136 వ జయంతి ఉత్సవాలు శనివారం ముందస్తుగా హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో ఘనంగా జరిగాయి. శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఉన్నత పాఠశాల, జెడ్పి బాలికల పాఠశాల, డిగ్రీ కళాశాల, న్యూ శాతవాహన, టెట్రా హెడ్రాన్, మాంటిస్సోరి, విజ్ఞాన్, ఆదర్శ, న్యూ కాకతీయ, వివేకవర్ధిని, కేరళ, కృష్ణవేణి, ఆల్ఫోర్స్, శ్రీ కాకతీయ తదితర పాఠశాలల్లో శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. విద్యార్థులు గణిత శాస్త్రానికి సంబంధించిన అనేక ఎగ్జిబిట్లను ప్రదర్శించారు. జడ్పీ బాలికల పాఠశాలలో బాలికలు ముగ్గుల ద్వారా గణితం నేర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ అంశాల్లో పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. శ్రీనివాస రామానుజన్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని గణిత శాస్త్రంలో ముందుకు సాగాలని విద్యార్థులకు పలువురు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఆంజనేయరావు, తిరుమల, శోభారాణి, వెంకటేశ్వర్లు రాజ్ కుమార్, ప్రసాద్, రవీందర్ రెడ్డి, గీతా షాజు, విన్సెంట్, కోటేశ్వర్, నారాయణ రెడ్డి, సంగీత, సందీప్, జితేందర్ రెడ్డి, సుహాసిని, వాసుదేవ రావు, తులసి దాసు, విజేందర్ రెడ్డి, మురళి మోహన్, రమణ, ఆసియా, శ్రీలత, రోజా రాణి, ఈశ్వర్ రెడ్డి, అర్చన, విజయ, మారుతి ప్రసాద్, శ్రీనివాస్, రాములు, జమునరాణి, అనూష తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

*వీణవంక, ప్రభాత వార్త:*

వీణవంక మండల కేంద్రంలో శనివారం అసెంబ్లీ టైగర్, ప్రజా గొంతుక హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి 40వ జన్మదిన వేడుకలు మండల బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. అనంతరం సింగిల్ విండో చైర్మన్ మావురపు విజయ విజయ భాస్కర్ రెడ్డి, ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, మాజీ జెడ్పీటీసీ వనమాల సాధవ రెడ్డి, వైస్ ఎంపిపి రాయిశెట్టి లత శ్రీనివాస్, మాజీ సర్పంచ్ నీల కుమార్ లు మాట్లాడుతూ.... వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని, ఆ సర్కారులో మంత్రి కాబోతున్నాడని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు భాను చందర్, తాళ్లపల్లి మహేష్, ఐలు కొమురయ్య, విండో డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సంజీవ రెడ్డి, తిరుపతి గౌడ్, యాసిన్, వొరెం మధు, శ్రీకాంత్, ప్రశాంత్ తో పాటు పాల్గొన్నారు.

# రెండవ రోజు కొనసాగిన రిలే నిరాహార దీక్షలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలను అమలు పరచాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో టిబిజికెఎస్ కార్యాలయం ఆవరణలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారం 2వ రోజు కొనసాగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా పాలన కాదు పోలీసు పాలన కొనసాగుతుందని అన్నారు. ప్రశ్నిస్తే కేసులు, నిలదీస్తే అరెస్టులు చేస్తున్నారని అన్నారు. బిఆర్ఎస్‌ను, కెటిఆర్‌ను బదునాం చేయాలన్న లక్ష్యంగా రాజకీయ కక్షతో కెటిఆర్‌పై అక్రమ కేసులు బనాయించారని అన్నారు. లగచర్లలో రైతులు భూములు ఇవ్వనందుకు వారిపై కేసులు పెట్టి అనారోగ్యంతో ఉన్న రైతులకు సైతం సంకెళ్లు వేసింది రేవంత్ సర్కారని అన్నారు. కెటిఆర్‌పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కెటిఆర్‌పై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేసే దాకా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు సాగుతాయని హెచ్చరించారు. రాబోయే కాలంలో ప్రజలే రేవంత్ సర్కారుకు తగిన శాస్తి చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి ఆముల నారాయణ, కార్పొరేటర్లు, నాయకులు కుమ్మరి శ్రీనివాస్, మూల విజయారెడ్డి, గోపు అయిలయ్య యాదవ్, నూతి తిరుపతి, రాకం వేణు, మేడి సదయ్య, జిట్టవేన ప్రశాంత్, సింహాచలం రత్నాకర్, బొడ్డుపల్లి శ్రీనివాస్, జక్కుల తిరుపతి, పోషం, కోల సంతోష్, అడప శ్రీనివాస్ తదితరులున్నారు.

---

# ఎఐటియుసిని విమర్శించడం సరికాదు

**- సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్ర.కా కొరిమి రాజ్‌కుమార్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణికి రావాల్సిన 33వేల కోట్ల రూపాయల బకాయిలు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఇప్పించాలని గుర్తింపు సంఘం సింగరేని కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి)పై ప్రాతినిధ్య సంఘం ఐఎన్‌టియుసి విమర్శలు చేయడం సరికాదని యూనియన్ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్, ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషంలు అన్నారు. జిడికె 11వ గనిలో శనివారం జరిగిన యూనియన్ గేట్ మీటింగ్‌లో వారు మాట్లాడారు. గత పది సంవత్సరాలు ఐఎన్‌టియుసి యూనియన్ సింగరేణిలో ఎక్కడ ఉందని వారు ప్రశ్నించారు. కోల్‌బెల్ట్ ప్రాంతంలో సిపిఐ, ఎఐటియుసి మద్దతుతో గెలిచి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అండ చూసుకొని నేడు సింగరేణిలో కార్మికులను మభ్య పెడుతూ గుర్తింపు సంఘం ఎఐటియుసిపై ఐఎన్‌టియుసి విమర్శలు చేయడం మానుకోవాలని అన్నారు. ఎంఎండిఆర్ చట్టం వల్ల కొత్త మైన్స్ రావడం లేదని, కొత్త మైన్స్ వస్తేనే సింగరేణి భవిష్యత్‌లో మనుగడ కొనసాగిస్తుందని అన్నారు. ఎఐటియుసి ఇచ్చిన హామీల కోసం నిరంతరం పోరాడుతుందని అన్నారు. కొన్ని యూనియన్‌ల చిల్లర్ల మల్లర మాటలతో కార్మికులను అయోమయానికి గురి చేస్తున్నాయని, కార్మికులు వాటిని నమ్మవద్దని అన్నారు. సింగరేణిలో ఎఐటియుసితోనే కార్మిక హక్కులు సాధించబడుతాయని, సమస్యలు పరిష్కారమవుతాయని, అధికారం ఉన్న, లేకున్న కార్మికుల వెన్నంటే ఉండే ఏకైక సంఘం ఎఐటియుసి అని అన్నారు. నాయకులు రంగు శ్రీను, సిద్ధమల్ల రాజు, నాయిని శంకర్, గొడిశెల నరేష్, మానాల శ్రీనివాస్, చెప్యాల భాస్కర్, గడ్డం బాలు, తాళ్ళపల్లి శ్రీనివాస్ ఈ సమావేశంలో పాల్గొన్నారు.

---

## గర్భిణీకి పౌష్టికాహారం

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖని ఇంద్ర నగర్‌కు చెందిన గర్భిణీ లాస్యకు నీడ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు పల్లెర్ల రమేష్ గౌడ్ దాత యూనియన్ బ్యాంక్ ఉద్యోగి ఎస్.కరణ్ సహకారంతో 4వ నెల పౌష్టికాహారాన్ని శనివారం అందజేశారు. గర్భిణీ లాస్య పేదరికం కారణంగా అంగన్‌వాడీ కేంద్రం నుంచి వచ్చే పాలు, గుడ్లు తప్ప వేరే పౌష్టికాహారం తినలేని పరిస్థితిలో ఉండగా, విషయం తెలుసుకున్న నీడ స్వచ్ఛంద సంస్థ లాస్య డెలివరీ అయ్యే వరకు ప్రతి నెల పోషకాహారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నీడ స్వచ్ఛంద సంస్థ సభ్యుడు ఎలిగేటి సాయి ప్రకాష్ తదితరులున్నారు.

## సిఐటియు నాయకుల ముందస్తు అరెస్ట్

గోదావరిఖని, ప్రభాతవార్త.




మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు నెలకు రూ.26వేలు కనీస వేతనం చెల్లించాలని, ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని సిఐటియు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఛలో ఇందిరా పార్క్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో గోదావరిఖనిలో సిఐటియు జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి, రామగుండం మున్సిపల్ యూనియన్ గౌరవ అధ్యక్షులు వై.యాకయ్యలతోపాటు నాయకులను, కార్మికులకు పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు వచ్చి హామీలను అమలు చేయాలని డిమాండ్ చేయడం తప్పా అని ప్రశ్నించారు. ప్రజా పాలనలో హక్కుల అడగకూడదా అని ప్రశ్నించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం కార్మికులపై, నాయకులపై ఈ విధమైన అక్రమ అరెస్టులు, నిర్బంధాలు ప్రయోగిసే ఏం జరిగిందో కాంగ్రెస్‌కు బాగా తెలుసునని అన్నారు. అయినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం అదేవిధానాలను అనుసరిస్తే గత ప్రభుత్వానికి పట్టిన గతే పడుతుందని, అది కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే కోరి తెచ్చుకుంటుందని అన్నారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాలను నిలువరించాలనుకోవడం మూర్ఖత్వమని అన్నారు. బేషరతుగా అరెస్ట్ చేసిన వారిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## వైద్య విద్యార్థికి ఆర్థిక సహాయం

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం నియోజక వర్గ పరిధిలోని నిరుపేద ఎంబిబిఎస్ విద్యార్థి మేకల డార్విన్‌కు విహెచ్ఆర్ ఫౌండేషన్ ఫౌండర్ వ్యాళ్ల హరీష్‌రెడ్డి తన కుమారుని జన్మదిన సందర్భంగా రూ.36వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వైద్య విద్యార్థి డార్విక్‌కు గడిచిన రెండు సంవత్సరాల కాలంగా ప్రతి సంవత్సరం ఖర్చుల నిమిత్తం రూ.36వేలను విహెచ్ఆర్ ఫౌండేషన్ ద్వారా అందిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం విహెచ్ఆర్ ఫౌండేషన్ ఫౌండర్ వ్యాళ్ల హరీష్ రెడ్డి తన తండ్రి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వ్యాళ్ల రామిరెడ్డి చేతుల మీదుగా ఈ ఆర్థిక సహాయాన్ని అందించారు. మూడు సంవత్సరాల వైద్యను పూర్తి చేసుకొని నాలుగో సంవత్సరంలోకి అడుగు పెడుతున్న డార్విన్‌కు ఈ సందర్భంగా హరీస్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. విజయవంతంగా తన వైద్య విద్యను పూర్తి చేసి పుట్టిన ప్రాంతానికి, పేదలకు వైద్యాన్ని అందించే విధంగా ముందుకు వెళ్లాలని సూచించారు.

## ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు

సుల్తానాబాద్ ప్రభాతవార్త:

శ్రీనివాస రామానుజం జయంతిని పురస్కరించుకొని మండలంలోని దుబ్బపల్లి లోని మైనారిటీ గురుకుల పాఠశాల కళాశాలలో జాతీయ గణిత దినోత్సవ వేడుకలను ప్రిన్సిపాల్ పోరండ్ల చంద్రమోహన్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కరీంనగర్ జిల్లా మైనారిటీ గురుకులాల సమన్వయ అధికారి సురేష్, అకాడమిక్ కోఆర్డినేటర్ మహమ్మద్ మీరాజ్ హాజరై మాట్లాడుతూ గణిత శాస్త్రనికి శ్రీనివాస రామానుజం చేసిన కృషిని కొనియాడుతూ విద్యార్థులు గణితం పై పట్టు సాధించాలని, భవిషత్తులో అన్ని పోటీ పరీక్షల్లో గణితమే ముఖ్య భూమిక పోషిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారుచేసిన గణిత ప్రాజెక్టులను చూసి, విద్యార్థులను, గణిత ఉపాధ్యాయులను అభినందించారు. ప్రిన్సిపాల్ చంద్రమోహన్ మాట్లాడుతూ విద్యార్థులు గణితం పట్ల భయాన్ని విడిచిపెట్టాలని, గణితన్ని ఇష్టపడి చదువాలని, మన దైనందిన జీవితంలో గణితం చాలా ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పోరండ్ల చంద్రమోహన్, గణిత ఉపాధ్యాయులు నవనీత్ రెడ్డి, గుర్రం శ్రీకాంత్, నవతా రాణి, డిప్యూటీ వార్డెన్ ఉస్మాన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

---

# పెద్దపల్లి వార్త



## ప్రభావిత గ్రామాల సంక్షేమానికి సింగరేణి కృషి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతే కాకుండా పరిసర, ప్రభావిత గ్రామాల్లో మౌలిక వసతులు సమకూర్చడానికి, ప్రజల సంక్షేమానికి ముందుంటుందని ఆర్జీ 2 ఎస్ఓటూజిఎం ఎం.రాముడు అన్నారు. వకీలుపల్లి గనికి సంబంధించి రేమేడియేషన్ మేషర్స్ కింద న్యూమారేడుపాక గ్రామంలో సింగరేణి ఆర్జీ 2 యాజమాన్యం ఆధ్వర్యంలోశనివారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా ఎస్ఓటూజిఎం ఎం.రాముడు హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. గ్రామ ప్రజలు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు సింగరేణి వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ తాళ్ల అమృతమ్మ, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ శ్యాంసన్, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, సెక్టార్ 3 డిస్పెన్సరీ సూపరింటెండెంట్ డాక్టర్ మహిపాల్, పర్యావరణ అధికారి వేణు, డాక్టర్ సాహితి, తాళ్ల రాజయ్య, ప్యారా మెడికల్ సిబ్బంది, గ్రామస్తులున్నారు.

## సమస్యలపై టాస్కా నాయకుల వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త.

మేడ్చల్-మల్కాజిగిరి మున్సిపల్ పరిధిలోని కొర్రెముల సుప్రభాత్ వెంచర్ వన్ టౌన్ షిప్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని పోచారం మున్సిపల్ చైర్ చైర్మన్ కొండల్ రెడ్డికి తెలంగాణ స్టేట్ ఆల్ సీనియర్ సిటిజన్స అసోసియేషన్ (టాస్కా) కొర్రెముల యూనిట్ అధ్యక్షుడు బంగారి రాజయ్య, ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ ఆధ్వర్యంలో శనివారం వినతి పత్రాన్ని సమర్పించారు. ఇందుకు పోచారం మున్సిపల్ చైర్మన్ బి.కొండల్ రెడ్డి సానుకూలంగా స్పందించి, త్వరలో సమస్యలు పరిష్కరిస్తామని హామీ చ్చినట్లు తెలిపారు. వినతి పత్రం సమర్పించిన వారిలో కాలనీ వెల్ఫేర్ అధ్యక్షులు బంగారి రాజయ్య, కార్యదర్శి శనీశ్వర బహదూర్, సింగరేణి రిటైర్డు ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాదవ్, కాలనీవాసులు మన్యం, సురేందర్ రెడ్డి, ఎం.రాజనర్సు, కొట్టె మల్లయ్య, లక్ష్మినారాయణ, చుక్కల నర్సయ్య, ప్రతాప్‌సింగ్, సర్జిత్ సింగ్, బంగారి మల్లయ్య, వెంకట్ రెడ్డి తదితరులున్నారు.

## రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు ఐపీఎస్ విద్యార్థులు

సుల్తానాబాద్ ప్రభాతవార్త:

టేబుల్ టెన్నిస్ క్రీడల్లో సుల్తానాబాద్ ఇండియన్ పబ్లిక్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చి సత్తా చాటారు. పెద్దపల్లి జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన టేబుల్ టెన్నిస్ పోటీలలో మెన్, ఉమెన్,అండర్ బాల బాలికల విభాగంలో మొదటి స్థానాలు సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. పాఠశాల కరస్పాండెంట్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపాల్ కృష్ణ ప్రియా విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలలో ఆసక్తి కనబరిచి రాణించాలని, వ్యాయామ ఉపాధ్యాయులకు ఇస్తున్న ప్రోత్సాహంతో, విద్యార్థుల నైపుణ్యాన్ని వెలికితీస్తూ విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపిక రావడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం, ఇక్బాల్, శివ, సతీష్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## హరికిషన్ ఇప్పనపల్లి బాలుర ఉన్నత పాఠశాలలో ఆహారోత్సవం

చొప్పదండి ప్రభాతవార్త

పట్టణములోని హరికిషన్ ఇప్పనపల్లి బాలుర ఉన్నత పాఠశాలలో తెలంగాణ పోషణ ఆహారోత్సవం ఘనంగా నిర్వహించారుఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి ఇప్పనపల్లి సాంబయ్య అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి పిటిఎం సమావేశానికి తల్లిదండ్రులు తక్కువ హాజరగుచున్నారని విధిగా తల్లిదండ్రులు తప్పకుండా హాజరుకావాలని హాజరైతేనే విద్యార్థుల ప్రగతి, ఉపాధ్యాయుల బోధన, పాఠశాలలో నిర్వహించే కార్యక్రమాలు తెలుస్తాయని అన్నారు. మాజీ జడ్పిటిసిఇప్పనపల్లి సాంబయ్య మాట్లాడుతూ పిల్లల్ని గారాబంగా కాకుండా బాధ్యతగా పెంచాలన్నారు. ఫోన్ అందుబాటులో లేకుండా చెడు స్నేహితులకు దూరంగా ఉంచాలన్నారు. తర్వాత తల్లిదండ్రులు ఉపాధ్యాయులు తెచ్చిన ఆహార పదార్థాలను ప్రదర్శించడం జరిగింది. ఇందులో



పోషక విలువలు కలిగిన నువ్వుల లడ్డు, కూరగాయలు పళ్ళతో చేసిన సలాడ్, ఉడికించిన బొబ్బర్లు, శనిగలు, కందగడ్డ మొదలగు ఆహార పదార్థాలు ప్రదర్శించి విద్యార్థులకు అందించడం జరిగింది. ఈసమావేశంలో ఉపాధ్యాయులు శ్రీధర్ రెడ్డి, జలపతి, జలీల్, పద్మ, పుష్పలత, సత్య నారాయణ, శారద, సుధారాణి, షరీఫ్ పాషా, వీరెందర్, శారద, సమత తదితరులు పాల్గొన్నారు. సమావేశ అనంతరం తల్లిదండ్రులు మధ్యాహ్న భోజనం రుచి చూసి సంతృప్తిని వ్యక్తం చేసినారు.




## అంబేద్కర్ ని అవమానించిన అమిత్ షా క్షమాపణ చెప్పాలి

జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శంకర్

**మల్యాల, ప్రభాత వార్త** అంబేద్కర్ రచించిన రాజ్యాంగం పై ప్రమాణం చేసి మంత్రి పదవిలో కొనసాగుతున్న కేంద్ర మంత్రి అమిత్ షా అంబేద్కర్ పట్ల అవమాన పరచడం అమిత్ షా చరిత్రహీనుడిగా మిగిలిపోతాడని జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం శంకర్ అన్నారు, శనివారం మల్యాల మండల కేంద్రంలోని బ్లాక్ చౌరస్తా వద్ద గల అంబేద్కర్ విగ్రహం ముందు ముత్యం శంకర్ ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేశారు, అంబేద్కర్ పట్ల అవమానకర వ్యాఖ్యలు చేసిన అమిత్ షా వెంటనే దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు,



కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు నేరెళ్ల సతీష్ రెడ్డి, శనిగరపు తిరుపతి, సంజీవ్, శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ కి చెందిన ఆనంద రెడ్డి, ఆది రెడ్డి ,లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, అనిల్ ,వినయ్, గంగాధర్, మురళి, ప్రసాద్ పలువురు నాయకులు పాల్గొన్నారు

## ట్రాఫిక్ సమస్యను తీర్చిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

గంగాధర.. ప్రభాతవార్త



నాలుగు మండలాలకు ప్రధాన కూడలిగా ఉన్న గంగాధర మండలం మధురానగర్ చౌరస్తాలో ట్రాఫిక్ అస్తవ్యస్తంగా మారి చౌరస్తాకు వచ్చినవాళ్ళ ఇబ్బంది పడుతున్నారు ట్రాఫిక్ ఇబ్బందులను గురించి పలు పత్రికల్లో కథనాలు ప్రచురితమైనా దీంతో స్పందించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మధురానగర్ చౌరస్తాలో ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని సిపి అభిషేక్ మహంతితో ఫోనులో మాట్లాడారు. చౌరస్తాలో ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేకంగా పోలీస్ కానిస్టేబుల్ను ఏర్పాటు చేస్తామని సీపీ ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు. ఇందులో భాగంగా గత నాలుగు రోజులుగా గంగాధర చౌరస్తాలో ట్రాఫిక్ పోలీస్ కానిస్టేబుల్ ని ఏర్పాటు చేసి నియంత్రిస్తున్నారు. అంతేకాకుండా పోలీసు సిబ్బంది, పంచాయతీ సిబ్బంది కలిసి చౌరస్తాలో రోడ్డు పక్కన ఆక్రమనలను తొలగించారు. చౌరస్తాలో ట్రాఫిక్ సమస్యను తీర్చిన లీలితి మేడిపల్లి సత్యం కు కృతజ్ఞతలు తెలిపారు.

## క్రీడలపై ఆసక్తిని పెంచుకోవాలి ఎంఈఓ శ్రీనివాస దీక్షితులు

**చొప్పదండి ప్రభాతవార్త** విద్యార్థులు క్రీడలపై ఆసక్తిని పెంచుకుంటే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస దీక్షితులు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ నిమ్మల సుధాకర్ అన్నారు ఈ మేరకు ఆదర్శ పాఠశాలలో నెహ్రూ యువ కేంద్రం నవతరం యూత్ క్లబ్ సైట్ ఆధ్వర్యంలో



ఏర్పాటుచేసిన క్రీడా పోటీలను వారు ప్రారంభించి మాట్లాడారు క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని సూచించారు గ్రామీణ విద్యార్థులు క్రీడా రంగాలలో రాణించి రాష్ట్ర జాతీయ స్థాయికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు ప్రభుత్వం కూడా క్రీడలను ప్రోత్సహించేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు ఈ సందర్భంగా విద్యార్థులకు కోకో కబడ్డీ వాలీబాల్ పోటీలను నిర్వహించారు గెలిచిన విజేతలకు మెంబర్స్ సర్టిఫికెట్లను మెడల్స్ ను ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్రం వాలెంటర్ చల్ల అనుష్ నవతరం యూత్ క్లబ్ అధ్యక్షులు సాయి గణేష్ వాలంటర్లు ఆకాష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి సింగిల్ విండో ఆర్థిక చేయూత

చొప్పదండి ప్రభాతవార్త



మండల పరిధిలోని చాకుంటా గ్రామానికి చెందిన చొప్పదండి ప్రాథమిక సహకార సంఘం సభ్యులు సాయిళ్ళ కొమురయ్య ఇటీవల కాలంలో మృతి చెందగా ఆ కుటుంబానికి సింగిల్ విండో ఆర్థిక చేతను అందించింది ఈ మేరకు సింగిల్ విండోఛైర్మన్ వెల్మమల్లారెడ్డి మృతిని కుటుంబానికి 15 వేలనగదును అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘ సభ్యులు ఎవరైనా మృతి చెందుతే సంఘము నుండి వారికి ఆర్థిక చేయూతను అందిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్లు లంబు రాజిరెడ్డి సొసైటీ ముఖ్య కార్య నిర్వహణాధికారి కళ్లెం తిరుపతిరెడ్డి పలువు రైతులు పాల్గొన్నారు.

## మల్యాల ఆల్ఫోర్స్ లో ముందస్తు జాతీయ గణిత దినోత్సవం

**మల్యాల, ప్రభాతవార్త** మల్యాల క్రాస్ రోడ్డు వద్ద గల ఆల్ఫోర్స్ పాఠశాలలో శనివారం ముందస్తు జాతీయ గణిత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వ హించారు, ఈ సందర్భంగా శ్రీ శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా పుష్పాంజలి ఘటించారు, అనంతరం పాఠశాల నిర్వాహకులు మాటా డుతూ, గణిత శాస్త్రంలో మహనీయుడైన రామానుజన్ గణిత శాస్త్రానికి గుర్తింపు



తీసుకువచ్చారని, ఆయ నస్ఫూర్తిగా ప్రతి విద్యార్థి గణిత శాస్త్రంలో పట్టు సాధించి, విజయ అవకాశాలు సాధించాలని అన్నారు, అనంతరం గణిత శాస్త్ర ఉపాధ్యాయులను సన్మానించి, విద్యార్థుల ఆధ్వర్యంలో పలు గణిత శాస్త్ర విజ్ఞాన ప్రదర్శనలు నిర్వహించారు, కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## గీర్వాణి పాఠశాలలో ధ్యాన దినోత్సవం

చొప్పదండి ప్రభాతవార్త

పట్టణంలోని గీర్వాణి విద్యాలయంలో అంతర్జాతీయ ప్రథమ ధ్యానదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా చైర్మన్ కొండ గంగయ్య మాట్లాడుతూ ధ్యానం అనేది చికాకుగా ఉన్న మనసును శాంతపరిచి మీలో దాగి ఉన్నా అనంతమైన శక్తి మూలాన్ని గుర్తించడంలో సహాయపడే ఒక నైపుణ్యం వంటిదని, ధ్యానం చేయడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి, రోగనిరోధక శక్తిని పెంచుతుందని ధ్యానం అనేది మతము కాదు .దీక్ష పట్టుదల సంకల్పం, లక్ష్యసాధన గల నవ సమాజ నిర్మాణానికి ధ్యానం కూడా ఒక వారధి అవుతుందని అన్నారు మనసా ,వాచా, కర్మణా త్రికరణ శుద్ధిగా మనసు ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అందుర్తి లత పాఠశాల కోఆర్డినేటర్స్ కోడూరి నాగరాజు సిరిపురం శ్రీనివాస్ ఉపాధ్యాయులు సుమలత, సిరి చందన, కీర్తి ప్రియ, అక్షయ, హైమావతి, సంజన, అనూష యోగ మాస్టర్ సత్తినేని శ్రీనివాస్ గారు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.



## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ గణిత దినోత్సవ వేడుకలు..

**చొప్పదండి ప్రభాతవార్త**

పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ గణితశాస్త్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో గణిత అధ్యాపకులు ఏ ఐలయ్య మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ జయంతి 22 డిసెంబర్ ను పురస్కరించుకుని



జాతీయ గణిత దినోత్సవంగా ప్రతి సంవత్సరం నిర్వహించుకోవడం జరుగుతుంది అని తెలియజేశారు ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు గణితశాస్త్రంలోని మెలకువలను తెలియజేశారు కళాశాల ప్రిన్సిపల్ గారు మాట్లాడుతూ విద్యార్థులందరూ గణితాన్ని నేర్చుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఏ శరత్ బాబు గారు మరియు గణిత అధ్యాపకుడు ఐలయ్య , శరత్ చంద్ర ప్రకాష్, శ్రీధర్ , మనోహర్ ,రాజశేఖర్ భరణి, శ్రీనివాస్ ,రాజేందర్రెడ్డి, కొండయ్య, రాజమౌళి ,అనిత, హారిక , ప్రవీణ్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ముగిసిన జిల్లా స్థాయి టేబుల్ టెన్నిస్ ఎంపిక పోటీలు

**మల్యాల, ప్రభాతవార్త** మల్యాల క్రాస్ రోడ్డు లోని ఎన్ ఎస్ వి ఆల్ఫోర్ స్కూల్ లో శనివారం జిల్లా స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు జగిత్యాల జిల్లాలోని 60 మంది విద్యార్థులు వివిధ పాఠశాల నుండి హాజరు కాగా,



ముఖ్య అతిథిగా హాజరైన కరాటే అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ,జూడో అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రిపెల్లి శ్రీనివాస్ ఎంపికైన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. గెలుపొందిన క్రీడాకారులు ఈనెల ఈ చివరి వారంలో హైదరాబాద్ లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.ఈ కార్యక్రమం లో టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు అశోక్, సెక్రెటరీ పోడేటి శ్రీకాంత్, పి ఈ టి లు బి మహేష్,నరేష్, పి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలి

చందుర్తి డిసెంబర్ 21 ప్రభాతవార్త



కళాశాలలో పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ లను విడుదల చేయాలని ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ అన్నారు. చందుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విద్యార్థులకు గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ లను విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అదేవిధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని అన్నారు. చందుర్తి జూనియర్ కళాశాలకు వెళ్లడానికి రోడ్డు సౌకర్యం సరిగా లేదని ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ భూమి పూజ చేసి మూడు నాలుగు నెలలు గడుస్తున్న ఇప్పటి వరకు ప్రారంభం కాలేదని, వెంటనే రోడ్డు పనుల ప్రారంభించాలన్నారు. అదేవిధంగా కళాశాల చుట్టూ ప్రహరీ గోడ లేకపోవడం వల్ల ఇబ్బంది అవుతుందని చుట్టూ పంట పొలాలు ఉండడం ద్వారా ఏవైనా విషపురుగులు కళాశాలలోకి వచ్చే ప్రమాదం ఉందని వెంటనే ప్రహరీ కూడా నిర్మాణానికి తగిన నిధులు కేటాయించాలని అన్నారు. విద్యార్థులకు కళాశాలలో తాగడానికి ఆర్ఓఆర్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని అన్నారు. అనంతరం విద్యార్థులతో కళాశాల నూతన కమిటీ ఎన్నుకున్నారు అధ్యక్షుడిగా నిఖిల్, కార్యదర్శిగా అభిషేక్, ఉపాధ్యక్షులుగా శ్రీనిత్, నిఖిల్, ఇర్ఫాన్, సహాయ కార్యదర్శిగా అఖిల్, మణిదీపక్ పరమేష్, గణేశ్ , మహిళా కన్వీనర్ గా వైష్ణవి ,కో కన్వీనర్ గా శృతిక, జాయింట్ కన్వీనర్ గా గ్రీష్మ, భార్గవి లు ఎన్నికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సమాల్ల సాయి భరత్, కడారి శివ తదితరులు పాల్గొన్నారు.

## ధ్యానం వల్ల మానసిక ప్రశాంతత పెంపొందుతుంది

వేములవాడ రూరల్:

ఐఎంఏ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎన్ శ్రీనివాస్ఐఎంఏ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ ధ్యాన దినోత్సవ వేడుకలు ధ్యానం వల్ల మానసిక ప్రశాంతతో పాటు శారీరక దృఢత్వం పెంపొందుతుందని ఐఎంఏ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగమల్ల శ్రీనివాస్ అన్నారు ప్రపంచ ధ్యాన దినోత్సవం సందర్భంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్వర్యంలో హార్ట్ఫుల్ నేస్ శ్రీ రామచంద్ర మిషన్ సహకారంతో శనివారం ధ్యాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ధ్యానం వల్ల కలగే లాభాలను వివరిస్తూ ను దీనిని దినచర్యగా అలవాటు చేసుకోవాలని సూచించారు. ధ్యానం వల్ల మానసిక ప్రశాంతత పెంపొందుతూ అని అన్నారు. అనంతరం సిరిసిల్ల శ్రీరామ చంద్ర మిషన్ సంస్థ ఇంచార్జ్ కోడం సతీష్ ధ్యాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యకమంలో జిల్లా ఐఎంఏ కార్యదర్శి డాక్టర్ అభినయ్, ఉమెన్స్ వింగ్ చైర్మన్ డాక్టర్ లీలా శిరీష, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు డాక్టర్ శోభారాణి, డాక్టర్ నాగమల్ల పద్మలత, డాక్టర్ లు నల్లా మధు ,చికోటి సంతోష్ కుమార్, యాదగిరి గౌడ్, మురళి, రాజేందర్ , సురేంద్రబాబు, అనిత, మానేరు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు చింతోజు భాస్కర్ తో పాటు రామచంద్ర మిషన్ సభ్యులు పాల్గొన్నారు

## వైభవంగా అయ్యప్పస్వామి పడిపూజ

రుద్రంగి ప్రభాతవార్త:



రుద్రంగి మండల కేంద్రంలో అయ్యప్ప స్వామి పడిపూజ శనివారం వైభవంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో పడిపూజను గురుస్వామి శ్రీ చక్రవర్తుల పురుశోత్తమ చారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గణపతి, సుబ్రహ్మ ణ్యస్వామి, అయ్యప్ప స్వాములకు ప్రత్యేక మండపాలలో ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. స్వామివారి ఉత్సవ విగ్రహానికి పంచామృతాలు, పండ్ల రసాలు, సుగం ధద్రవ్యాలతో అభిషేకం చేశారు. అష్టాదశ కలశాలతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్పస్వామి పడిపూజ కార్యక్రమానికి మాజీ జడ్పీటీసీ గ ట్లమీనయ్య, మాజీ సర్పంచ్ తర్రె ప్రభలత, మాజీ ఎంపీటీసీ మంచె లావణ్యలు హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దాదాపు 50 మంది అయ్యప్ప మాలాధారణ భక్తులు స్వామియే శరణ అయ్యప్ప గోషణ ప్రాంగణం మారుమోగింది. ఈ సందర్భంగా అయ్యప్పస్వామి పడిపూజకు హాజరైన భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయ కులు తర్రె మనోహర్, మంచె రాజేశం, మాడిశెట్టి ఆనందం, ఎర్రం గంగ నర్సయ్య, గడ్డం శ్రీనివాస్, మాడిశెట్టి అభిలాష్ తో పాటు పాల్గొన్నారు.

## ఎన్గల్ జిల్లా పరిషత్ పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్

చందుర్తి,డిసెంబర్ 21 ప్రభాతవార్త



చందుర్తి మండలం ఎన్గల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులు స్వయంగా తయారు చేసిన పోషక విలువలతో కూడిన ఫుడ్ ఐటమ్స్ ప్రదర్శించారు. అనంతరం గణిత దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాసరచన, డ్రాయింగ్, ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు, ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సునీతారాణి, గుర్రం కృష్ణా రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ దర్ర గోదావరి, సలహాదారులు గడ్డం దేవయ్య,కుసుంబ మధు,ఉపాధ్యాయులు నరేందర్,లక్ష్మినారాయణ, కృష్ణచైతన్య, సుస్మిత, ఉదయ్ భాస్కర్, కవిత, చైతన్య, తల్లిదండ్రులు ఉన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చల్మెడ

రుద్రంగి ప్రభాతవార్త:



రుద్రంగి మండల కేంద్రంలో పలువురు బాధిత కుటుంబాలను బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు శనివారం పరామర్శించారు. రుద్రంగి మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కంటెరెడ్డి తండ్రి రాములు రోడ్డు ప్రమాదంలో మరణిచంగా వారి కుటుంబాన్ని నాయకులతో కలిసి వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి ప్రగాడ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దేగావత్ తిరుపతి, గ్రామ శాఖ అధ్యక్షులు దయ్యాల కమలాకర్ నాయకులు గంగం మహేష్, మాడిశెట్టి ఆనందం, చెప్యాల గణేష్, కాదాసు లక్ష్మణ్, అంబటి రాములు, గెంటె ప్రశాంత్, ఆకుల గంగాధర్, పెద్దులు, నర్సయ్యలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఖాకీల కిష్కిందకాండ

-నిందితుడిని తప్పించేందుకు వసూళ్ల పంపకాల్లో తేడాతో ఘర్షణ

చందుర్తి,డిసెంబర్ 21: ప్రభాతవార్త :

రక్షక భటులే భక్షకులకై విధులకే కళంకం తెచ్చిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. ఇప్పటికే చందుర్తి పోలీస్ స్టేషన్ వివాదాలకు చిరునామాగా నిలువగా తాజా ఘటన విమర్శలకు తావిస్తోంది. “దొంగలకు సద్ది కట్టిన“ చందంగా ఈ ఘటన. నిందితుల పట్ల కఠినంగా వ్యవహరించాల్సి ందిపోయి వారితో అంటకాగడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. మండలంలోని నర్సింగపూర్ గ్రామంలో అక్రమ రిజిస్ట్రేషన్ కేసు విషయంలో ఓ వ్యక్తిని అరెస్టు చేయాలి. కానీ సదరు నిందితుడు కళ్లెదుటే కనిపించినా ఇద్దరు కానిస్టేబుళ్లు కావాలని తప్పించారు. అవినీతికి రుచిమరిగిన సదరు కానిస్టేబుళ్లు నాన్ బెయిలబుల్ కేసు కావడంతో అతన్ని తప్పించి భారీగా డబ్బులు వసూలు చేశారు. బోనస్ గా 3 మద్యం బాటిళ్ల ను తీసుకోగా మందు తాగే క్రమంలో గొడవ జరిగినట్లు సమాచారం. డబ్బుల పంపకంలో తేడా రావడంతో కొట్టుకున్నంత ఘర్షణ జరిగిందని సమాచారం. కాగా బెయిల్ కోసం తన బంధువైనా అడ్వకేట్ నే సంప్రదించాలని బేరసారాలు చేసుకోవడం విశేషం. ఈ విషయం చినికి చినికి గాలివానగా మారగా పోలీస్ ఉన్నతాధికారులకు చేరినట్లు సమాచారం. ఈ విషయమై సీఐ వెంకటేశ్వర్లును వివరణ కోరగా ఇద్దరు కానిస్టేబుళ్లకు మెమో ఇచ్చామని చెప్పారు, గత నాలుగు మాసాలుగా పోలీస్ స్టేషన్ లో ఎస్సై లేకపోవడంతో సిబ్బంది ఆడింది ఆట.. పాడింది పాట అనే చందంగా నెలకొంది. ఇప్పటికైనా ఇలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

# వేములవాడ వార్త

## వేములవాడ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారానికి అని ఏర్పాట్లు పూర్తి

వేములవాడ రూరల్ ప్రభత వార్త:

వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం మహోత్సవం ఆదివారం నిర్వహిస్తున్నట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు తెలిపారు. శనివారం వేములవాడ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరవుతారని, గ్రామీణ ప్రాంతాల రైతులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో టౌన్, రూరల్, అర్బన్ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాల్గొన్నారు.

## వేములవాడ రాజన్నను దర్శించుకున్న సినీ దర్శకులు వంశీ పైడిపల్లి

వేములవాడ ప్రభతవార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని ఫిలిం డైరెక్టర్ పైడిపల్లి వంశీ, సతీ సమేతంగా కుటుంబ సమేతంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ముందుగా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన కోడె మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అర్చకులు ఆశీర్వచనం చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా మైత్రి నిలయంలో, కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్, ప్యాక్స్ చైర్మన్ ఏనుగు తిరుపతి రెడ్డి,డైరెక్టర్ వంశీకి రాజన్న చిత్రపటం అందజేశారు. అనంతరం డైరెక్టర్ పైడిపల్లి వంశీ, మాట్లాడుతూ వేములవాడ రాజన్న ను ఇంటి ఇలవేల్పుగా భావిస్తామని, కోరిన కోరికలు తీర్చే రాజన్న ను కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. తాను కూడా ఈ వేములవాడ ప్రాంతానికి చెందిన వ్యక్తి నేనని అన్నారు. ఆయన వెంట కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్, ప్యాక్స్ చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి, కిషన్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## రాజన్న ఆలయ ఉద్యోగి పదవి విరమణ

ఘనంగా సన్మానించిన ఆలయ ఉద్యోగుల సంఘం నాయకులు

వేములవాడ ప్రభత వార్త:



రాజన్న ఆలయంలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న కే శ్రీనివాస్ రెడ్డి శనివారం పదవి విరమణ పొందారు ఈ సందర్భముగా ఆలయ ఓపెన్ స్లాబ్ లో నిర్వహించిన కార్యక్రమంలో కే శ్రీనివాస్ రెడ్డిని ఆలయ ఉద్యోగుల సంఘం కార్యదర్శి కూరగాయల శ్రీనివాస్ మరియు ఆలయ ఈఈ రాజేష్ లు శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ శ్రీమతి జయకుమారి మరియు పర్యవేక్షకులు సీనియర్ అసిస్టెంట్లు ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్య నోడల్ అధికారి కి సన్మానం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా ఇంటర్ విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించిన బొప్పరాతి నారాయణను తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ 475 జిల్లాశాఖ ఆధ్వర్యంలో శనివారం సన్మానించారు. నారాయణ అధ్వర్యంలో రానున్న ఇంటర్ వార్షిక పరీక్షల్లో జిల్లాలో అత్యుత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. శాలువా, బొకే లతో డిఐఈఓ ను సన్మానించి, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమం లో టీజీ జె ఎల్ ఎ475 అసోసియేషన్ జిల్లాశాఖ అధ్యక్షుడు కొట్టాల తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి అత్తినేని శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ జి. రచన, రాష్ట్ర కౌన్సిలర్లు బి.శ్రీహరి, కె. శ్రీనివాస్, సంఘ నాయకులు వి. రమేష్, ఎ. సంతోష్ కుమార్, సిహెచ్.నర్సింగం, మహేష్ , సమీనా, ఎస్.సునీత, ఎం.శ్రీలత, జె. మాధవి, వి.శిల్ప,దేవస్వరూప పాల్గొన్నారు.

## లారీ ఢీకొని విరిగిన విద్యుత్ స్తంభాలు

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని చెప్యాల గ్రామ శివారులోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయం దగ్గర రోడ్డు పక్కన గల ట్రాన్స్ఫార్మర్లను శనివారం రోజున మధ్యాహ్న సమయంలో కొండగట్టు నుండి వేములవాడ వైపు వెళుతున్న లారీ నంబర్ ఏపి 15టిబి3456 అను వాహనం యొక్క డ్రైవర్ వినోద్ కుమార్ నిర్లక్ష్యం వలన లారీ ట్రాన్స్ఫార్మర్ ను కొట్టడంతో రెండు ట్రాన్స్ఫార్మర్లు, మూడు విద్యుత్ విద్యుత్ స్తంభాలు విరిగి ధ్వంసం అయినాయి. ఈ ప్రమాదంలో సుమారు 7లక్షల రూపాయల నష్టం వాటిల్లినట్లు మల్యాల ఏడీఈ రంగు మహేందర్ కొడిమ్యాల పోలీస్ లకు ఫిర్యాదు చేయగా కొడిమ్యాల ఎస్ఐ సందీప్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఘనంగా గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త.

అంతర్గాం మండలం ఆదర్శ పాఠశాలలో శనివారం గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు ఈ సందర్భంగా రంగోలి, క్విజ్ పోటీలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ పి.సదానందం, గణిత ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రపంచ గణిత మేధావి రామానుజన్

### జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



ప్రపంచ గణిత మేధావుల్లో శ్రీనివాస రామానుజన్ ఒకరని మానవ మనుగడకు ఆయన చేసిన సేవలు అమోఘమని జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు.జగిత్యాల పట్టణంలోని గౌతమ ఉన్నత పాఠశాలలో శనివారం జాతీయ గణిత దినోత్సవం, రామానుజన్ జయంతిని పురస్కరించుకుని విద్యార్థులు తయారు చేసిన గణితశాస్త్ర నమూనాలు ఆకట్టుకున్నాయి. ఉత్తమంగా తయారు చేసిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూప్రతి విద్యార్థి శ్రీనివాస రామానుజన్ను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. విద్యార్థులు చిన్నప్పటి నుంచే గణిత శాస్త్రంపై ఆసక్తి పెంచుకోవాలని , ప్రపంచం గర్వించదగ్గ మహామేధావి శ్రీనివాస రామానుజన్ అని, మానవ మనుగడ గణిత శాస్త్రంపై ఆధారపడి ఉందని మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. ఈకార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ రేణుకమొగిలి కరస్పాండెంట్ కైలాసం ఉపాధ్యాయులు పిల్లలు,పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మెతో మూతపడ్డ ఎంఆర్సి కార్యాలయం

ముత్తారం, ప్రభాతవార్త.



సమగ్ర శిక్షలో కాంట్రాక్టు పద్ధతిలో పని చేస్తున్న సిబ్బందిని రెగ్యులరైజ్ చేయాలని గత 12 రోజులుగా సమ్మె నిర్వహి స్తున్నారు. దీంతో ముత్తారం మండల ఎంఆర్సి కార్యాలయం సిబ్బంది విధులు నిర్వహించక పోవడంతో మూతపడింది. ప్రభుత్వం స్పందించి సిబ్బందిని రెగ్యులరైజ్ చేస్తూ, పేస్కేల్ వర్తింపజేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. దీంతో ఆఫీస్ కార్యకలాపాలు నిర్వహించకపోవడంతో సమస్యలు పేరుకుపోతున్నాయని ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు.

## ఇటుక బట్టీలో కార్మికురాలు మృతి

సుల్తానాబాద్ ప్రభాతవార్త:

ఇటుక బట్టీలో కార్మికురాలుగా పనిచేస్తున్న ఓ మహిళ శనివారం మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది వివరాల్లోకి వెళితే మండలంలోని సుద్దాల గ్రామపంచాయతీలోని మద్దికుంట రహదారికి ఆనుకొని ఉన్న ఇటుక బట్టీల్లో పనిచేస్తున్న కార్మికురాలు గైరి లక్ష్మి 35 ఒరిస్సా రాష్ట్రంలోని బలంగిరాకు చెందిన కార్మికురాలు. గత కొన్ని సంవత్సరాలుగా బట్టీలో పనిచేస్తూ కుటుంబంతో జీవనం సాగిస్తుంది శనివారం కార్మికురాలు లక్ష్మి స్నానానికి నీళ్లు తెచ్చుకోవడానికి బకెట్ పట్టుకొని వెళ్లి వస్తుండగా స్పృహ తప్పి ప్రక్కనే ఉన్న పెద్ద బండరాయిపై పడడంతో తలకు తీవ్ర గాయమై రక్తస్రావంతో కొట్టుమిట్టాడుతుండగా సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోని కార్మికురాలు లక్ష్మి మృతి చెందింది. కార్మికురాలు లక్ష్మి మృతిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. జిల్లా అధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపితే నిజాలు బట్టబయలు అవుతాయని మండల ప్రజలు కోరుతున్నారు

## నారాయణ స్కూల్ 2024 25 సి ఎన్ ఏపీఎస్ ఫలితాల్లో శివరామకృష్ణ స్థాయి రాష్ట్ర ప్రథమ ర్యాంక్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



దేశవ్యాప్తంగా జరిగిన సిఎన్ ఏపీఎస్ 24 25 ఫలితాల్లో నారాయణ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభతో ఆకట్టుకున్నారు ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు నిర్వహించిన ఓ సిరీస్ లో భాగంగా నిర్వహించిన రీజినల్ ఒలంపియాడ్ ఇన్ మ్యాథమెటిక్స్ లో స్థానిక నారాయణ స్కూల్ విద్యార్థి శివరామకృష్ణ 8వ తరగతిలో స్టేట్ ఫస్ట్ ర్యాంకు ఆల్ ఇండియా లెవెల్లో ఆరవ ర్యాంకు, ఏడవ తరగతి లో లిఖ్యశ్రీ స్టేట్ 19 ర్యాంక్ ఆల్ ఇండియా లెవల్ లో 66వ ర్యాంకు మరియు ముకుందప్రియ స్టేట్ 81 ర్యాంకు సాధించడం ఎంతో గర్వకారణం అని నారాయణ స్కూల్ ప్రిన్సిపల్ గట్ల ప్రకాష్ రావు పేర్కొన్నారు. స్కూల్ స్థాయి పోటీ పరీక్షల్లో విజయం కోసం ప్రత్యేకంగా సివో స్పార్క్ ఒలంపియాడ్ ఈటెక్నో మిడిస్పార్క్ వంటి ప్రోగ్రామ్స్ తో శిక్షణ అందిస్తున్నామన్నారు ఇలాంటి అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులను విజయాలపై పాటుపడుతున్న అధ్యాపక అధ్యాపకేతర సిబ్బందిని ఏజీఎం చైతన్య రావు మరియు ఆర్ఐ సత్యం రావు గ అకాడమిక్ డీన్ మనోజ్ ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు

## తాగునీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడాలి

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త :


తాగునీటి సరఫరాలో ఇబ్బందులులేకుండా చూడాలని జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు.జిల్లా కేంద్రంలోని ఫిల్టర్ బెడ్ ను మున్సిపల్ చైర్ పర్సన్, మున్సిపల్ కమిషనర్ చిరంజీవి తో కలిసి శనివారం పరిశీలించారు.తీన్ ఖని పరిసర ప్రాంతాల్లో త్రాగునీటి సరఫరా సరిగా రావడం లేదని ప్రజలు మున్సిపల్ చైర్ పర్సన్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన ఛైర్పర్సన్ అధికారులతో పరిశీలించారు.ప్రతీ రోజు తాగునీటి సరఫరాను పర్యవేక్షిస్తూ ప్రజలకు ఎక్కడ, ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని ఆదేశించారు. ఎక్కడైనా పైప్ లైన్లు ఇబ్బందులు ఉంటే మరమత్తులు చేపట్టి త్వరగా పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. ప్రజలకు త్రాగునీటి సరఫరా అందించాలని పేర్కొన్నారు , నీటి సరఫరా విషయంలో ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి చిరంజీవి మరియు స్థానిక కౌన్సిలర్ బాలే శంకర్ కౌన్సిలర్ నక్క జీవన్ ఏఈ శరణ్ మున్సిపల్ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

# మంథని వార్త

## ఘనంగా మేరి మీడియా ట్రిక్స్ వార్షికోత్సవం

మంథని, ప్రభాతవార్త :





మంథని మండలం సూరయ్య పల్లె గ్రామం లోని మేరీ మీడియట్రిక్స్ పాఠశాలలో శనివారం క్రిస్మస్ మరియు పాఠశాల వార్షికోత్సవాన్నీ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పాల్గొని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రామ సురేష్ రెడ్డి , రిటైర్డ్ ఉపాధ్యాయుడు దుద్దిల్ల గణపతి ఫాదర్ తామస్, పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ సునీ సెభాస్టియన్, మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గత సంవత్సరం 10వ తరగతిలో 10 జీపిఏ సాధించిన నలుగురు విద్యార్థులను మరియు వారి తల్లిదండ్రులను సత్కరించారు. అనంతరం విద్యార్థులు తమ నృత్య విన్యాసాలతో అందరినీ అలరించారు.

## ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ బీమా చెక్ అందజేత

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం మచ్చుపేట గ్రామానికి చెందిన కోట శ్రీనివాస్ అనే వ్యక్తి గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడు శ్రీనివాస్ ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్లో స్మార్ట్ స్కాలర్ పాలసీని రూ.50వేల ప్రీమియంతో తీసుకున్నాడు. రెండు ప్రీమియాలు చెల్లించిన శ్రీనివాస్ అనారోగ్యంతో మృతి చెందగా, అతని భార మంజులకు ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ పెద్దపల్లి డివిజన్ మేనేజర్ మెల్లమురళీ మోహన్ చేతుల మీదుగా శనివారం మృతుని భార్య మంజులకు అందజేశారు. బాధిత కుటుంబానికి 5లక్షల బీమా చెక్తోపాటు భవిష్యత్లో చెల్లించాల్సిన ప్రీమియంలు కంపెనీ చెల్లిస్తుందని వారు తెలిపారు. అతని కూతురు వివాహం కోసం మెచ్యూరిటీ బెనిఫిట్ కూడా ఇవ్వడం జరుగుతుందని మేనేజర్ మురళీ మోహన్ వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, మాజీ ఎంపిటిసి ఒద్ది తిరుమల తిరుపతి, ఎస్బిఐ యూనిట్ మేనేజర్ సిద్ధ సాగర్, లైఫ్ మిత్ర గొర్ల నవీన్, గ్రామస్తులు దుండె రాజయ్య, గొర్ల రాజేశం తదితరులున్నారు.

## మెగా మెడికల్ క్యాంప్ విజయవంతం చేయాలి

### -ఎస్సై శ్రీకాంత్

గంభీరావుపేట, ప్రభాత వార్త:

గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలోని సేవాలాల్ తండాలో సోమవారం తలపెట్టిన మెగా మెడికల్ క్యాంపును విజయవంతం చేయాలని ఎస్ఐ శ్రీకాంత్ కోరారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ ఆదేశాల మేరకు మెగా మెడికల్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలానికి చెందిన ప్రజలు పెద్ద ఎత్తున హాజరై నిష్ణాతులైన వైద్య బృందం వారిచే వైద్యం పొందాలని సూచించారు. మెగా క్యాంపులో ఉచిత మందులు, రోగ నిర్ధారణ పరీక్షలు, కార్డియోలజీ, ఆర్థోపెడిక్, జనరల్ ఫిజిషియన్, ఆప్తలమలోజిస్ట్, పీడియ ట్రిషియన్ మరియు గైనకాలజిస్ట్ వంటి నిపుణుల బృందం పాల్గొంటున్నట్లు వెల్లడించారు. ఇట్టి అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

# ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు

గొల్లపల్లి, ప్రభాతవార్త :



గొల్లపల్లి మండల కేంద్రంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, నియోజకవర్గ సీసీఓసి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం గొల్లపల్లి మండల కేంద్రంలోని కళ్యాణమంటపం లో నిర్వహించిన ముందస్తు క్రిస్మస్ వేడుక లలో ఏసుక్రీస్తు ఘనతను ప్రాశిస్తు పాటలు పాడారు. పండుగ విశిష్టతను చాటుతూ చిన్నారులు చేసిన సాంస్క ృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి అనంతరం అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఫాస్టర్లు, క్రైస్తవులు కేక్ కట్ చేసి ముందస్తు క్రిస్మస్ వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లత మాట్లాడుతూ ఏసుక్రీస్తు ఎల్లప్పుడూ ప్రేమను, కరుణను కలిగి ఉండాలని బోధించారని తెలిపారు. ప్రతిఒక్కరూ క్షమాగుణంతో సర్వ ప్రాణులను ప్రేమిస్తే యావత్ ప్రపంచం సుఖఃశాంతులతో ఉంటుందని అన్నారు. అనంతరం భోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్, ప్రత్యేకాధికారి కృష్ణచైతన్య, తహశీల్దార్లు గొల్లపల్లి, ధర్మపురి, ఏండపల్లి, ధర్మారం, బుగ్గారం వరందన్ ,కృష్ణచైతన్య, రవికాంత్, అరిఫ్, మాజిద్, మార్కెట్ చైర్మన్ బీమా సంతోష్, వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి, బీంరాజ్ పల్లి మాజీ సర్పంచ్ రేవెళ్ళ లింగన్న, మాజీ ఏ ఎం సి డైరెక్టర్ జెరిపోతుల నరేష్ , సీసీవోసి కమిటి సభ్యులు, రెవరెండ్లు ఈ. శ్రీనివాస్, యం. మహేష్, జి. సామ్యూల్, బీ. సీమోను ,ఏ. డేవిడ్, బి. యోహాను, జి. మధు, బి. సుధాకర్, పాస్టర్. జి. లాజరు, ఫాస్టర్లు, క్రైస్తవులు అదిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఘనంగా అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం

ధర్మారం ప్రభాతవార్త



పెద్దపెల్లి జిల్లా, ధర్మారం మండల కేంద్రంలోని అలయన్స్ క్లబ్ ఆఫ్ ధర్మారం అధ్యక్షుడు మామిడి శెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ జాయింట్ ట్రెజరర్, బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ సిరిపురం సత్యనారాయణ మార్గ దర్శనంలో బ్రహ్మర్షి సుభాష్ పత్రీజీ దివ్య ఆశీస్సులతో పిరమిడ్ స్పిచ్యువల్ సొసైటీ మూమెంట్ మాస్టర్ మెతుకు రమేష్ బాబు పర్యవేక్షణలో ముఖ్య అతిథులు పతంజలి యోగ సమితి జంగిలి సుధాకర్ గురూజీ దంపతుల సమక్షంలో విశిష్ట అతిథి శ్రీకృష్ణ అష్టంగా యోగ సమితి శిక్షకుడు ఇప్పలపల్లి సురేందర్ సమక్షంలో నూతనంగా నిర్మించిన ధర్మారంలోని మొదటి పిరమిడ్ వ్యవస్థాపకులు గుంత భాస్కర్ సాయి కిరాణం పిరమిడ్ కేంద్రంలో ఉదయం ఘనంగా అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం డిసెంబర్ 21 నిర్వహిచాము, ఒక గంట సమయం సామూహిక ధ్యానం జరిపాము. ఆ తర్వాత వచ్చిన ముఖ్య అతిథులను సన్మానించటం జరిింది. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు మామిడి శెట్టి శ్రీనివాస్, ట్రెజరర్ తోడేటి మురళి గౌడ్, రీజనల్ చైర్మన్ తాళ్ల పల్లి సురేందర్ గౌడ్, జోన్ చైర్మన్ ఎలగందుల అశోక్ గుప్త పాల్గొన్నారు.

## విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి

గొల్లపల్లి, ప్రభాతవార్త :



ప్రతి ఒక్కరూ పోషక విలువలు కలిగిన ఆహారపదార్థాలు తీసుకోవాలని లక్ష్మిపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పూర్ణచందర్ అన్నారు. గొల్లపల్లి మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో పోషకాహార వారోత్సవాలలో భాగంగా అందుబాటులో ఉన్న ఆహార పదార్థాల తో పోషక విలువలతో కూడిన రుచికరమైన ఆహార పదార్థాలను తయారు చేశారు. ప్రతి ఒక్కరూ తినే ఆహారం లో కార్బోహైడ్రేట్లు, ప్రోటీన్లు, కొవ్వులు విటమిన్లు ఖనిజాలు, లవణాలు, పీచు ఉన్న పదార్థాలు ఉండేలా చూడాలన్నారు. అనంతరం గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని ముందస్తుగా పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు తయారు చేసిన వివిధ రకాల గణిత నమూనాలను ప్రదర్శించారు. విద్యార్థిని విద్యార్థుల ను మాజీ ఎంపీటీసీ గోవిందుల లావణ్యాజలపతి అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, రూహినా యస్మిన్, గాయిత్రి, దుర్గాదేవి, శ్రీలత, విద్యార్థుల తల్లి తండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పుస్తక పఠనాన్ని ఒక అలవాటుగా మార్చుకోవాలి

### జిల్లా విద్యాధికారి రాము

దర్మపురి, ప్రభాతవార్త:

విద్యార్థులు పుస్తక పఠనాన్ని ఒక అలవాటుగా మార్చుకోవాలని జిల్లా విద్యాధికారి కె రాము అన్నారు. ధర్మపురి లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న గొల్లపల్లి గణేష్ దాతల సహకారంతో రూ.30 వేల విలువగల పుస్తకాలను , బీరువాను సేకరించి అదే పాఠశాలలో ఏర్పాటుచేసిన గ్రంథాలయాన్ని శనివారం విద్యాధికారి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుస్తకాలు చదవడంతోనే జ్ఞానం పెరుగుతుందని సూచించారు. అనంతరం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సీతాలక్ష్మి, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పెండ్యాల మహేందర్, కొలిచాల శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ప్రాథమిక పాఠశాలలో ఘనంగా గణిత దినోత్సవం

### -ఆకట్టుకున్న విద్యార్థుల గణిత నమూనాలు

ఎండపల్లి, ప్రభాతవార్త:



ప్రఖ్యాత గణిత శాస్త్రవేత్త సర్ శ్రీనివాస రామానుజన్ జన్మ దినాన్ని పురస్కరించుకొని, ప్రాథమిక పాఠశాల గుల్లకోటలో ఘనంగా ముందస్తు గణిత దినోత్సవాన్ని జరుపుకోవడం జరిగింది. వంద మంది విద్యార్థులు వివిధ రకాల గణిత నమూనాలు ,చార్టులు తయారుచేసి చాలా ఉత్సాహంగా ఈ ఉత్సవంలో పాల్గొనడం జరిగింది. ఆధునిక ప్రపంచంలో గణిత శాస్త్రానికి ఉన్న ప్రాముఖ్యతను మానవ మనుగడలో నూతన ఆవిష్కరణలలో గణితశాస్త్ర ప్రాముఖ్యత ఎంతో ఉన్నదని ప్రపంచ గణిత శాస్త్ర విజ్ఞానంలో ఆర్యభట్ట మొదలు రామానుజన్ మొదలగు అనేకమంది గణిత శాస్త్రంలో భారతీయుల యొక్క ఘనతను చాటి చెప్పడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు చందూరి రాజిరెడ్డి సందర్భంగా విద్యార్థులకు వివరించారు ఈ దినోత్సవ కార్యక్రమంలో, పాఠశాల ఉపాధ్యాయులు ఎస్ రమాదేవి వి. ప్రశాంత్ ఎన్ నరేష్ కుమార్ కే కృష్ణారెడ్డి అద్భుతమైన ఆకట్టుకునే గణిత నమూనాలు విద్యార్థులతో తయారు చేయించారు,

## ముఖ్యమంత్రిని కలిసిన ప్రభుత్వ విప్

ధర్మపురి ప్రభాతవార్త



అసెంబ్లీ సమావేశాల్లో పాల్గొనడానికి హైదరాబాద్ వెళ్లిన ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ధర్మపురి అభివృద్ధి కోసం సహకరిం చాలని కోరినట్లు తెలిపారు. ధర్మపురి గోదావరి నదిలో మురుగు నీరు కలవకుండా ఎస్ టి పి నిర్మాణానికి రూ. 17 కోట్లు మంజూరు కోసం పరిపాలన అనుమతులు ఇప్పించాలని ముఖ్యమంత్రి కోరినట్లు తెలిపారు. అలాగే వేములవాడ, కొండగట్టు, ధర్మపురి, కోటిలింగాల పుణ్యక్షేత్రాలను కలుపుతూ టూరిజం కారిడార్ ను ఏర్పాటు చేయాలని కోరినట్టు లక్ష్మణ్ కుమార్ ఫోన్ ద్వారా తెలిపారు.

## జిల్లా ఫీల్డ్ అసిస్టెంట్ అధ్యక్షులుగా గడ్డం రమేష్

బుగ్గారం 21 డిసెంబర్, ప్రభాతవార్త :



తెలంగాణ ఫీల్డ్ అసిస్టెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా వివిధ మండలాల అధ్యక్షులు తదితర గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్ల సమక్షంలో: ఐ.ఎన్.టి. సి.యు అనుబంధ జగిత్యాల జిల్లా అధ్యక్షులుగా బుగ్గారం మండలం చిన్నపూరు గ్రామానికి చెందిన గడ్డం రమేష్. జిల్లా ప్రధాన కార్యదర్శిగా పొన్నం రాజా గౌడ్. జిల్లా కోశాధికారిగా కాసం సంతోష్ లను ఎన్నుకోవడం జరిగింది కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గౌడికర్ శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు రామడుగు స్వరూప ,గోనపల్లి మహేష్, మద్దెల నర్సయ్య, బొజ్జ ప్రకాష్, బాలరాజు, మల్లేశం. లక్ష్మణ్, తిరుపతి ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులుపాల్గొన్నారు

## అక్షర పాఠశాలలో ప్రపంచ ధ్యాన దినోత్సవం

ఎండపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని రాజారాంపల్లి లోని అక్షర పాఠశాల లో, ప్రపంచ ధ్యాన దినోత్సవం సందర్భంగా, తొలి ధ్యాన దినోత్సవం, నిర్వహించారు, ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, మనసు లోపల శాంతి, ప్రపంచానికి సామరస్యం అనే మంచి ఆలోచనతో ధ్యాన దినోత్సవం నిర్వహించనున్నారు. నిత్యం జీవితంలో యువతకు పడుతున్న ఒత్తిడి నుంచి ఉపశమనం అందించేందుకు ధ్యానం మంచి సాధనం అని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతరెడ్డి, కరస్పాండెంట్ ఆశిరెడ్డి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## ధర్మారంలో దళిత సంఘాల డిమాండ్

ధర్మారం ప్రభాతవార్త



పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి దళిత సంఘాల ఆధ్వర్యంలో క్షిరాభిషేకం చేయడం జరిగింది, అనంతరం నాయకులు మాట్లాడుతూ ఈ భారతదేశానికి అత్యున్నతమైన రాజ్యాంగాన్ని అందించి అందరికీ సమాన హక్కులను కల్పించిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను అమిత్ షా విమర్శించడం తగదని అన్నారు. ఆయన వెంటనే ఈ దేశంలో ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర మంత్రి మండలి నుంచి అమిత్ షాను తప్పించాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ ఆశయాలను కొనసాగించుటకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని సూచించారు. ఆ మహనీయున్ని ఎవరు విమర్శించిన ఉపేక్షించబోమని ఈ సందర్భంగా తెలిపారు. ఇప్పటికైనా కేంద్ర హోం మంత్రి అమిత్ షా వెంటనే దళిత బహుజనుల జాతులందరికీ క్షమాపణ చెప్పాలని లేని ఎడల రాబోయే కాలంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత, బహుజన నాయకులు మాజీ ఎంపీటీసీ కాంపల్లి చంద్రశేఖర్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ కాడే సూర్యనారాయణ, మాజీ విఎస్ఎస్ చైర్మన్ దేవి జనార్ధన్, తెలంగాణ మాదిగ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సుంచు మల్లేశం, జిల్లా కో కన్వీనర్ లు బొల్లి నందయ్య, పెరుక బానేష్, మాల సంఘం మండల జేఏసీ కన్వీనర్ ఓరెమ్ చిరంజీవి, నేతకాని మెహర్ కుల సంఘం మండల అధ్యక్షుడు రాగుల మల్లేశం, ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జ్ శనిగారపు మల్లేశం, ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ మద్దునాల మల్లేశం, తెలంగాణ మాదిగ ఐక్యవేదిక మండల అధ్యక్షుడు దూడ సురేష్, ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షుడు ఏదుల్ల అంజయ్య, వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు గంగయ్య, నేతికాని మహార్ కుల సంఘం మండల ప్రధాన కార్యదర్శి గోగు దేవేందర్, నాయకులు ఏదుల్ల ప్రభాకర్, సుంచు ప్రశాంత్, బొల్లి సూర్య చరణ్, జేరిపోతుల శ్రీకాంత్, రెడపాక పోచయ్య, జూంజిపల్లి బాపు, గంధం ప్రశాంత్, దేవి అరవింద్, వాల్మీకి బోయ కుల సంఘం గ్రామ శాఖ నాయకులు సాగల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# కూలి కుటుంబం నుంచి ఇద్దరికి ప్రభుత్వ కొలువులు



**కొనరావుపేట, ప్రభాతవార్త:** కొనరావుపేట మండలం వట్టిమల్ల గ్రామానికి చెందిన కూలి కుటుంబం నుంచి ఇద్దరు యువకులు ప్రభుత్వ కొలువులు సాధించారు. గ్రామానికి చెందిన అక్కనపల్లి శేఖర్ సిఐఎస్ఎఫ్‌లో, మంకాలి రాణా బిఎస్ఎఫ్‌లో ఉద్యోగం సాధించారు. ఈ సందర్భంగా కొలువులు సాధించిన వీరిని, వారి తల్లిదండ్రులను గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ఆవరణలో గ్రామస్తులు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. శాలువా కప్పి సన్మానించి, వీరిని స్ఫూర్తిగా తీసుకొని యువత ముందుకు సాగాలని సూచిస్తూ, వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ కొమ్ము స్వప్న దేవరాజ్, మాజీ సర్పంచ్ జెట్టి అంజయ్య, మాజీ ఎంపిటిసి లింగంపల్లి తిరుపతి, ఆలయ కమిటీ చైర్మన్ వద్దెపల్లి మల్లేశం, జె.మహేందర్, ఎ.రవి, ఎల్.లావణ్య, ఎల్.దేవిడ్ తదితరులున్నారు.

## జీవితం ఆనందంకరంగా, ప్రశాంతంగా మార్చుకోవడానికి ధ్యానం జీవితంలో ఒక భాగం చేసుకోవాలి

**- రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్**

**- కమిషనరేట్‌లో మొదటి అంతర్జాతీయ మెడిటేషన్ దినోత్సవం**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:** జీవితం ఆనందంకరంగా, ప్రశాంతంగా మార్చుకోవడానికి ధ్యానం జీవితంలో ఒక భాగం చేసుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ అన్నారు. డిసెంబర్ 21న ప్రపంచ ధ్యాన దినోత్సవంగా ఐక్య రాజ్య సమితి ప్రకటించడంతో రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో తొలి ధ్యాన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామగుండం సిపి ఎం.శ్రీనివాస్ హాజరై అధికారులు, సిబ్బందితో కలిసి ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆర్గనేజేషన్ వాలంటీర్స్ రామ్ మోహన్ బండా, ఓం ప్రకాష్ నిర్వహించిన మెడిటేషన్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ నిత్యం ధ్యానం చేయడం ద్వారా మానసిక ప్రశాంతత పొందవచ్చని, పోలీసు అధికారులు, సిబ్బంది పోలీసు విధులలో ప్రతి రోజూ ఉంటూ చాలా రకాల ఒత్తిడికి, మానసిక, శారీరకంగా అలసిపోతుంటారని, కావునా ధ్యానం, ప్రాణాయామం, సుదర్శన క్రియ యోగా చాలా ముఖ్యమైనవని అన్నారు. ఇవి అన్ని రకాల ఒత్తిడి, బాధలను తొలగిస్తాయని అన్నారు. అనంతరం ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆర్గనేజేషన్ వాలంటీర్లు ధ్యానం చేయడం వల్ల కలిగే ఉపయోగాల గురించి, ధ్యానం ఏవిధంగా చేయాలి, ఎప్పుడు చేయాలి నియమ, నిబంధనలు తదితర అంశాల గురించి అధికారులకు, సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్ర రావు, ఎఆర్ ఏసిపి ప్రతాప్, ఎఓ శ్రీనివాస్, ఆర్ఐలు శ్రీనివాస్, సంపత్, మల్లేశం, సూపరింటెండెంట్ ఇంద్రసేనా రెడ్డి, ఆర్ఎస్ఐ అనిల్, ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆర్గనేజేషన్ వాలంటీర్స్ రామ్ మోహన్ బండా, ఓం ప్రకాష్ సిబ్బంది తదితరులున్నారు.

# గడువు లోపు యాసంగి ధాన్యం అందజేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ భీమ్యా నాయక్**

**గంభీరావుపేట మండలంలో రైస్ మిల్లుల ఆకస్మిక తనిఖీ**



**గంభీరావుపేట, ప్రభాతవార్త:** గడువు లోపు యాసంగి ధాన్యాన్ని రైస్ మిల్లర్లు గుత్త దారులకు అందజేయాలని జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. భీమ్యా నాయక్ ఆదేశించారు. శనివారం గంభీరావుపేట మండలంలోని శ్రీ వేంకటేశ్వర ఇండస్ట్రీస్, లక్ష్మి నారాయణ ఇండస్ట్రీస్, వాయుపుత్ర రైస్ మిల్లులతోపాటు పలు రైస్ మిల్లులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మిల్లర్ల వద్ద ఉన్న యాసంగి ధాన్యం గుత్తేదారులకు ఈ నెల 31 లోగా అందచేయాలని లేని పక్షంలో చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వారి వెంట జిల్లా పౌర సరఫరాల అధికారి వసంత లక్ష్మి, డిప్యూటీ తహసిల్దర్ (సివిల్ సప్లయ్) నవీన్ కుమార్ మండల తహసిల్దర్ లగిశెట్టి భూపతి లతోపాటు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి జన్మదిన వేడుకలు





**జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి జన్మదినం పురస్కరించుకుని శనివారం హుజూరాబాద్ మున్సిపల్ చైర్మన్ గందె రాధిక శ్రీనివాస్ అధ్యక్షతన స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. జమ్మికుంటలో గాంధీ చౌక్‌లో పట్టణ అధ్యక్షులు టంగుటూరి రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి ధ్యేయంగా పనిచేస్తున్న ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. అనంతరం కేకు కట్ చేసి కేకు, స్వీట్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఎస్సి కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, పొనగంటి సంపత్, మాజీ మార్కెట్ చైర్మన్ పోల్నాని సత్యనారాయణరావు, మున్సిపల్ కౌన్సిలర్లు గాజుల భాస్కర్, తిరుమల్ రెడ్డి, ముత్యంరాజు, జీవిత నరేష్, దయ్యాల శ్రీనివాస్, జుగురు సదానందం, సదానందం, సృజన, కుమార్, దిలీప్, ముద్రగడ్డ నవీన్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

**వేములవాడలో.. ఎమ్మెల్యే కౌశిక్ జన్మదిన వేడుకలు..** శ్రీ రాజరాజేశ్వర దేవస్థానం వేములావాడ ఆలయంలో హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి జన్మదినం సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ హుజూరాబాద్ పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నిండు నూరేళ్ల జన్మించాలని, భవిష్యత్తులో ఎన్నో పదవులు అధిరోహించి, ప్రజలకు సేవలు అందించాలని ఆ రాజరాజేశ్వర్ స్వామిని వేడుకున్నారు. ముందుగా ఆలయం ఆవరణలో కేకు కట్ చేసి స్థానికులకు, కేకులు, స్వీట్లు పంపిణీ చేసారు. అనంతరం లాంగ్ లైవ్ కౌశిక్ అంటూ నినాదాలు చేసారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ కొలిపాక నిర్మల, కౌన్సిలర్ తాళ్లపెల్లి శ్రీనివాస్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ తాళ్లపెల్లి రజిత, నాయకులు కృష్ణమూర్తి, లింగారెడ్డి, విగ్నేష్, వర్షినిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## కలెక్టర్ కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న నూతన డిఎంహెచ్ఓ

**డీఎం అండ్ హెచ్ఓగా రజిత బాధ్యతల స్వీకరణ**



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** రాజన్న సిరిసిల్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గా డాక్టర్ రజితను నియమించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రజిత శనివారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆమె జిల్లా సమీకృత కార్యాలయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝానను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

## ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**గొల్లపల్లి ప్రభాతవార్త :** గొల్లపల్లి మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కార్యాలయంలోని రికార్డులను పరిశీలించారు మీసేవ,ధరణి దరఖాస్తులను పరిశీలించి కార్యాలయానికి వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు ఆఫీస్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అధికారులు సమయపాలన పాటించాలన్నారు. వెంట ఆర్డిఓ మధుసూదన్ డిపిఓ రఘువరన్ తాసిల్దార్ వరదన్, ఎం పి వో సురేష్ రెడ్డి,ఆర్ ఐ లు జీవన్,అనూష కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

## శ్రీ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్న డైరెక్టర్ వంశీ

**వేములవాడ టౌన్, ప్రభాత వార్త:** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని ఫిలిం డైరెక్టర్ పైడిపల్లి వంశీ సతీసమేతంగా కుటుంబ సభ్యులచే శ్రీ రాజరాజేశ్వర స్వామి శనివారం దర్శించుకున్నారు. ముందుగా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి, కోడె మొక్కులను చెల్లించుకున్నారు. అనంతరం అర్చకులు ఆశీర్వచనం చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా మైత్రి నిలయంలో, కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్, ప్యాక్స్ చైర్మన్ ఏనుగు తిరుపతి రెడ్డి, సీనియర్ జర్నలిస్టులు దానరి దేవేందర్, హింగే శ్రీనివాస్ లు, డైరెక్టర్ వంశీకి రాజన్న చిత్రపటం అందజేశారు. అనంతరం డైరెక్టర్ పైడిపల్లి వంశీ మాట్లాడుతూ ..... వేములవాడ రాజన్న స్వామిని ఇంటి ఇలవేల్పుగా భావిస్తామని, కోరిన కోరికలు తీర్చే రాజన్న ను కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. తాను కూడా ఈ వేములవాడ ప్రాంతానికి చెందిన వ్యక్తినేనని అన్నారు. వారి వెంట కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్, ప్యాక్స్ చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి, కిషన్ రెడ్డి తదితరులు ఉన్నారు.



## ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశం

కథలాపూర్, ప్రభాతవార్త :

మండలంలోని పోతారం గ్రా మ ప్రాథమిక పాఠశాల ఆవరణ లో తల్లిదండ్రులఉపాధ్యాయుల సమావేశం శనివారం నిర్వహించారు. తెలంగాణ ఆహారోత్సవం లో తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొని స్వయంగా చేసిన పోషకవిలువలతో కూడిన ఆహార పదార్థాల తో తయారు చేయగా, అట్టి ఆహార పదార్థాలను పరిశీలించిన కథలాపూర్ మండల మార్కెట్ కమిటీ వైస్ చైర్ పర్సన్ పులి శిరీషహరిప్రసాద్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు రాజకుమార్, సంతోషిని తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు

## భూమి విషయం పై దౌర్జన్యం చేస్తున్న వ్యక్తి పై కేసు నమోదు

బోయినిపల్లి, ప్రభాత వార్త:

భూమి విషయం పై దౌర్జన్యం చేస్తున్న వ్యక్తి పై కేసు నమోదు చేసిన సంఘటన బోయినిపల్లి మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం... బోయినిపల్లి మండలం దుండ్రపల్లి గ్రామానికి చెందిన గుర్రం స్వామి తండ్రి పేరు పోచయ్య (ఎస్సీ మాల) అను అతడు 1997 సంవత్సరంలో తన తల్లి గుర్రం నర్సమ్మ పేరు మీద ఉన్న భూమి, తన పేరు మీద ఉన్న భూమిని ఇదే దుండ్రపల్లి గ్రామానికి చెందిన గుంటి కొమరమ్మ భర్త పేరు పోచమల్లు (కులం కురుమ) అను ఆమెకు, ఆమె భర్త గుంటి పోచమల్లు లకు భూమిని అమ్మాడు. అప్పటి భూమి ధర ప్రకారం సదరు వ్యక్తులు డబ్బులు చెల్లించగా కొన్ని రోజుల తర్వాత గుర్రం స్వామి అను అతడు తాను అమ్మిన భూమి అమ్మ లేదంటూ సదరు గుంటి కొమరమ్మ, గుంటి పోచమల్లును గత కొన్ని రోజుల నుండి ఇబ్బందులకు గురి చేస్తూ డబ్బులు ఇవ్వమని డిమాండ్ చేస్తున్నాడు. డబ్బులు ఇస్తేనే మిమ్మల్ని భూమి దున్ను కొనిస్తానని వారిని బెదిరిస్తూ వారిని భూమి దున్ననివ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తూ రెవెన్యూ అధికారులకు తప్పుడు దరఖాస్తులు చేస్తూ వారి రిజిస్ట్రేషన్ క్యాన్సిల్ చేయించి దౌర్జన్యం చేస్తున్నాడని తెలిపారు. ఈ విషయాన్ని పరిశీలించి గుర్రం స్వామి పై కేసు నమోదు చేయమని ఆదేశాలు ఇవ్వగా శనివారం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, మండల ఎస్ఐ పృధ్వీరాజ్ గౌడ్ కేసు కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు

## కానిస్టేబుల్ తల్లిదండ్రులకు ఘన సన్మానం

బోయినిపల్లి, ప్రభాత వార్త:



బోయినిపల్లి మండలం తడగొండ గ్రామానికి చెందిన మిర్యాల సందీప్ రెడ్డికి సిఐఎస్ఎఫ్ కానిస్టేబుల్ ఉద్యోగం వచ్చిన సందర్భంగా సందీప్ రెడ్డి తల్లిదండ్రులను రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు మిరియాల సాకేత్ రెడ్డి, క్యాషియర్ గోదాల మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో రెడ్డి సంఘంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ గుడి శ్రీనివాస్ రెడ్డి, ఆముదాల రాజిరెడ్డి, గోగురి తిరుపతి రెడ్డి, వంచ కనకా రెడ్డి, ఆముదాల రాఘవరెడ్డి, వంచ వీరారెడ్డి, గోగురి దామోదర్ రెడ్డి, సారబుడ్ల కాంతారెడ్డి, శీలం శ్రీనివాస రెడ్డి, గుడి వెంకట కృష్ణారెడ్డి, మిరియాల ప్రదీప్ రెడ్డి, గుడి మనోజ్ రెడ్డి, మిరియాల రంజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రవీంద్ర పబ్లిక్ స్కూల్లో ఘనంగా మెడిటేషన్ డే

అశ్వాపురం, డిసెంబర్ 21, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని రవీంద్ర పబ్లిక్ స్కూల్ లో శనివారం ప్రపంచ మెడిటేషన్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దొడ్డ రమేష్ మాట్లాడుతూ ధ్యానం వల్ల మానసిక ఆరోగ్యంతో పాటు శారీరక దృఢత్వానికి సహకరిస్తుందని. రోజువారీ జీవితంలో ఒత్తిడిని తగ్గించడంతో పాటు మానసిక ప్రశాంతతను పెంపొందించే ధ్యానం ప్రాధాన్యం గుర్తించిన ఐక్యరాజ్యసమితి డిసెంబర్ 21ను ప్రపంచ ధ్యాన దినోత్సవంగా ప్రకటించిందని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బోడపాటి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## రుణమా పై బహిరంగ చర్చకు సిద్ధమా

### -ఎమ్మెల్యే విజయ రమణారావు

సుల్తానాబాద్ ప్రభాతవార్త :

రైతు కు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. రైతు రుణమాఫీ పై శనివారం అసెంబ్లీ సమావేశాల్లో వాడివేడిగా చర్చ కొనసాగింది ఈ సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ బిఆర్ఎస్ 10 సంవత్సరాల అధికారంలో రైతుల రుణమాఫీ చేయడంలో పూర్తిగా విఫలమైందని, కాంగ్రెస్ అధికారం చేపట్టిన సంవత్సర కాలంలోనే 22వేల కోట్ల రుణమాఫీ చేశామని , అబద్దాన్ని పదేపదే చెప్పి నిజం చేసే ధోరణి కేటీఆర్ ది అని అన్నారు. రైతు రుణమాఫీ చేసి చూపించామని ,అది నిరూపించకపోతే రాజీనామా చేస్తా నని , పెద్దపల్లి నియోజకవర్గానికి వచ్చి కేటీఆర్ చూస్తే అర్థమవుతుందని, రైతు రుణమాఫీ కాకపోతే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని ఎమ్మెల్యే విజయ రమణారావు కేటీఆర్ కు అసెంబ్లీలో సవాల్ విసిరారు. దమ్ముంటే కేటీఆర్ రుణమాఫీ కాలేదని చూపెడితే రాజీనామా చేస్తావా కేటీఆర్ అంటూ పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు సవాల్ విసిరారు.

## కొనరావుపేట ప్రాథమిక పాఠశాలలో ఆహారోత్సవం

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట ప్రభుత్వ పాథమిక పాఠశాలలో పిటిఎం మీటింగ్‌లో భాగంగా శనివారం ఆహారోత్సవం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు అజ్మీర మదన్ లాల్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు పలు రకాల ఆహార పదార్థాలను చేసుకొని తీసుకు వచ్చారు. ఈ సందర్భంగా ఆహార పదార్థాలకు అతిథులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ రాజేశం, సెక్టోరియల్ ఆఫీసర్స్ శ్రీధర్, సతీష్, పాఠశాల ఉపాధ్యాయులు విజయ్ కుమార్, భాస్కర్, రాము, వెంకటేశం, సంజీవ్, మాజీ పాఠశాల చైర్మన్ రమేష్ రెడ్డి తదితరులున్నారు.

## కారు ఢీకొట్టి వ్యక్తి మృతి

వీణవంక, ప్రభాత వార్త:




వీణవంక మండలం బేతిగల్ గ్రామానికి చెందిన బండారి చేరాలు (55) అనే వ్యక్తి తన టివిఎస్ ద్విచక్ర వాహనం పై జగ్గయ్య పల్లి నుండి బేతిగల్ కు పోతుండగా టిఎస్ 02 ఎఫ్ఈ 7323 నంబర్ గల కారు డ్రైవర్ అతి వేగంగా అజాగ్రత్తగా నడపడంతో ద్విచక్ర వాహనం పై వెళ్తున్న చేరాలు ను ఢీకొట్టడంతో తీవ్ర గాయాలు కావడంతో చికిత్స కోసం హన్మకొండలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. కాగా చికిత్స పొందుతూ చేరాలు మృతి చెందగా మృతుడి భార్య లింగమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తోట తిరుపతి తెలిపారు.

## టీచర్ల కోసం కేజీబీవీ విద్యార్థినీల నిరసన

చంద్రుగొండ ప్రభాతవార్త :

స్థానిక చంద్రుగొండ మండలం కేజీబీవీలో టీచర్లు లేరని విద్యార్థులను ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు రామ్ చరణ్ మాట్లాడుతూ కేజీబీవీ లో టీచర్లు ధర్నాకు వెళ్లడం వలన చదువుకునే విద్యార్థులకు పాఠాలు చెప్పడానికి టీచర్ లేకుండా పోతున్నారన్నారు. గత 12 రోజులుగా విద్యార్థులకు క్లాసులు జరగడం లేదన్నారు. 10వ తరగతి చదివే విద్యార్థులకు క్లాసులు జరగక, సిలబస్ కంప్లీట్ అవ్వక పరీక్షలు దగ్గరకు వస్తున్నాకొద్దీ విద్యార్థులకు టీచర్స్ లేక క్లాసులు జరగక ఇబ్బందులు పడుతున్నారన్నారు.దీనిపై రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం గానీ, దేశంలో అధికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం గానీ, ప్రతిపక్ష పార్టీలు గానీ కనీసం స్పందించడం లేదన్నారు. కావున ప్రభుత్వం స్పందించి టీచర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి విద్యార్థుల క్లాసులు జరిగే చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు పి.పవన్, కేజీబీవీ విద్యార్థినులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యతనిస్తుంది

### ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యతనిస్తోందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ఆవరణలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న సీఎం కప్ పెద్దపల్లి జిల్లాస్థాయి టోర్నమెంట్స్ శనివారం సాయంత్రం ముగిసాయి. వాలీబాల్, ఖో ఖో, కబడ్డీ, అథ్లెటిక్స్ పోటీలో గెలుపొందిన జట్టులకు, విజేతలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామస్థాయిలో నైపుణ్యం కలిగి ఉన్న క్రీడాకారులను వెలికితీసేందుకే సీఎం రేవంత్ రెడ్డి సీఎం కప్ టోర్నమెంట్స్ ను ప్రవేశపెట్టారని చెప్పారని, క్రీడాకారులకు ఎంతో ప్రోత్సాహాన్ని ఇస్తోందన్నారు. క్రీడలను ప్రోత్సహించేందుకు స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుకు ఇటీవల శాసనసభలో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదం తీసుకున్నామని చెప్పారు. క్రీడాకారులకు పుట్టినిల్లు అయిన సుల్తానాబాద్ లో క్రీడారంగం అభివృద్ధికి మునుముందు కూడా తనవంతు సహకారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, ఏఎంసీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ఎం. రవీందర్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, అబ్బయ్య, డివైఎస్ఓ సురేష్, ఎస్జీఎఫ్ కార్యదర్శి శ్రీనివాస్, ఎంపీడీవో, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, పిఈటిలు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీటీసీ కుటుంబాన్ని పరామర్శించిన చల్మెడ

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:



వేములవాడ మున్సిపల్ పరిధిలోని కోనాయపల్లికి చెందిన మాజీ ఎంపీటీసీ సాయిని నర్సయ్య తల్లి రాధవ్వ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని శనివారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జీ చల్మెడ లక్ష్మి నరసింహారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. వారి వెంట కౌన్సిలర్ నిమశెట్టి విజయ్, నాయకులు ఈర్లపల్లి రాజు, వెంకటరెడ్డి, అంజయ్య, నాగరాజు తదితరులు ఉన్నారు.

## మెడికల్ కాలేజీకి శరీర దానం

### – నేత్రదానంతో ఇద్దరికి కంటి చూపు

గోదావరిఖని, ప్రభాతవార్త.

యైటింక్లయిన్‌కాలనీకి చెందిన దాసారపు మోహన్ (59) అనే మాజీ సింగరేణి కార్మికుడు అనారోగ్య కారణాలతో శుక్రవారం మృతి చెందాడు. భర్తను కోల్పోయిన విషాదంలో ఉన్న సింగరేణి డిస్పెన్సరీలో స్టాఫ్ నర్స్‌గా విధులు నిర్వహిస్తున్న మృతుని భార్య ఎవి.రమణ, కూతురు, అల్లుడు డాక్టర్ వినీషా అవినాష్, కూతురు అశ్విని సమాజ హితం కోసం స్ఫూర్తిదాయకమైన నిర్ణయాన్ని తీసుకున్నారు. ఇద్దరు అంధులకు చూపు ప్రసాదించడానికి సదాశయ ఫౌండేషన్, కమాన్‌పూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం మృతుని నేత్రాలను ఎల్వి ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నిషియన్ ప్రదీప్ సహకారంతో సేకరించి, నేత్రాలను హైదరాబాద్‌కు తరలించారు. అదేవిధంగా వైద్య విద్య పరిశోధనకు దోహద పడాలని మోహన్ పార్థివ దేహాన్ని కుటుంబ సభ్యులు రామగుండం సిమ్స్ మెడికల్ కాలేజీలోని అనాటమీ డిపార్ట్‌మెంట్‌కు దానం చేసి అందరికీ ఆదర్శంగా నిలిచారు